

గోన గన్నారెడ్డి
రూ॥ 230/-
పేజీలు: 266
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



విఫలమైన మోదీ మానస పుత్రిక 'మేక్ ఇన్ ఇండియా'

మహిళా సాధికారత దిశగా అడుగులు

రేవంత్ నేతృత్వంలో తెలంగాణ ప్రగతిపథం

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 119 | శనివారం | 29-03-2025 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


# వణికిన మయన్మార్

## 186 మంది మృతి

- వరుస భూకంపాలతో థాయ్‌లాండ్, మయన్మార్ అతలాకుతలం
- రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.4గా నమోదు
- వేయి మందికి పైగా గాయాలు
- పేకమేడల్లా కుప్పకూలిన భవనాలు
- శిథిలాల కింద చిక్కుకున్న అనేకులు

## ఆగ్నేయాసియాలో భారీ భూకంపం




**బ్యాంకాక్:** థాయిలాండ్, దాని పొరుగున ఉన్న మయన్మార్ దేశాలను రెక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో నమోదైన భూకంపం కుదిపేసింది. భారీ విధ్వంసాన్ని మిగిల్చింది. నిమిషాల వ్యవధిలో సంభవించిన వరుస భూకంపాల తీవ్రతతో మయన్మార్‌లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ రెండు దేశాల్లో మృతుల సంఖ్య 186కి చేరినట్లు సమాచారం. ఒక్క మయన్మార్‌లోనే 181 మరణాలు నమోదు కాగా, థాయ్‌లాండ్‌లో ఐదుగురు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్‌లలో వందలాది మంది గాయపడటంతో మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. కూలిన ఎత్తైన భవనాల కింద చిక్కుకొని హాహాకారాలు చేస్తున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అపార నష్టం కలిగించాయి. రాజధాని నెపిడాతో పాటు మరికొన్ని నగరాల్లో కనుచూపు మేరలో ఎక్కడచూసినా కూలిన భవనాలు, బీటలు వారిన రోడ్లే కనిపిస్తున్నాయి. ఎటు చూసినా భయానక పరిస్థితులు నెలకొన్నాయి. రిక్టర్ స్కేల్‌పై మొదటి భూకంపం తీవ్రత 7.7గా, రెండో భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. ఆ తర్వాత మరో నాలుగు ప్రకంపనలు వచ్చాయి. మయన్మార్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తయిన భవనం కుప్ప కూలిపోవడంతో, దాని కింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకొని ఉంటారని అంటున్నారు. మయన్మార్‌లోని సైనిక జుంటా ప్రభుత్వం రాజధాని నేపిటా, మాండలేతో సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి విధించింది. మయన్మార్‌లో రెండవ అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో భూకంప కేంద్రం, 10 కిలోమీటర్లు (6.2 మైళ్ళు) లోతున ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే, జర్మనీకి చెందిన జిఎఫ్‌జెడ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకటించాయి. మాండలే, సాగైంగ్, దక్షిణ షాన్ తదితర ప్రాంతాలకు చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న వారి తరువాయి 2లో



## అత్యంత శక్తిమంతుల జాబితాలో సిఎం రేవంత్ రెడ్డి

- 28వ స్థానంలో నిలిచిన తెలంగాణ ముఖ్యమంత్రి
- గత ఏడాదితో పోలిస్తే 11 స్థానాలు మెరుగు
- 2025 సంవత్సరానికి 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' జాబితా విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్

తన పరిపాలనా నైపుణ్యం, ప్రభావవంతమైన రాజకీయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్–2025' సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరువాయి 2లో



## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

- చిన్నారులు మృతి మహిళ పరిస్థితి విషమం
- సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం

12



## పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య?

- పుట్టినరోజునాడే యువకుడి ప్రాణాలు బలిగొన్న ప్రేమ

03



## చైనాపై విశ్వాసం ఉంచండి

- ప్రపంచ వ్యాపార దిగ్గజాలతో జీ జిన్‌పింగ్

05



## కేంద్ర ఉద్యోగులకు 2% డిఎ

- పొటాష్, పాస్ఫేట్ ఎరువులకు సబ్సిడీ
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుశాతం డిఎ పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన శుక్రవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. కేంద్ర ఉద్యోగుల కరువుభత్యంలో 2 శాతం పెంపుదలకు ఆమోదం లభించింది. అనంతరం కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఈ సవరణతో, కేంద్ర ఉద్యోగుల డిఎ 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. 8వ వేతన సంఘం అంచనా కంటే ముందు ఉద్యోగుల జీతం పెరుగుతుంది. దీనికి ముందు చివరిసారిగా జులై 2024లో జీతాల పెంపు జరిగింది. అప్పుడు డిఎను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. ఉద్యోగులకు డిఎ తరువాయి 12లో

## గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలా తప్పులు చేయొద్దు




- జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి మంచిపేరు
- రాష్ట్రానికి అప్పులూ ఎక్కువే.. ఇచ్చిన హామీలూ అధికమే
- హామీలు అమలుచేసేందుకు ప్రిపేర్డ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలి
- ప్రభుత్వానికి కూనంనేని సూచన

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా సజావుగా పరిపాలన చేస్తే మంచి పేరు వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు సూచించారు. కాలం చెల్లిన మాటలు చెప్పకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తున్నదనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు న్యాయం చేసే విధంగా లేదన్నారు. అప్పులు ఎక్కువగా ఉన్నాయని, హామీలు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. బడ్జెట్‌కు డబ్బులు లేవని, తరువాయి 2లో



## ఇందిరమ్మ లబ్ధిదారులకు 4 విడతల్లో నిధులు

- బేస్‌మెంట్ లెవల్ పూర్తయిన ఇళ్లకు రూ.లక్ష
- ఇళ్లులేని అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయింపు
- గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

'ఇందిరమ్మ ఇండ్ల' గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, బేస్‌మెంట్ పూర్తయిన వాటికి తక్షణమే నిధులను చెల్లించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.హైదరాబాద్‌లోని సచివాలయంలో 'వరంగల్ స్మార్ట్ సిటీ' పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, తరువాయి 2లో

## రెండు విభాగాలుగా పెన్షనర్లను విభజిస్తారా?




- కేంద్రంపై ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ మండిపాటు
- 8వ వేతన సంఘం పూర్వ, భవిష్యత్తు పెన్షనర్లుగా విభజన వద్దని సూచన
- చట్ట సవరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్

**న్యూఢిల్లీ :** పెన్షనర్‌లను రెండు విభాగాలుగా విభజిస్తూ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం చట్ట సవరణ చేయడం పట్ల ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ తీవ్రంగా ఖండించారు. పెన్షనర్‌లను పాత, భవిష్యత్తు పెన్షనర్‌లుగా విభజించి, వివక్ష చూపిస్తూ తీసుకున్న ఏకపక్షం నిర్ణయం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. పెన్షనర్‌ల పట్ల క్రూరత్వం ప్రదర్శించే ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెన్షనర్‌ల పట్ల నిర్లక్ష్యం చూపుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్‌లు, వారి సంఘాలు తక్షణమే కార్యాచరణకు దిగాలని పిలుపునిచ్చారు. సామాజిక భద్రత, వృద్ధాప్య పెన్షన్‌లు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి క్రూర లక్ష్యంగా మారిందని అమర్‌జీత్ ఆరోపించారు. పార్లమెంటులో ఆమోదం పొందిన ఆర్థిక బిల్లులోని నాలుగవ భాగంలో సిసిఎస్(పెన్షన్) నియమాలను మారుస్తూ సవరణ తరువాయి 2లో

## రేషన్‌కార్డు లేకున్నా సన్నబియ్యం

### లబ్ధిదారుల జాబితాలో పేరుంటే చాలు

- 30న ముఖ్యమంత్రి చేతుల మీదగా పంపిణీ
- రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవడానికి వీలుగా అందుబాటులోకి డ్రా సిస్టమ్
- ఉగాది నుంచి పేదల్లో విప్లవాత్మక మార్పు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఉగాది పండగ నుంచి పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రాబోతున్నదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ఉగాది పర్వ దినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదగా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కానుందని తెలిపారు సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజూర్ నగర్ నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు బియ్యం రేషన్ బియ్యం చాలా మంది లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని, దీంతో డీలర్ల నుంచి బ్లాక్ లో అక్కడక్కడా అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ఉగాది నుంచి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందించబోతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా తరువాయి 2లో

## దుమ్ముగూడెంలో జోరుగా మాస్ కాపీయింగ్



- చూచిరాతకు సహకరించేది ఇన్విజిలేటర్లే!
- పై అధికారులకు ముడుపులు ఆఫీస్ గదుల్లోనే రాచమర్యాదలు

ప్రజాపక్షం/దుమ్ముగూడెం

భద్రాది జిల్లా దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జోరుగా సాగుతోంది. కంచే చేను మేసినట్లు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులే మాస్ కాపీయింగ్‌కు సహకరిస్తుండటంతో చూచిరాత పరీక్షలు అడ్డూ అదుపు లేకుండా సాగిపోతున్నాయి. మండల వ్యాప్తంగా కే రేగుబల్లి ఆశ్రమపాఠశాల, కొత్తపల్లి ఆశ్రమపాఠశాల, నర్సాపురం జిల్లా పరిషత్ పరిషత్ పాఠశాలల్లో కలిసి మొత్తం మూడు సెంటర్లు ఉండగా 494 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా... ప్రతీ స్కూల్లో ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తుండటంతో పరీక్షా కేంద్రాలను ఐటిడిఏకు చెందిన ఉపాధ్యాయులు తమకు అనుకూలంగా తరువాయి 12లో

## జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ 'నిజమైన రైతు నేత'



- ప్రశంసించిన సుప్రీంకోర్టు
- ఎలాంటి రాజకీయ ఎజెండాలేని రైతు నాయకుడని కితాబు
- పంజాబ్ సర్కార్ హామీపై దీక్ష విరమించినట్లు అత్యున్నత న్యాయస్థానానికి ప్రభుత్వం వెల్లడి

**న్యూఢిల్లీ :** దేశవ్యాపితంగా గణతికెక్కిన రైతునాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్‌ను సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రశంసించింది. రైతులకు మద్దతుగానాలుగునెలల పాటు అలుపెరుగని, అవిశ్రాంత దీర్ఘకాలిక పోరాటం చేసిన డల్లేవాల్ పంజాబ్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అంగీకరిస్తూ శుక్రవారం తన దీక్షను విరమించారని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. రైతులకు మంచి చేయాలన్న ఆలోచన తప్ప 'ఎలాంటి రాజకీయ ఎజెండాలేని ఒక నిజమైన కర్షక నాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ 'అని అత్యున్నత న్యాయస్థానం కితాబు ఇచ్చింది. అన్ని రహదారులను దిగ్బంధం చేసి ఖనౌరీశంభు సరిహద్దుల తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## అర్ధరాత్రి వైమానిక దాడి



యెమెన్‌లోని హౌతీ ఆధీన ప్రాంతాలపై గురువారం అర్ధరాత్రి వైమానిక దాడి జరిగింది. ఇది అమెరికా జరిపిన దాడిగా అనుమానిస్తున్నారు. హౌతీ తిరుగుబాటుదారులు యెమెన్‌లోని కొన్ని ప్రాంతాలపై పట్టు సంపాదించారు. అక్కడే దాడులు జరగడం అనుమానాలకు తావిస్తున్నది. హౌతీ తిరుగుబాటుదారులను అణచివేస్తామని అమెరికాలో గతంలో హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో, ఈ దాడుల వెనుక ట్రంప్ సర్కారు పాత్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## బోస్టన్‌లో టర్కిష్ విద్యార్థిని అరెస్టు
### పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడడమే కారణం?

**బోస్టన్ :** అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభిప్రాయాలను వ్యక్తం చేయడాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భరించలేకపోతున్నది. పాలస్తీనాకు మద్దతిచ్చిన లేదా అనుకూలంగా మాట్లాడినవారిని, ప్రత్యేకించి విద్యార్థులను నిర్బంధిస్తున్నది. ఈ క్రమంలోనే టఫ్ట్స్ యూనివర్శిటీలో పిహెచ్‌డి చేస్తున్న టర్కిష్ విద్యార్థిని రుమేసా ఒజ్‌టర్క్ (30)ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విధంగా నిర్బంధం తీసుకున్నవారిని తక్షణమే ఆయా ప్రాంతాల నుంచి దూరప్రాంతానికి తరలిస్తున్నారు. అరెస్టును నిలిపివేస్తూ కోర్టులు అడ్డుకుంటాయన్న ఉద్దేశంతో, హడావుడిగా తరలింపు ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. రుమేసాను కూడా గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారని అంటున్నారు. కాగా, ఆమె హమాస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, ప్రచారం సాగిస్తున్నదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. హమాస్ వంటి ఉగ్రవాద సంస్థకు మద్దతునిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు రాజకీయాలతో సంబంధం ఏమిటని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రశ్నించారు. 'అమెరికాకు వచ్చి చదువుకోమని స్టూడెంట్ వీసా ఇచ్చాం. దానికి తగినట్టుగానే ఇక్కడికి రావాలి. చదువుకోవాలి, వెళ్లాలి' అని వ్యాఖ్యానించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని అరెస్టు చేసి, వారివారి స్వదేశాలకు తిప్పిపంపుతామని, ఈ ప్రక్రియ దాదాపు ప్రతి రోజూ కొనసాగుతునే ఉంటుందని స్పష్టం చేశారు. ఇలావుంటే, భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకుంటున్నారంటూ ఇలాంటి అరెస్టులపై అమెరికా వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పలు కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి.

### ఉక్రెన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడితేనే
# శాంతి ఒప్పందంపై సంతకం
### స్పష్టం చేసిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో:** ఉక్రేన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగి, కొత్త ప్రభుత్వం ఏర్పడితేనే శాంతి ఒప్పందంపై సంతకం చేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడి, ఎన్నికల ప్రక్రియ పూర్తయితే బాగుంటుందని సూచించారు. ప్రస్తుత అధ్యక్షుడు జెలెన్స్కీ పదవీకాలం గత ఏడాది పూర్తయిందని, ఉక్రేన్ రాజ్యాంగాన్ని అనుసరించి ఆయన ప్రభుత్వానికి ఇప్పుడు ఎలాంటి గుర్తింపుగానీ, ప్రధాన్యంగానీ లేవని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంటే, భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశాలు లేకపోలేదని పేర్కొంటూ, జెలెన్స్కీతో శాంతి చర్చలకు లేదా ఒప్పందాలకు తాను వ్యతిరేకమని పరోక్షంగా చెప్పారు. ఎన్నికలు జరిగి, కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడే యుద్ధం ముగించడానికి మార్గం సుగమమవుతుందని రష్యాలోని ముర్మానస్క్ ప్రాంతంలో పర్యటనలో ఉన్న పుతిన్ సంకేతమిచ్చారు. ఉక్రేన్‌లో ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైతే, ఆ దేశంలో కొత్తగా ఎన్నికలు జరిగేందుకు వీలుంటుందని చెప్పారు. ప్రజా విశ్వాసంతో ఎన్నికైన ప్రభుత్వంతో ఒప్పందాలకు, శాంతి పునరుద్ధరణకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. ప్రస్తుతం ఉక్రేన్‌లో చట్ట వ్యతిరేకమైన ప్రభుత్వం, యంత్రాంగం ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఉక్రేన్‌తో జరుగుతున్న యుద్ధంతో తమ లక్ష్యాలను చేరుకునే దిశగా రష్యా స్థిరంగా ముందుకు వెళుతున్నదని అన్నారు. రెండు దేశాల మధ్య శాంతి స్థాపనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ ప్రశంసించారు. గత అధ్యక్షుడు జో బైడెన్ యుద్ధం కొనసాగాలని కోరుకుంటే, అందుకు భిన్నంగా ట్రంప్ ఈ యుద్ధం నిలిచిపోవాలని అనుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కారణాలు ఏవైనా, యుద్ధ విరమణను కోరుకోవడం హర్షణీయమని వ్యాఖ్యానించారు. గ్రీన్‌లాండ్ అంశాన్ని కూడా పుతిన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆ ప్రాంతాన్ని విలీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. విస్తారమైన ఖనిజ సంపదగల గ్రీన్‌లాండ్‌పై పట్టుకోసం అమెరికా ఎంతోకాలంగా ప్రయత్నిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. 19వ శతాబ్దంలో, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత డెన్మార్క్ నుంచి గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు అమెరికా ప్రతిపాదనలు చేసిందని పుతిన్ చెప్పారు.



**సరిహద్దు వివాదానికి తెరదించే ఒప్పందంపై సౌదీ అరేబియాలో సంతకం చేసిన సిరియా రక్షణ మంత్రి మేజర్ జనరల్ ముర్హాఫ్ అబూ ఖాస్రా, లెబనాన్ రక్షణ మంత్రి జనరల్ రుడాల్ఫ్ హేకల్. సౌదీ అరేబియా రక్షణ మంత్రి ఖలీద్ బిన్ సల్మాన్ కూడా హాజరైన చర్చల్లో, ఇరు దేశాలకు చెందిన మంత్రులు సరిహద్దులను పునఃపరిశీలించి ఖరారు చేసుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు ఒప్పందం కుదరడంతో, ఎంతకాలంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తెరపడే అవకాశాలు మెరుగుపడ్డాయి.**



## తుర్కియేలో మరో ఇద్దరు జర్నలిస్టుల అరెస్టు

**ఇస్తాంబుల్ :** ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, ర్యాలీలు, ఉద్యమాలపై వార్తలు రాసిన కారణంగా, తుర్కియే (టర్కీ)లో మరో ఇద్దరు జర్నలిస్టులు అరెస్టయ్యారు. అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్‌కు బద్ధశత్రువైన ప్రతిపక్ష మేయర్ ఎక్రెమ్ ఇమామోగ్లూ అరెస్టు తర్వాత, పలువురు సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులను కూడా నిర్బంధంలోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం తెల్లవారు జామున ఎలిఫ్ బేబర్ట్ (ఎట్కిన్ న్యూస్ ఏజెన్సీ), నీసా సుడా డెమిరెల్ (ఎవ్రెన్సెల్ న్యూస్ వెబ్‌సైట్)లను పోలీసులు అరెస్టు చేశారు. ఇస్తాంబుల్ సిటీ హాల్‌లో నిరసన ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను కవర్ చేయడానికి వెళ్లిన నిసాను నిర్బంధంలోకి తీసుకున్నారని ఎవ్రెన్సెల్ వెబ్‌సైట్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆమెను నిర్బంధంలోకి తీసుకున్న కారణాలనుగానీ, ఎక్కడికి తరలించారనే వివరాలుగానీ వివరించలేదని తెలిపింది. ఎక్రెమ్ ఇమామోగ్లూపై గతంలో ఉన్న అవినీతి ఆరోపణలపై విచారణ కోసమే అరెస్టు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇది పూర్తిగా రాజకీయ కుట్రగానే ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. కాగా, పాత్రికేయులను అరెస్టు చేయడాన్ని టర్కిష్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఖండించింది. ఈవారం మొదట్లో 11 మంది జర్నలిస్టులను అరెస్టు చేశారని, ఇప్పుడు మరో ఇద్దరిని జైలుపాలు చేశారని తెలిపింది. పాత కేసుల పేరుతో జర్నలిస్టులను అరెస్టు చేయడం, మీడియాను భయాందోళనలకు గురిచేయడం మంచిది కాదని పేర్కొంది. అరెస్టు చేసిన వారిని వెంటనేవిడుదల చేయాలని డిమాండ్ చేసింది.

## జాబితాలో సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసిన సమాచారం ప్రకారం దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు.

ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సిఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైన వంద మంది జాబితాలో ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

**విధానపరమైన నిర్ణయాలతో...**

రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి.

**సిఎంకు టిపిసిసి అధ్యక్షుని అభినందనలు**

పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా2025లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గుర్తింపు లభించిందని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు.

భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.

## వణికిన మయన్మార్

(మొదటి పేజీ తరువాయి)

బృందాలకు తెగిపోయిన విద్యుత్ లైన్లు సవాళ్లను పెంచుతున్నాయని రెడ్‌క్రాస్ తెలిపింది. భూకంపం భారీ విధ్వంసాన్ని, గణనీయమైన నష్టాన్ని కలిగించిన విషయాన్ని పలు ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని తెలిపింది. బ్యాంకాక్‌లో, కూలిపోతున్న భవన శిథిలాలు ఒక ట్రక్కును ఢీకొనడంతో ఒక నిర్మాణ కార్మికుడు మరణించాడని, మరొకరు శిథిలాల కింద నలిగిపోయాడని రెస్క్యూ వర్కర్ సాంగ్‌వుట్ వాంగ్‌పాన్ విలేకరులకు తెలిపారు. శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారన్నది ఇంకా అంచనా వేయలేకపోతున్నామని అన్నారు. అయితే, 40 మంది వరకూ ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. బ్యాంకాక్‌లోని ప్రసిద్ధ చతుచక్ మార్కెట్ సమీపంలో ఈ భవనం కూలిపోయిన వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. సెంట్రల్ బ్యాంకాక్ మొత్తం సైరన్ శబ్దాలతో మారుమోగుతోంది. అత్యవసర సేవలు అందించే వాహనాలతో వీధులు నిండిపోయాయి. పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులు, సబ్‌వేలను మూసివేసిన అధికారులు, సహాయక చర్యలు సత్వరమే అందేలా కృషి చేస్తున్నారు. భూకంప కేంద్రానికి దగ్గరగా ఉన్న మయన్మార్‌లోని రెండవ అతి పెద్ద నగరం మాండలేలో భూకంపం ధాటికి పురాతన రాజభవనం, దాని అనుబంధ భవనాల్లో కొంత భాగం దెబ్బతిన్నది. అయితే, ఇక్కడ జనాభా తక్కువ కావడం, ఇళ్లు కూడా ఎత్తుగా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మాండలేకు నైరుతి దిశలో ఉన్న సాగైంగ్ ప్రాంతంలో, 90 ఏళ్ల నాటి వంతెన కూలిపోయింది. మాండలేతో మయన్మార్‌లోని అతిపెద్ద నగరమైన యాంగోన్‌ను కలిపే రహదారిలోని కొంత భాగం ధ్వంసమైంది. భూకంపం సంభవించినప్పుడు యాంగోన్ ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గాయపడిన లేదా మృతి చెందిన ఘటనలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. రాజధాని నేపిటాలో భూకంపం వల్ల పలు భవనాలు, ఆలయాలు కూలిపోయాయి. వందల సంఖ్యలో ఇళ్లు, భవనాలు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఇలావుంటే, ఈశాన్యంలో, చైనాలోని యునాన్, సిచువాన్ ప్రావిన్సులలో భూకంపం సంభవించిందని, మయన్మార్ సరిహద్దులోని రుయిలి నగరంలో ఇళ్ళు కూలడంతో పలువురు గాయపడ్డారని చైనా మీడియా నివేదించింది. అయితే, పూర్తి వివరాలు ప్రకటించలేదు. రుయిలికి ఈశాన్యంగా 100 కిలోమీటర్లు (60 మైళ్ళు) దూరంలో ఉన్న చైనా నగరమైన మాంగ్షిలో భూకంపం చాలా బలంగా ఉందని, ప్రజలు భయంతో పరుగులు తీశారని స్థానికుడు ఒకరు 'ది పేపర్' అనే ఆన్‌లైన్ మీడియా సంస్థతో చెప్పారు. ఇలావుంటే, దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో భూకంపం సంభవించిందని థాయిలాండ్ విపత్తు నివారణ శాఖ తెలిపింది. ప్రధాన మంత్రి పేటోంగ్‌టార్న్ షినవత్రా భూకంప ప్రభావాన్ని అంచనా వేయడానికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

**90 మంది జాడ తెలియడం లేదు**
**థాయ్ రక్షణ మంత్రి వెచయాచయ్ ప్రకటన**

**బ్యాంకాక్ :** భూకంపం ధాటికి నిర్మాణంలో ఉన్న ఒక భారీ భవనం కుప్పకూలిందని, కనీసం 90 మంది జాడ తెలియడం లేదని థాయిలాండ్ విదేశాంగ మంత్రి ఫుంథామ్ వెచయాచయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, అందులో ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. ఇప్పటి వరకూ ఏడుగురిని రెస్క్యూ బందాలు రక్షించాయని, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసే ప్రయత్నాలు జరుగుతున్నయని వివరించారు.

## సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

రేషన్ తీసుకోవడానికి వీలుగా డ్రా సిస్టం అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రేషన్ కార్డు ఉన్నా లేకున్నా లబ్ధిదారుల లిస్ట్‌లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ ఏప్రిల్ 1వ తేది నుంచి సన్న బియ్యం ఇస్తామన్నారు. తెలంగాణ ఏర్పాటు నాటికి రాష్ట్రంలో 89 లక్షల 73వేల 708 కార్డులు ఉండే... గత పదేళ్ళలో 49వేల 479 కొత్త కార్డులు మాత్రమే వారు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30లక్షల కొత్త కార్డులను పంపిణీ చేయనుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో .90 లక్షల రేషన్ కార్డుల 2.85 కోట్ల లబ్దిదారులు ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.10,665 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు.

త్వరలోనే బియ్యంతో పాటు పప్పు, ఉప్పు లాంటి వస్తువులు అందజేయనున్నమని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లోనూ ప్రకంపనలు

**కోల్‌కతా/ఇంఫాల్/ షిల్లాంగ్:** మయన్మార్ కేంద్రంగా సంభవించిన భారీ భూకంపం ప్రభావం భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ కనిపించింది. కోల్‌కతా (పశ్చిమ బెంగాల్), ఇంఫాల్ (మణిపూర్), మేఘాలయలోని తూర్పు గారో హిల్స్ జిల్లాలో ప్రకంపనలు నమోదయ్యాయి. కోల్‌కతాలో భూమి కంపించిందని సమాచారం. అయితే, ఆస్తి లేదా ప్రాణ నష్టం వివరాలు ఏవీ అందలేదని అధికారులు ప్రకటించారు. ఇంఫాల్‌లోని థాంగల్ బజార్ ప్రాంతంలో భూమి కంపించినట్టు సమాచారం. కొన్ని బహుళ అంతస్థు భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని పిటిఐ కథనం. కానీ, ఆస్తి నష్టంపై ఎలాంటి సమాచారం లేదని పోలీస్ అధికారులు తెలిపారు. బ్యాంకాక్‌లో భూకంపం చోటు సంభవించిన సుమారు గంట తర్వాత, ఈస్ట్ గారో హిల్స్ జిల్లాలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ కూడా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం ఏదీ లేదు.

**సహాయానికి సిద్ధం: ప్రధాని మోదీ :**

భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్, థాయిలాండ్ దేశాలకు మానవతా సాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆస్తి, ప్రాణ నష్టాలపై 'ఎక్స్' వేదికగా విచారం వ్యక్తం చేసిన ఆయన, ఎలాంటి సాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా, తమకు సాయం అందించాల్సిందిగా అంతర్జాతీయ సమాజాన్ని మయన్మార్ ప్రభుత్వం కోరింది.

## తప్పులు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాగ్దానాలు మాత్రం విపరీతంగా చేశారని, వాటిని నెరవేర్చడానికి తిప్పలు పడుతున్నారని అన్నారు. హామీలను నెరవేర్చడం కోసం ప్రిపేర్డ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవల ఎంఎల్‌సిగా ఎన్నికైన నెల్లికంటి సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంత్, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మలతో కలిసి సాంబశివరావు మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సిన వాటా నిధులు కేంద్రం ఇవ్వాల్సిందేనని, కేంద్రం ఇవ్వకపోతే అందరం కలిసి పోరాటం చేద్దామన్నారు. రావాల్సిన డబ్బులు నిధులు కేంద్రం రూ.25 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, జిడిపి రూపంలో ఎక్కువ పోతుందని, ఈ అంశాలపై చర్చ జరగకుండా ఎవరు ఎంత తిన్నారనే అంశంపైనే చర్చ జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో రైతు రుణ మాఫీ గుదిబండగా మారిందని, రుణమాఫీలో సాంకేతిక కారణాల వల్ల చాలామందికి మాఫీ జరగలేదని చెప్పారు. జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో చాలా తక్కువ మందికి రుణమాఫీ జరగలేదన్నారు. జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి గ్రామంలో సాంకేతిక కారణాలతో ఒక కుటుంబానికి రైతు రుణమాఫీ కాలేదని, ఇలా సాంకేతిక సమస్యలు పరిష్కరించి, రుణమాఫీ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కొన్ని శాఖల పద్దుల చుట్టూ మాత్రమే తిరుగుతున్నారని అన్నారు. పెన్షన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు, మహిళలకు రూ.2500లు, కళ్యాణలక్ష్మి పథకం కింద ఆడపిల్లలకు తులం బంగారం తదితర హామీలన్నీ నెరవేర్చాలన్నారు.

**కనీస వేతనం అమలు చేయాలి :**

రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేనాలను అమలు చేయాలని కూనంనేని సాంబశివరావు కోరారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 4.50లక్షల మంది పనిచేస్తున్నారని, కార్మిక శాఖ పరిధిలో 1.40 కోట్ల మంది, నిర్మాణ రంగంలో 30 లక్షల మంది, 'ఈశ్రమ్'లో 45లక్షల మంది నమోదయ్యారని, ఇందులో డుప్లికేట్ ఉన్నప్పటికీ మొత్తంగా రెండు కోట్ల మంది ఉన్నారని, అదనపు ఖర్చు లేకుండా న్యాయం చేయవచ్చన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, సింగరేణి, జెన్‌కో, ఆర్‌టిసి, వ్యవసాయ కూలీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ప్రతి ఒక్క విభాగంలో పనిచేసే వారికి కనీస వేతనం అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్నారు.

**పేదల కేటగిరిలో జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి :** జర్నలిస్టులకు పేదల కేటగిరిలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టులు అసంఘటిత రంగంలోనే ఉన్నారని, వారికి కూడా కనీస వేతనం అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పిందని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఉండటం మంచిదికాదని, పేదల కేటగిరిలో వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు ఆరోగ్యబీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఒక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

**తెలంగాణకు కేంద్రం అన్యాయం : నెల్లికంటి సత్యం**

నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం లేదని గురువారం లోక్‌సభ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. తెలంగాణలో వడగండ్ల వాన, ప్రకృతి వైపరిత్యాలకు నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులను ఆదుకోవాలని సత్యం ప్రభుత్వానకి విజ్ఞప్తి చేశారు.

**టూరిజం, కమ్యూనిజం వేర్వేరు**
**టూరిజంను అభివృద్ధి చేయాలని సూచించాను**

తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం వల్ల టూరిజం ద్వారా నిధులు సమకూరుతాయని, టూరిజంను అభివృద్ధి చేయాలని తాను సూచించానని, కానీ ఎపి సిఎం చంద్రబాబునాయుడు 'ఏ యిజం లేదు టూరిజం మాత్రమే ఉందని 30 ఏళ్ల కింద చెప్పానని, ఇప్పుడు కమ్యూనిస్టులు కూడా ఒప్పుకున్నారని మాట్లాడటం సమంజసం కాదని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏ యిజం లేదని, టూరిజం మాత్రమే ముఖ్యమని చంద్రబాబునాయుడు అనేవారని, అందుకే తమకు కోపం వచ్చేదన్నారు. పెట్టుబడి పెట్టాల్సిన అవసరంలేని రంగం టూరిజమని, లాభాలు వస్తాయని, ఉపాధి లభిస్తుందని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని తాను ప్రభుత్వానికి సూచనలు చేశానన్నారు. కమ్యూనిజం లేదని కమ్యూనిస్టు పార్టీలో ఒక సామన్య కార్యకర్త అయినా అంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మనిషి ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని, మనిషి కోసమే కమ్యూనిజం పుట్టిందని తాను అనేక సందర్భాల్లో చెప్పానని సాంబశివరావు గుర్తు చేశారు.

## 4 విడతల్లో నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంఎల్‌ఎలు, జిల్లా కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని, దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో నిధులను చెల్లిస్తుందని, మొదటి విడతలో భాగంగా బేస్ మెంట్ పూర్తయిన ఇండ్లకు బేస్‌మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలను చెల్లించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటి వరకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామం, పట్టణాల్లో గానీ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని, వారంలో మూడు రోజులు పాటు గ్రామాల్లో పర్యటించాలని మంత్రి సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని, నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి, ఆ తర్వాత మరో నెల రోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి, జూన్ చివరి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారాన్ని చూపించి, ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి, పరిష్కార మార్గాలను సూచించాలన్నారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలని అన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎంఎల్‌సి బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి కార్యదర్శి హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ పాల్గొన్నారు.

## పెన్షనర్‌లను విభజిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

చేశారని, దీనిపై సంబంధిత వర్గాలతో ఎలాంటి చర్చలు జరపలేదని తెలిపారు. ఈ సవరణ ద్వారా వర్తమాన (ప్రస్తుత) పెన్షనర్‌లకు 8వ వేతన సంఘం ప్రయోజనాలు వర్తించకుండా తొలగించారని, 8వ వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చిన తరువాత పదవీ విరమణ పొందిన పెన్షనర్‌లకు మాత్రమే వర్తించేలా సవరణ చేశారని వివరించారు. ప్రస్తుత, భవిష్యత్తు పెన్షనర్‌ల మధ్య సమానత్వాన్ని తీసుకురావాలని 5వ, 6వ వేతనసంఘాలు ప్రత్యేకంగా సిఫార్సు చేశాయని, 6వ వేతన సంఘం తేడాను సవరించి సమాన పెన్షన్ కల్పించిందని గుర్తు చేశారు. ఏడవ వేతన సంఘం 2016 జనవరి 1వ తేదీకి ముందు రిటైరైన పెన్షనర్‌లు, ఆ తరువాత రిటైరైన పెన్షనర్‌లకు మధ్య సమానత్వాన్ని సిఫార్సు చేసిందని, అయినప్పటికీ పూర్తి సమాన పెన్షన్ రావడం లేదని, అది పెండింగ్ డిమాండ్‌గా కొనసాగుతుందని అమర్‌జీత్ కౌర్ వివరించారు. పెన్షనర్‌లలో రెండు వర్గాలను సృష్టించడం ఏవిధంగా సమర్థనీయం కాదని తీర్పునిచ్చిందని తెలిపారు. ఒకే వర్గానికి చెందిన పెన్షనర్‌లందరికీ పెన్షన్ నిబంధనల ప్రకారం ఒకే పెన్షన్ ఉండాలని, రాజ్యాంగంలోని 14వ అధికరణ కూడా చట్టం ముందు అందరు సమానమేనని, చట్టాలు అందరికీ సమాన రక్షణ కల్పించాలని ఉన్నదని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పును, గత వేతన సంఘాల సిఫార్సులను చెల్లకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం తాజాగా సిసిఎస్ (పెన్షన్) నియమాలను సవరించి, పెన్షనర్‌ల హక్కులను కాలరాస్తూ, ద్రోహం చేసిందని విమర్శించారు. తమ జీవితంలో 30–40 సంవత్సరాలను ప్రభుత్వ సేవలకు అంకితం చేసిన పెన్షనర్లకు ఇది సమ్మతం కాబోదన్నారు. ద్రవ్యోల్బణం మీద ఎలాంటి నియంత్రణ లేకపోవడం, ఆరోగ్య సేవలు, ఇతర సేవలలో ప్రైవేటీకరణ పెరిగిపోవడం, సీనియర్ సిటిజన్‌లకు రైల్వే రాయితీని తొలగించటం, అన్ని జిల్లాల్లో సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వంటివి పెన్షనర్‌లపై మరింత భారం మోతున్నాయన్నారు. భవిష్యత్తు పెన్షనర్‌లతో సమానంగా వర్తమాన పెన్షనర్‌లకు వేతన సంఘం సిఫార్సులను సమానంగా వర్తింపచేయాలని, సిసిఎస్(పెన్షన్) నియమాల సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## కేంద్రంలో ఒబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

బిసి హక్కుల సాధన సమితి డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని పలు సందర్భాల్లో డిమాండ్ చేసినా ఫలితం లేదని ఇప్పటికైనా కేంద్రం ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాల్సిందేనన్నారు. ప్రస్తుతం కేంద్రంలో 58 మంత్రిత్వ శాఖలతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో 93 విభాగాలు ఉన్నాయని కానీ నేటికీ కేంద్రస్థాయిలో ఒబిసిలకు సంక్షేమ అభివృద్ధికి మాత్రం ప్రత్యేక విభాగం లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ మహిళలు వంటి అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని క్రీడలు సాంస్కృతిక కార్యకలాపాలు, ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయన్నారు.

## వర్షాకాలం పంటలకు ముందస్తుగానే
# విత్తనాలు సిద్ధం చేసుకోవాలి



వ్యవసాయ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రానున్న వర్షాకాలానికి సంబంధించి అన్ని పంటల విత్తనాలను ముందస్తుగానే రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను అదేశాలు ఇచ్చారు. నాణ్యమైన విత్తనాల ఎంపికలో, కొనుగోళ్ళలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచన చేశారు. సచివాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం 2025కు సంబంధించి విత్తనాల అవసరం, లభ్యత, సరఫరాపై రాష్ట్ర స్థాయి వ్యవసాయాధికారులు, విత్తన కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. గత అనుభవాల దృష్ట్యా డిమాండ్ ఉన్న విత్తన రకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వరిపంట సాగు చేస్తున్న రైతుల నుండి బెరుకులు ఎక్కువగా రావడం, తొందరగా కంకి వెయ్యడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని సరిదిద్ది, నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందుబాటులో ఉండేలా కావాల్సిన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు నష్టపోయిన సందర్భాలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయని, విత్తన కంపెనీలకు రైతులకు మధ్య వారధిగా ఉన్న ఆర్గనైజర్లలో కొంతమంది రైతులకు దక్కాల్సిన ధరను కాని, చెల్లించాల్సిన డబ్బుల విషయంలో కానీ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కావున సత్వరమే సీడ్ మెన్ అసోసియేషన్, కంపెనీ ప్రతినిధులు కూర్చొని విత్తనోత్పత్తి ఒప్పందాలు కంపెనీలకు, రైతులకు మధ్య కుదిరేలా, పండించిన విత్తనానికి చెల్లించే మొత్తం కానీ, సరిగ్గా పంటరాని సందర్భంలో చెల్లించే పరిహారం కానీ రైతులకే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఇకముందు ఇందుకు సంబంధించి ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం ఆయా కంపెనీల పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటుందని మంత్రి హెచ్చరించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటు గ్రామాలలో లేబుల్ లేకుండా విత్తనాలు అమ్మే వారిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, వానాకాలం 2025లో 66.80 లక్షల ఎకరాలలో వరి, 6 లక్షల ఎకరాలలో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాలలో ప్రత్తి, 9 లక్షల ఎకరాలలో సోయా చిక్కుడు సాగు అయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. ఇందుకు తగ్గట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు, 0.48 లక్షల మొక్కజొన్న, 89 లక్షల ప్రత్తి ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ళ సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయని, వరిలో సన్న బియ్యం సాగు ఈసారి ఇంకా పెరిగే అవకాశమున్నందున సన్నరకాల విత్తనాలను అధికమొత్తంలో అందుబాటులో ఉంచడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. పత్తికి సంబంధించి 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా డిమాండ్ ఉన్న ప్రత్తి రకాలను అవసరం కంటే అధికమొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచడానికి కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు, టి.జి సీడ్స్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సీడ్స్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సీడ్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆర్గానిక్ పద్ధతిలో పసుపు పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పసుపు రైతులు ఆర్గానిక్ పద్ధతిలో పసుపు పంటను పండించేలా తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పసుపు బోర్డు కార్యదర్శి భవానిశ్రీ సూచించారు. సచివాలయంశుక్రవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పసుపు బోర్డు కార్యదర్శి భవానిశ్రీ మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతిలో పండించే పసుపును ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు వీలు ఉంటుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పసుపు పంటను పండించేందుకు రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించాలన్నారు. అత్యధిక కర్కుమిన్ ఉండే పసుపుకు అంతర్జాతీయంగా మంచి గిరాకి ఉందని, ఈ పసుపు విత్తనాన్ని రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పసుపు ఆధారిత ఉప ఉత్పత్తులను తయారుచేసే పరిశ్రమలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పసుపు బోర్డు వల్ల పసుపు రైతులకు మరింత మేలు జరగాలని ఆకాక్షించారు. పసుపు పండించే రైతులకు, ఎగుమతి చేసే ట్రేడర్లకు మధ్య వారధిగా పనిచేసి అంతర్జాతీయ మార్కెట్ కు మన పసుపు ఎగుమతి అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక బడ్జెట్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తాగునీటి కోసం సరఫరా కోసం అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్ ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సిఈ, ఎస్‌ఈ, ఈఈ, డిఈలతో శుక్రవారం మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను ఆదేశించారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఎంపిడిఓ, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి, ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. వరుసగా పండుగలు వస్తున్నాయని, ప్రజలంతా ఊర్లలోనే ఉంటారని, మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్‌లతో, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు పాడవకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న చోట బోర్‌వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని తెలిపారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంఎల్‌ఎలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలన్నారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

**విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..**

వేసవికాలంలో పనుల నిమిత్తం ప్రజలు బయటకు వెళ్తుంటారని, గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ ద్వారా ఇంటింటికి మంచినీరు సరఫరా చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన ప్రజలు మంచినీళ్లకు ఇబ్బంది పడకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, ఇంటి నుంచి బయటకు వచ్చినా తాగునీటిని కొనుగోలు చేసి తాగే పరిస్థితి ఉండకూడదన్నారు. తాగునీటిని ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో గ్రామాల్లో మండలాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో, వాణిజ్య కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా డిపిఓలు చర్యలు తీసుకోవాలన్నారు. చలివేంద్రాల నిర్వహణ బాధ్యతను పంచాయతీరాజ్ శాఖ తీసుకోవాలని ఆదేశించారు. చలివేంద్రాలకు తగినంత నీటిని, మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ నీటి కొరత లేదన్నారు. అన్ని చలివేంద్రాలకు మిషన్ భగీరథ నీళ్లు అందేలా డిపిఓ, ఎంఆర్‌ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మిషన్ భగీరథ బోర్డు సమావేశంలో మొత్తం 23 అంశాలకు బోర్డు ఆమోదం తెలిపింది.

### 'గోర్ బోలి' భాషపై శాసనసభ తీర్మానం హర్షణీయం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలో, రాష్ట్రంలో గిరిజనులు అధికంగా మాట్లాడే 'గోర్ బోలి' భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్‌లో పొందుపర్చాలని తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం పట్ల తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యానాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివ ప్రచండ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపించిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి గోర్ బోలి భాషను రాజ్యాంగబద్ధంగా గుర్తించాలని వారు కోరారు. 'గోర్ బోలి' భాషపై తీర్మానం చేసేందుకు నిర్ణయం తీసుకున్న సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, శాసనసభలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అట్టడుగున ఉన్న ఈ జాతుల పట్ల గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన సానుకూల విధానాలను వారసత్వంగా గిరిజనుల అభివృద్ధి వైపు రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల భారీ ధర్నా





**న్యూఢిల్లీ :** అఖిలభారత భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య (ఎఐసిబిసిడబ్ల్యు) ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శుక్రవారం నాడు భారీ ధర్నా జరిగింది. భారతదేశం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు తరలివచ్చారు. ఎంపి కె.సుబ్బరాయన్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రికి వారి డిమాండ్ల పత్రాన్ని అందజేశారు. వాసుదేవ్ గుప్తా అధ్యక్షత జరిగిన ధర్నాను ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ప్రారంభించగా, సిపిఐ రాజ్యసభ సభ్యుడు కె.సందోష్ కుమార్, ఎఐటియుసి జాతీయ కార్యదర్శులు వహీదా నిజాం, రామకృష్ణ పాండా తదితరులు ప్రసంగించారు. ఎఐసిబిసిడబ్ల్యు ప్రధాన కార్యదర్శి విజయన్ కున్నిస్సేరి, ఉప ప్రధాన కార్యదర్శి పర్వీన్‌లు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, సంఘాల వేదిక పిలుపునిచ్చిన మే 20న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో భాగస్వాములం అవుతామని ప్రకటించారు.

### ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారంపై
## కఠిన చర్యలు తీసుకోవాలి

కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన భూ వివాదాలు, అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పోలీసులు అట్రాసిటీ కేసులను వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, వసతి గృహాలను అధికారులతో కలిసి సమీక్షించి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులకు పదోన్నతులు, రోస్టర్ విధానం అమలుపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ 31వ తేదీలోగా అన్ని విభాగాల్లో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న అట్రాసిటీ కేసులపై తక్షణమే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్, స్టడీ సెంటర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని, ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన నిధులను వారి ప్రాంతాల్లోనే వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీ నారాయణ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎస్‌పి డివి శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ అదనపు ఎస్‌పి చిత్తరంజన్, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సజీవన్, మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, గోపాల్, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పరువు కోసం ప్రాణం తీశాడు

పుట్టినరోజు నాడే యువకుడి ప్రాణాలు బలిగొన్న ప్రేమ
పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య





**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. 17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ అనే యువకుడు తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన ఓ యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. సాయికుమార్, సదయ్య కుమార్తె గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య, వారి ప్రేమను వ్యతిరేకించాడు. గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు కావడంతో, తన స్నేహితులతో కలిసి గ్రామం శివారులో వేడుకలు జరుపుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య, అక్కడికి చేరుకుని సాయికుమార్‌పై గొడ్డలితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసిపి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు. ఈ దారుణ హత్యతో ముప్పిరితోట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పుట్టినరోజు నాడే సాయికుమార్ హత్యకు గురి కావడం, గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

**గ్రామంలో కట్టుదిట్టమైన భద్రత**

పెద్దపెల్లి డిసిపి పి.కరుణాకర్ ఘటనాస్థలిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## హుజూర్‌నగర్‌లో చరిత్రాత్మక సభ

రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఉగాది పర్వదినం రోజు హుజూర్‌నగర్‌లో నిర్వహించే సభ చరిత్రలోనే చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని భారీనీటి పారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 30న ఉగాది పండుగ రోజు హుజూర్‌నగర్‌లో సిఎం ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న విషయం విదితమే. రాజీవ్ గాంధీ ప్రాంగణం వేదికగా జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు. మంత్రి వెంట ఐ.జి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఎస్.పి నరసింహులు పాల్గొని ఏర్పాట్లను వివరించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతితో కలిసి కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌తో సభా ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడమన్నది దేశ చరిత్రలోనే ఒక మైలురాయి లాంటిదన్నారు. అటువంటి సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం హుజూర్‌నగర్ కేంద్రంగా జరగడం ఇక్కడి ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. నిరుపేదల కడుపు నింపేందుకు గానూ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఇక్కడి నుండి ప్రారంభించుకోవడం ఒక అద్భుతమైన ఘట్టాన్ని ఆవిష్కరించబోతుందన్నారు. అటువంటి అద్భుతమైన ఘట్టంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం అయి రాష్ట్ర జనాభాలో 84 శాతం మంది ప్రజలకు అందించబోతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

### సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా
## గుర్రం రాజశేఖర్ రెడ్డి భారీ విజయం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుర్రం రాజశేఖర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. సికింద్రాబాద్ కోర్టు ప్రాంగణంలో నువ్వా నేనా అన్నట్టుగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో ఆయన విజయ దుందుభి మోగించారు. గత 25 ఏళ్లుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్న రాజశేఖర్ రెడ్డి ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోను వివిధ హోదాల్లో ఆయన పని చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన ఐఎఎల్‌లో మరింత క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.

**సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం :** సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుర్రం రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ రెడ్డిలు ఎన్నికైయ్యారు. ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్, క్రీడల కార్యదర్శిగా మురళీధర్ యాదవ్, మహిళా ప్రతినిధిగా మహేశ్వరి, లైబ్రరీ కార్యదర్శిగా స్వామి, కార్యవర్గ సభ్యులుగా పావని, సమత, సంతోష్, ఎన్నికయ్యారు ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం నూతనంగా ఎన్నికైన వారు సంబరాలు చేసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ముగిసిన విషాదం

ఎట్టకేలకు బయటపడ్డ రెండు మృతదేహాలు
ముగిసిన రెస్క్యూ ఆపరేషన్



**ప్రజాపక్షం/భద్రాచలం :** రెండు రోజుల పాటు చోటు చేసుకున్న విషాదం శుక్రవారం నాటితో ముగిసింది. బుధవారం మధ్యాహ్నం ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా పేక మేడలా కుప్పకూలిన విషయం విదితమే. ఈ ఘటనలో కూలీ పనులు నిర్వహిస్తున్న ఇద్దరు మేస్త్రీలు శిథిలాల కింద నలిగిపోయి మృత్యువాత పడ్డారు. తొలిరోజు అర్ధరాత్రి 2 గం.తర్వాత కామేశ్వరరావు మృతదేహం వెలికితీసిన రెస్క్యూ బృందం, అత్యంత కష్టం మీద అదే శిథిలాల్లో నుండి గురువారం అర్ధరాత్రి 2 తర్వాత ఉపేందర్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఆరు అంతస్థుల భవనం కుప్పకూలిపోవడం, నేరుగా క్రిందికి పడిపోవడంతో పెద్ద ఎత్తున శిథిలాలు పోగు చేసుకున్నాయి. వీటిని రెండు ప్రొక్లైన్ల సహాయంతో ఎడతెరిపి లేకుండా తొలగించారు. సింగరేణికి చెందిన రెస్క్యూ టీం సభ్యులు కొంచెం అవకాశం దొరికినా లోనికి దూరి విధులు నిర్వహించారు. రెండు మృతదేహాలను బయట పడటంతో రెస్క్యూ ఆపరేషన్ ముగించారు. శిథిలాల్లో కూలీలు కూడా నలుగురు ఉన్నారనే వార్తలు వచ్చినప్పటికీ ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. రెండు మృతదేహాలను ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. దీంతో మార్చురీ ముందు కుటుంబ సభ్యులతో పాటు పలు రాజకీయ పార్టీలు ఆందోళనకు దిగాయి. కుటుంబాలను ఆదుకోవాలంటు బాధితులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను చూసేందుకు రెండు కుటుంబాలకు చెందిన వారు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మృతుల కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇంటి యజమానికి నుండి మృతుల ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తామని, పిల్లల చదువులు, వారి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇస్తామని, కుటుంబాలకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఎమ్మెల్యే నుండి స్పష్టమైన హామీ రావడంతో మృతదేహాలను పోస్టుమార్టం చేసేందుకు కుటుంబీకులు అంగీకరించారు. దహన సంస్కారాల నిమిత్తం ఎమ్మెల్యే ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ దామోదర్‌రావు మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బాధిత కుటుంబాల పరామర్శించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని, అదే విషయాన్ని కలెక్టర్, ఆర్‌డిఓకు తెలియజేసి పరిహారం త్వరితగతిన అందేలా చూస్తామని చెప్పారు. అనంతరం ఆర్‌డిఓతో ఆయన మాట్లాడి పరిహారం వీలైనంత త్వరగా అందేలా చూడాలని కోరారు. వామపక్షాల నాయకులు సైతం బాధితులకు అండగా నిలిచి ప్రభుత్వం కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపరిహారం ఇవ్వాలని పట్టుపట్టారు. మూడు రోజుల పాటు సాగిన ఉత్కంఠ వాతావరణానికి రెండు మృతదేహాలు బయటపడి, కుటుంబాలను ఆదుకునేందుకు హామీ ఇవ్వడంతో తెర పడింది.

తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ ధర్మాదాయశాఖ
నమూనా - ఫారం - 1 ( నిబంధన 4 (1) చూడగలరు)
**వంశపారంపర్యం కాని ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం**
**ఆర్.సి.నెం.F5/1265/2025, తేది: 21-03-2025 ప్రకారం శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ గారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సుందరగిరి (గ్రామము), చిగురుమామిడి (మండలం), కరీంనగర్ జిల్లాకు నోటిఫికేషన్ ఇచ్చియున్నారు.**
ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా! కరీంనగర్ జిల్లాలోని పై దేవస్థానమునకు నోటీసులు ప్రచురించబడిన తేదీ నుండి 20 రోజుల అనంతరము దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టము 30/1987 (సవరించబడిన చట్టము 33/2007. రూల్ (4), సబ్ రూల్ (1) సెక్షన్, 15 ఉప సెక్షన్ (2)కి లోబడి వంశపారంపర్యకాని ధర్మకర్తల మండలి నియమించబడును. కావున ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకము కొరకు వారి దరఖాస్తులను సెక్షన్ 17 నందలి ఉప సెక్షన్ (3) ననుసరించి నిర్ణీత ప్రోఫోర్మా (ఫారము-II)లో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 20 రోజుల లోపు శ్రీయుత కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ గారికి లేదా శ్రీయుత సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్ జిల్లా వారికి పంపవచ్చును.
సం/- యస్. శ్రీధర్, కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్., తెలంగాణ ప్రభుత్వం.
DIPR R.O. No. : 12346-PP/CL/ADVT/1/2024-25, Date: 28-03-2025

ప్రజాపక్షం
శనివారం, మార్చి 29

# భాగవత్–మోదీ భేటీ ఆంతర్యం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 30న నాగపూర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయంలో ఆ గురుపీఠం అధిపతి మోహన్ భాగవత్‌ను కలుసుకోబోతున్నారు. 2014లో ప్రధానమంత్రి పదవి చేబట్టిన తదుపరి స్వయం సేవక్ నరేంద్రమోదీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని సందర్శించటం ఇదే మొదటిసారి. అంతేకాదు, సర్ సంచాలక్ మోహన్ భాగవత్‌తో ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేసుకోవటం కూడా ఇదే ప్రథమం. 2014 మే 10న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఢిల్లీలో వారి ముఖాముఖీ సమావేశం జరిగింది. ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ ఎజెండాను నేర్పరితనంతో అమలు పరచటం మోదీకి అప్పగించిన బాధ్యత. అటువంటప్పుడు వారిరువురి మధ్య అభిప్రాయాల మార్పిడి, సన్నిహిత సమన్వయం ఆవశ్యకం. అయితే ఇంత సుదీర్ఘ విరామం ఎందుకొచ్చింది? ఇప్పుడు కలుసుకోవలసిన అవసరం ఎందుకొచ్చింది?

2024 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ 'ఈసారి 400సీట్లు' ప్రకటన చేసిన తదుపరి భాగవత్–మోదీ మధ్య విభేదాలు ఏర్పడ్డాయన్న ఊహాజనిత వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు సర్దుబాటు జరిగిందని, ఆర్‌ఎస్‌ఎస్ సేవక్ పదుల వేల సంఖ్యలో ఆ ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేశారని చెప్పబడుతున్నది. అయితే బిజెపి జాతీయ అధ్యక్షుని వరణం.. దాదాపు 15 మాసాలుగా ఎందుకు వాయిదా పడుతున్నట్లు? బెంగాల్, బీహార్, కర్నాటక, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి ప్రధాన రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక కూడా సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నది. రాష్ట్ర నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవటమేకాదు, జాతీయ అధ్యక్షుని ఎంపిక విషయంలో ఆర్‌ఎస్‌ఎస్–బిజెపి అధినాయకత్వం మధ్య విభేదాలు కూడా బిజెపి సంస్థాగత ఎన్నికలపై ప్రభావం చూపుతున్నది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బిజెపి అధ్యక్ష అభ్యర్థిగా ఆర్‌ఎస్‌ఎస్ బహిరంగంగా సమర్థించనుందన్న వార్తలు మోదీ–షా నాయకత్వాన్ని కలవరపరిచి ఉండవచ్చు. పార్టీ అధ్యక్షునిగా 'బలమైన నాయకుడు' ఉండాలన్న ఆర్‌ఎస్‌ఎస్ వక్కాణింపు మోదీ–షా మనస్తాపానికి మూలంగా కనిపిస్తోంది. యోగిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగించటానికే సుముఖంగాలేని మోదీ–షాలు యోగిని బిజెపి అధ్యక్షునిగా ఎలా అంగీకరించగలరు – ఇంట్లో కుంపటి రగిలించుకున్నట్లే అవుతుంది కదా? మోదీ–యోగి మధ్య ఘర్షణ దాదాపు ఐదేళ్లుగా ఉంది. 2022 ఫిబ్రవరి–మార్చిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు యోగికి ఇంటర్వ్యూ కూడా ఇవ్వకుండా మోదీ అవమానించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎన్నికల్లో యోగి స్టార్ కాంపెయినర్‌గా జనాకర్షణ పొందుతున్నారు. అంటే మోదీకి ప్రత్యామ్నాయంగా ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలోని కొందరు యోగిని ముందుకు తెస్తున్నారన్నమాట! అది మోదీకి గిట్టని విషయం. పైగా మహా కుంభమేళా నిర్వహణ యోగి పాపులారిటీ పెంచింది. రామాలయం ప్రారంభించిన తానుగాక యోగిహిందూ హృదయాలను గెలుచుకోవటం, ఈ నేపథ్యంలో బిజెపి అధ్యక్షునిగా యోగి పేరును ఆర్‌ఎస్‌ఎస్ ముందుకు తేవటం మోదీ–షా ద్వయానికి ఇబ్బందికరంగా తయారైంది.

2024 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ లోక్‌సభలో కనీస మెజారిటీ సైతం కోల్పోయిన పర్యవసానంగా కాషాయ పర్యావరణ వ్యవస్థపై ఆర్‌ఎస్‌ఎస్ పట్టు పెరిగినట్లు కనిపిస్తున్నది. వివేకవంతుడైన మోదీ ఇది గ్రహించకపోలేదు. అందుకే కావచ్చు కొద్దికాలంగా మోహన్ భాగవత్‌పై బహిరంగంగా ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే భాగవత్ కరిగిపోతారా? మోదీకి లొంగుబాటు ప్రదర్శించవద్దని ఆర్‌ఎస్‌ఎస్‌లోని ముఖ్యులు కొందరు ఆయనపై ఒత్తిడి తెస్తున్నారట! మోదీకి బద్ధ విరోధి అయిన సంజయ్‌జోషి (ఒకప్పటి బిజెపి ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి) కూడా నాగపూర్‌లో నరేంద్రమోదీని కలుసుకోబోతున్నారని, వీరిరువురి మధ్య భాగవత్ మధ్యవర్తిత్వం వహించారని చెప్పబడుతున్నది. అనుభవజ్ఞుడైన సంజయ్ జోషీ పునరాగమనాన్ని భాగవత్ కోరుతున్నారట. గతాన్ని మరిచిపోయి అందుకు మోదీ అంగీకరించినట్లు చెప్పబడుతున్నది. బెంగళూరులో ఆదివారం ముగిసిన ఆర్‌ఎస్‌ఎస్ మూడురోజుల ప్రతినిధి సభ సభ్యులు బిజెపి అధ్యక్షుని ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్రపై స్పష్టత లేకుండా స్వరాష్ట్రాలకు తిరిగి వెళ్లారు. భాగవత్–మోదీ మధ్య ఏకాభిప్రాయం కుదిరితే ఏప్రిల్ 18న బెంగళూరులో జరిగే బిజెపి జాతీయ సమితి సమావేశంలో అధ్యక్షుని పేరు ప్రకటించే అవకాశం ఉంది. దీంతోపాటు 2025 విజయదశమి రోజు నుండి 2026 జనవరి వరకు నిర్వహించే ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వత్సర ఉత్సవాలను మోదీతో భాగవత్ చర్చిస్తారు. ఎన్ని అభిప్రాయ భేదాలు తలెత్తినా ఆర్‌ఎస్‌ఎస్–బిజెపిలది బొడ్డుతాడు బంధం అని మరిచిపోరాదు.

# విఫలమైన మోదీ మానస పుత్రిక 'మేక్ ఇన్ ఇండియా'



నిత్యా చక్రవర్తి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జుమ్లాల సూపర్ సేల్స్ మెన్‌గా పేరొందారు. 2014లో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం జన్‌ధన్ ఖాతాల ద్వారా ప్రతి ఒక్కరికీ రూ. 15 లక్షల వేస్తామని మొదలుపెట్టి, ఏటా యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన ప్రచార పటాటోపం ఘోరంగా విఫలమైంది. గత కొద్ది సంవత్సరాలలో బిజెపి ఎన్నికల యంత్రాంగం గానీ అధికారిక సంస్థలు గానీ ప్రధాన మంత్రి చేసిన ఈ రెండు వాగ్దానాల గురించి ప్రస్తావించటం లేదు. కానీ, ఆయన కేంద్రంలో అధికారం చేపట్టిన వెంటనే అత్యంత ప్రాచుర్యం పొందిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రకటించారు. తరువాత మేక్ ఇన్ ఇండియాలో భాగంగా 2021లో 23 బిలియన్ల డాలర్లు ప్రొడక్టివిటీ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ–ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక) పథకం ప్రారంభించారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం అమలుతో 2025 నాటికి దేశ జిడిపిలో తయారీ రంగం వాటా 25 శాతానికి పెరగడంతో భారతదేశం ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా మారుతుందని మోదీ ప్రకటించారు.

ఇప్పుడు 2025 వచ్చేసింది. ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రకటన లేకుండానే మేక్ ఇన్ ఇండియా కోసం ఉద్దేశించిన 23 బిలియన్ డాలర్ల పిఎల్ఐ పథకాన్ని రహస్యంగా రద్దు చేసింది. ఈ పథకం 14 పైలట్ రంగాలకు దాటి విస్తరించదు. అలాగే ఉత్పత్తి గడువులు పొడిగించబోరు.ఇందులో ప్రభుత్వ వైఫల్యం చాలా భారీ స్థాయిలో ఉంది. మేక్ ఇన్ ఇండియా, దానికి సంబంధిత పిఎల్ఐ పథకాల విధానాలను రూపొందించడంలో ప్రధాన మంత్రి కార్యాలయం అందించిన నాయకత్వం కంపెనీలను ప్రేరేపించడంలో, నియంత్రణలను, అధికార యంత్రాంగ ఆటంకాలను తొలగించడంలో ఘోరంగా విఫలమైంది.

> **చైనా నుండి అమెరికా, ఇతర విదేశీ పెట్టుబడులను కొంతవరకు భారతదేశానికి రప్పించడం పిఎల్ఐ పథకం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేకపోగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించినట్లుగా 2025 నాటికి 25 శాతం వాటాకు చేరుకోవలసిన తయారీ రంగం వాటా ప్రస్తుతం 14.3 శాతానికి మాత్రమే చేరుకుంది. పిఎల్ఐ పథకం ప్రారంభించిన సమయంలో జిడిపిలో తయారీ రంగం వాటా 15.4 శాతం ఉండటం గమనార్హం. కాబట్టి నరేంద్ర మోదీ నాయకత్వంలో, పిఎల్ఐ పథకం అమలులోకి వచ్చిన గత నాలుగు సంవత్సరాల తరువాత తయారీరంగం వాటా పెరగడానికి బదులు తగ్గింది. ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం, భారతదేశ జిడిపిలో తయారీ రంగం వాటా కేవలం 13 శాతం మాత్రమే ఉంది. – ఇది చైనా 26 శాతం, వియత్నాం 24 శాతం కంటే చాలా తక్కువ. గ్లోబల్ టైమ్స్ విశ్లేషణ పేర్కొన్నట్లుగా, ఈ గణాంకాలు లోతైన వ్యవస్థాగత లోపాలను ప్రతిబింబిస్తున్నాయి.**

చైనా నుండి అమెరికా, ఇతర విదేశీ పెట్టుబడులను కొంతవరకు భారతదేశానికి రప్పించడం పిఎల్ఐ పథకం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేకపోగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించినట్లుగా 2025 నాటికి 25 శాతం వాటాకు చేరుకోవలసిన తయారీ రంగం వాటా ప్రస్తుతం 14.3 శాతానికి మాత్రమే చేరుకుంది. పిఎల్ఐ పథకం ప్రారంభించిన సమయంలో జిడిపిలో తయారీ రంగం వాటా 15.4 శాతం ఉండటం గమనార్హం. కాబట్టి నరేంద్ర మోదీ నాయకత్వంలో, పిఎల్ఐ పథకం అమలులోకి వచ్చిన గత నాలుగు సంవత్సరాల తరువాత తయారీ రంగం వాటా పెరగడానికి బదులు తగ్గింది.

గత శుక్రవారం రాయిటర్స్ వార్తా సంస్థ భారతీయ పరిశ్రమకు భయంకరమైన వార్తను వెలువరించింది. ఇది విదేశీ పెట్టుబడిదారులు, పోటీదారులు, ముఖ్యంగా చైనా నుండి తక్షణ ప్రతిస్పందనలకు దారితీసింది. అయినప్పటికీ పిఎల్ఐ పథకం గడువు ముగిసినా బుధవారం వరకు ప్రభుత్వం దానిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే భారతీయ పరిశ్రమ వర్గాలు దాని ప్రభావాలను అంచనా వేస్తున్నాయి. పిఎల్ఐ పథకంలో పాల్గొన్న అనేక మంది తమ కార్యక్రమాలను పునఃసమీక్షించడం ప్రారంభించారు.

రాయిటర్స్ ప్రకారం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనేక

## రహస్యంగా ముగించిన పిఎల్ఐ కథ

సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించడంలో విఫలమయ్యాయి. అయితే తయారీ లక్ష్యాలను చేరుకున్న ఇతర సంస్థలకు భారతదేశ సబ్సిడీలను విడుదల చేయడంలో జాప్యం చేస్తోందని ప్రభుత్వ పత్రాలు వెల్లడిస్తున్నాయి. ఈ కార్యక్రమంపై వాణిజ్య మంత్రిత్వ శాఖ సంకలన పత్రంలో చేసిన విశ్లేషణ ప్రకారం, అక్టోబర్ 2024 నాటికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థలు 151.93 బిలియన్ల డాలర్ల విలువైన వస్తువులను ఉత్పత్తి చేశాయి. ఇది మోదీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో 37 శాతం మాత్రమే. భారతదేశం కేవలం 1.73 బిలియన్ల డాలర్ల ప్రోత్సాహకాలను మాత్రమే విడుదల చేసింది. ఇది కేటాయించిన నిధుల్లో 8 శాతం కంటే తక్కువ అని పత్రం పేర్కొంది.

రెడ్ (నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం), అధికార యంత్రాంగం హెచ్చరికలు పిఎల్ఐ పథకం ప్రభావాన్ని అడ్డుకున్నాయని భారతీయ వాణిజ్య నిపుణులు భావిస్తున్నారు. ప్రత్యామ్నాయంగా, భారతదేశం కొన్ని రంగాలకు పెట్టుబడులను పాక్షికంగా తిరిగి చెల్లించడం ద్వారా సహకారం ఇవ్వడాన్ని పరిశీలిస్తోంది. ఇలా చేయడం ద్వారా ఆ సంస్థలు ఉత్పత్తి, అమ్మకాల కోసం ఎదురు చూస్తూ ఉండాల్సిన అవసరం లేకుండానే ఖర్చులను వేగంగా తిరిగి పొందే అవకాశం కల్పిస్తుంది. భారతీయ వస్తువులపై ప్రతీకార సుంకాలను విధిస్తామన్న ట్రంప్ బెదిరింపు నీడలో న్యూఢిల్లీలో భారత్, అమెరికాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చల నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకోబడింది. ప్రపంచవ్యాప్తంగా నూతన వాణిజ్య యుద్ధ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని పిఎల్ఐ పథకం స్థానంలో ప్రత్యామ్నాయ ప్రణాళికను తీసుకురావాలి.

పిఎల్ఐ పథకం దేశ తయారీరంగాన్ని పునరుద్ధరించడానికి భారతదేశానికి బహుశా చివరి అవకాశం అని ప్రముఖ విదేశీ వాణిజ్య నిపుణుడు బిశ్వజిత్ ధార్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి మెగా పథకమే విఫలమైతే, వేరే ఏ పథకమైనా విజయవంతమవుతుందని మనం ఎలా ఆశించగలమని ఆయన ప్రశ్నించారు. తయారీ రంగాన్ని పునరుద్ధరించడానికి ప్రోత్సాహకాల కార్యక్రమం బహుశా భారతదేశానికి మిగలిన చివరి అవకాశం అని ఆయన ఉద్దేశ్యం.

ఆసక్తికరంగా, 23 బిలియన్ల డాలర్ల పిఎల్ఐ పథకం గడువు ముగిసినట్లు రాయిటర్స్ కథనం వెలువడిన రోజునే స్పందించిన మొదటి దేశం చైనా. ఆ దేశంలోని ఆంగ్ల దినపత్రిక గ్లోబల్ టైమ్స్‌లో ఒక విశ్లేషణ ద్వారా అది తన స్పందనను వ్యక్తం చేసింది. పిఎల్ఐ పథకం వైఫల్యానికి గల కారణాలపై ఒక విశ్లేషణలో, గ్లోబల్ టైమ్స్ ఇలా రాసింది: ''చైనా తయారీరంగ ఆధిపత్యాన్ని సవాలు చేయటం లక్ష్యంగా భారతదేశం ఫ్లాగ్ షిప్ కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా' కింద 23 బిలియన్ డాలర్ల ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని ప్రారంభించిన నాలుగు సంవత్సరాల తరువాత అది సంస్థాగత జడత్వానికి ఒక హెచ్చరిక, ఉదాహరణగా మారింది. రాయిటర్స్ శుక్రవారం వెల్లడించినట్లుగా, ఒకప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్యక్రమం దారి తప్పింది.''

ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం, భారతదేశ జిడిపిలో తయారీ రంగం వాటా కేవలం 13 శాతం మాత్రమే ఉంది. ఇది చైనా 26 శాతం, వియత్నాం 24 శాతం కంటే చాలా తక్కువ. గ్లోబల్ టైమ్స్ విశ్లేషణ పేర్కొన్నట్లుగా, ఈ గణాంకాలు లోతైన వ్యవస్థాగత లోపాలను ప్రతిబింబిస్తున్నాయి.

గ్లోబల్ టైమ్స్ విశ్లేషణ ఇలా పేర్కొంది: ''భారతదేశ వాస్తవికతలకు అనుగుణంగా ఉండే వ్యవస్థాగత సంస్కరణలలోనే ముందుకు వెళ్ళే మార్గం ఉంది. తయారీ శక్తుల సరసన చేరడానికి, భారతదేశం తన వలసపాలన వారసత్వపు సంకెళ్లను విడిపించుకోవాలి, ప్రభుత్వ నిర్మాణాలను క్రమబద్ధీకరించాలి. స్థానిక సాధికారతను ప్రోత్సహించాలి. విద్యా సమానత్వం ద్వారా పారిశ్రామిక శ్రామికశక్తిని పెంపొందించాలి. ఇది పిఎల్ఐ పథకం 'ఆర్థిక తాత్కాలిక ఉపశమనం' విధానాన్ని దాటుకొని, ప్రభుత్వ యంత్రాంగం, ఆధునిక పరిశ్రమ డిమాండ్ల మధ్య సమగ్ర సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడం అవసరం.''

గ్లోబల్ టైమ్స్ అనేది చైనా కమ్యూనిస్ట్ పార్టీ నడుపుతున్న పీపుల్స్ డైలీ గ్రూప్‌కు చెందిన ఆంగ్ల దినపత్రిక. కాబట్టి దాని అభిప్రాయాలు చైనా ప్రభుత్వ అభిప్రాయాలను ప్రతిబింబిస్తాయి. సమయం చాలా ముఖ్యం. అక్టోబర్ 22న రష్యా నగరమైన కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ల మధ్య చర్చల తరువాత, భారతదేశం–చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి. అమెరికా పాత్రికేయుడు లెక్స్ ఫ్రిడ్‌మన్‌కు భారత ప్రధాన మంత్రి ఇచ్చిన ఇంటర్వ్యూలో చైనాతో సంఘర్షణ కాకుండా పోటీ, సహకారంపై భారతదేశం దృష్టి సారించిందని తెలిపారు. భారతదేశం చైనాతో సమస్యలను స్నేహపూర్వక విధానంతో పరిష్కరించుకుంటుందనే సంకేతం అందులో ఉంది. ఆర్థిక సహకారం వాటిలో ఒకటి.

మోదీ ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే భారతదేశంలో చైనా పెట్టుబడుల ద్వారా భారతీయ పరిశ్రమకు ఉన్న అవకాశాలను ప్రస్తావించిం ది. చైనా దిగుమతులు కొనసాగుతున్నప్పటికీ పెట్టుబడులపై ఆంక్ష లు ఉన్నాయి. ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా తయారీ రంగంలో పెరిగిన ఎఫ్‌డిఐ ప్రవాహాన్ని పొందడానికి, ప్రస్తుత అడ్డంకులను తొలగించి చైనా పెట్టుబడులను స్వాగతించే అవకాశం ఉన్నట్లు సంకేతాలు ఉన్నాయి.భారతీయ తయారీదారులు దానిపై ఆసక్తిగా ఉన్నారు. సాధ్యం కాని ఆర్భాటం చేసే వాగ్దానాలకు బదులుగా ప్రధానమంత్రి ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక సూత్రాలపై ఆధారపడిన స్థిరమైన తయారీ కార్యక్రమాన్ని ఎంచుకోవలసిన సమయం ఇది.

(ఐపిఎ సర్వీస్)

# మహిళా సాధికారత దిశగా అడుగులు



ఎస్.బాబు, అధ్యక్షులు
టిజిఎస్ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్

భారతీయతలోనే అర్ధనారీశ్వరతత్వం ఇమిడి ఉంది. అంటే స్త్రీ, పురుషులు సమానం అని. కానీ క్రీస్తు పూర్వం 2 నుండి 1వ శతాబ్దం వరకు సింధు నాగరికత పరిఢవిల్లింది.ఈ కాలంలో పేరొందిన రాజవంశం శాతవాహనుల సామ్రా జ్యం. ఈ సమాజంలోనే మాతృస్వామ్య వ్యవస్థ ఉంది. తల్లిపేరే తమ సంతానాని కి ఉండేది. అందుకే శాతకర్ణి చక్రవర్తి తల్లిపేరుతో కలిపి గౌతమీపుత్ర శాతకర్ణి అని, పులుమావి మహారాజును వాసిష్టీపుత్ర పులుమావి అని పిలువబడేవారు.

స్త్రీ ఆధిపత్య సమాజాన్ని మాతృస్వామ్య వ్యవస్థ అని అంటారు. స్త్రీలు సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా అధికారం కలిగి ఉంటారు. ఈ మాతృస్వామ్య వ్యవస్థ భారతదేశంలో ఈశాన్య రాష్ట్రాలతో పాటు కేరళలో ఉండేది. మేఘాలయ రాష్ట్రంలో ఖాసీ తెగలో మాతృస్వామ్య వ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థలో మహిళలదే అధికారం. చర, స్థిర ఆస్తులు కూడా వారివే. అదే వారసత్వం పిల్లలకి వస్తోంది. ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను నా మాటే శాసనం అంటూ మహిళలే శాసించేవారు. తల్లి ఇంటి పేరు పిల్లలకి వస్తుంది. కుటుంబంలో సంపాదించేది కూడా మహిళే. వ్యవసాయం, వ్యాపారం అన్నీ వారి కనుసన్నల్లోనే జరుగుతాయి. అలా మాతృస్వామ్య వ్యవస్థలో మహిళలు ఓ వెలుగు వెలిగారు. ఇది ఏకస్వా మ్య వ్యవస్థ కావడంతో కనుమరుగైం ది. ఇంతటి మహోజ్జ్వలంగా వెలిగిన మహిళను పితృస్వామ్య వ్యవస్థ అణగదొక్కింది. వారిని మెచ్చుకోలుగా మాతృదేవోభవ అన్నారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా అని అన్నా రు. తరువాత మహిళను కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, శయనేషు రంభా, రూపేచ లక్ష్మి, సత్కర్మ యుక్తాం కులధర్మపత్ని అంటూ వారిని వంటగదికే పరిమితం చేశారు. స్త్రీకి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నట్లుగా యజ్ఞ యాగాది క్రతువుల్లో ధర్మపత్నీ సమేతస్య అంటూ ఆర్ష ధర్మ చట్రంలో బిగించారు. ఆనాటినుండి నేటివరకు మహిళలు పూర్వ వైభవం కోసం సివంగిలా పోరాటం చేస్తున్నా రు.



12వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్యాన్ని ఏలిన రుద్రమ దేవి, ఢిల్లీని పరిపాలించిన రజియా సుల్తానా మహిళల శక్తేమిటో చూపించారు. స్వాతంత్ర్యోద్యమంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి, దుర్గాబాయి దేశ్ ముఖ్, విజయలక్ష్మి పండిట్, సరోజినీ నాయుడు లాంటివారు ధైర్యాన్ని ప్రదర్శించారు. సావిత్రీబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఖ్యాతి గడించారు. 1962లో గుండమ్మకథ సినిమా కోసం గీత రచయిత పింగళి వారు 'లేచింది, నిద్ర లేచింది మహిళా లోకం, దద్దరిల్లింది పురుష ప్రపంచం' అంటూ మహిళలలో ఒక ఊపు తీసుకువచ్చారు. పితృస్వామ్య వ్యవస్థలో పురుషుల కంటే మేమేం తక్కువ కాదు అంటూ సామాజిక సంకెళ్ళను తెంచుకుని మహిళలు ముందుకొస్తున్నారు.

కన్యాశుల్కం ఇచ్చే స్థాయి నుండి వరకట్నం పుచ్చుకునే స్థాయికి పురుషపుంగవులు చేరారు. 1961లో వరకట్న నిషేధ చట్టం వచ్చినా పురుషాధిక్య సమాజంలో మగువ కొంటుంటే మగాడు ఒంగోలు గిత్తలా కట్నాల కోసం కాలు దువ్వుతూ తగ్గేదేలే అంటూ రంకెలేస్తున్నాడు. ఇచ్చేదేలే అంటూ భవతులు భీష్మించు కు కూర్చుంటే మగాడి పరిస్థితి ముదురు బెండకాయే. లింగనిష్పత్తిలో స్త్రీ పురుషులిరువురూ దాదాపు సమానంగా ఉన్నారు. ప్రపంచంలో అత్యధికంగా 55శాతంతో మహిళలు హాంకాంగ్‌లో ఉన్నా రు. తరువాత అధిక మహిళలు కల దేశం రష్యా. 144 కోట్ల భారతదేశ జనాభాలో 70 కోట్ల మంది మహిళలే (48.4%) అంటే అతిశయోక్తి కాదు.

తెలంగాణ రాష్ట్రంలో 1,78,00,000 మంది (49.6%) మహిళలున్నారు. 2021లో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (NHS) ప్రకారం 1000 మంది పురుషులకు 1020 మంది స్త్రీలున్నారు. కేరళ రాష్ట్రంలో 1000మంది పురుషులకు 1084 మంది స్త్రీలున్నారు.

మహిళలను ఓటు బ్యాంకుగా చేసుకోవాలని రాజకీయ పార్టీలు, నాయకులు మహిళలకు అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ వాగ్దానాలతో విజృంభిస్తున్నారు. మన దేశ ప్రధానమంత్రి ''బేటీ బచావ్ బేటీ పఢావ్'' అనే పథకాన్ని రచించారు. ''లక్ పతి దీదీ'' పథకంతో 2 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తామంటున్నారు ప్రధాని. మరి మిగిలిన 68 కోట్ల మంది మహిళలను భిక్షాధికారులను చేస్తారా? మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ రాష్ట్రంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ దేశంలో ఉన్న మహిళలు వారి ప్రేమాభిమానాలను తన అకౌంట్లో వేయడం వలన ప్రపంచంలో అత్యంత ధనికుల జాబితాలో తానే నెం.1 అని చెప్పుకుంటూ కుటుంబ కథాచిత్రాల్లో లాగా మంచి సెంటిమెంట్‌ను పండించారు. ఆ సెంటిమెంట్‌కు ఆస్కార్ అవార్డు కూడా ఇవ్వచ్చేమో. 70 కోట్ల మంది మహిళలు ఆయన్ను ప్రపంచ కుబేరుణ్ణి చేస్తే, ఆయనేమో 2 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తామనడం ఆయన ఔదార్యం ఎంత గొప్పదో తెలుస్తోంది. భారతీ య న్యాయసంహిత చట్టం మహిళలకు అన్యాయం జరిగితే 45 రోజుల్లో కేసు ముగించేయాలని చట్టం తీసుకొచ్చామని ప్రధానమంత్రి చెప్పుకొచ్చారు. మరి తమిళనాడు రాష్ట్రంలో 13 ఏళ్ళ విద్యార్థినిపై ముగ్గురు గురువులు గ్యాంగ్ రేప్ చేస్తే ఆమె గర్భం దాల్చింది. ఆమెకు భారతీయ న్యాయసంహిత చట్టం ద్వారా జరిగిన న్యాయం ఏమిటి? మహిళా సెంటిమెంట్‌ను అద్భుతంగా పండించిన వారే జవాబు చెప్పాలి. ఓ అమ్మాయిని వంద ముక్కలుగా నరికి ఓ దుర్మార్గుడు ఢిల్లీ అంతా వెదజల్లాడు. సెంటిమెంట్ పండించిన ప్రధానమంత్రి దీనికేం సమాధానం చెప్తారు? ఒకపక్క భ్రూణహత్యలు, మరోపక్క మహిళలపై వరకట్న దాడులు, యాసిడ్ దాడులు, అత్యాచారాలు జరుగుతుంటే తమ అన్నను అపర కుబేరుడిని చేసిన మహిళ దీన, హీన పరిస్థితి ప్రధానికి పట్టదా? కర్ణాటకలో ఇజ్రాయిల్ మహిళా టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఢిల్లీలో బ్రిటిష్ మహిళపై అత్యాచారం జరిగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళ, దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి మహిళ, దేశ ప్రధానమంత్రి మరియు దేశ హోంమంత్రి అదే ఢిల్లీలో నివాసం ఉంటారు. అయినా సరే అత్యాచారాలు, గ్యాంగ్ రేపులు, యాసిడ్ దాడులు జరుగుతూనే ఉన్నాయి. భారతీయ న్యాయ సంహిత చట్టం ఇక్కడ పని చేయడం లేదెందుకు?

ఇదిలా ఉంటే, మన తెలంగాణ ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. ప్రధానమంత్రి మహిళలను లక్షాధికారులను చేస్తే, తెలంగాణ ముఖ్యమంత్రి మహిళలను కోటీశ్వరులను చేస్తారట. ఇందులో ఎవరు మహా నటులు అనేది పాఠకులకే వదిలేస్తున్నాను. ముఖ్యమంత్రి ఇంకాస్త ముందుకు వెళ్ళి రైసు మిల్లులు, వడ్లు నిలవ చేసే గోడౌన్లు, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు, వెయ్యి ఆర్టీసి బస్సులకు మహిళలను యజమానులుగా చేస్తారట. ఈ విషయం స్వాగతించాల్సిందే. నాకైతే మాతృస్వామ్య వ్యవస్థ ఇప్పుడే వచ్చినట్లనిపిస్తోంది. తెలంగాణ మహిళలకు పండగే పండగ.

# రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రగతిపథం



బండి సుధాకర్ గౌడ్,
టిపిసిసి అధికార ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వ పగ్గాలు చేపట్టి, పార్టీని విజయ పథం వైపు నడిపించి, మళ్లీ వారే రథసారథిగా రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అనడంలో అతిశయోక్తి లేదు. ఆనాడు ఒకవైపు అధికార బిఆర్ ఎస్ పార్టీ నిర్బంధం, మరోవైపు పార్టీలోని అంతర్గత విభేదాల వ్యవహారం.. వీటన్నింటినీ సమయస్ఫూర్తితో ఎదుర్కొన్నది రేవంతే. దశాబ్దకాలంగా అధికారానికి దూరంగా కకావికలై ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణు ల్ని ఒక్క తాటిమీదకు తెచ్చింది రేవంతే. అధికారమే ధ్యేయం గా తన వ్యూహాలకు పదునుపెట్టి, తెలంగాణ నలుమూలలా పర్యటించి, భారీ బహిరంగ సభలు పెట్టి ఎన్నికల కదన రంగానికి కార్యకర్తలను సమాయత్త పరిచి, అధికారాన్ని చేజిక్కించుకున్న గొప్ప నాయకుడు రేవంతే. అవునన్నా, కాదన్నా ఇది అందరూ అంగీకరించాల్సిన వాస్తవం.

ఆనాటి యుపిఎ ప్రభుత్వం సోనియాగాంధీ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పింది. కానీ, ఆనాడు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది? పదేండ్ల తమ పాలనాకాలంలో దాదాపు 7 లక్షల కోట్లకు పైగా రుణాలు చేసి, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిం ది. తెలంగాణను కుటుంబ పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా తయారుచేసింది. బిఆర్ఎస్ కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు వారిని ఘోరంగా ఓడించి, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే పట్టంగడితే, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు రేవంత్ రెడ్డి. బిఆర్ఎస్ పాలనలో అన్నిరంగాల్లో విధ్వంసమైన తెలంగాణను ఒక్కొక్కటిగా బాగుచేయడానికి పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రోజుకు 18 గంటలు అహర్నిశలూ శ్రమి స్తూ ముందుకు సాగుతున్నారు. వివిధ రంగాల నిపుణులు, మేధావులు, సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తూ, అనేక సంస్కరణలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారు.

తెలంగాణ సంపద అంతా బిఆర్ఎస్ దొరల గడీల్లోనే బందీ అయింది. ఖజానాను ఖాళీ చేసిన దొర లు, తమ అధికారం పోయిందన్న బాధలో ఇవాళ ఫ్యూడల్ భావజాలంతోనే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు కుర్చీ దిగిపోయేనాటికి ఆనాటి ప్రభుత్వంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు 60 వేల కోట్లు బిల్లులు



చెల్లించకుండా పెండింగులో పెట్టారు. వీటన్నింటినీ దశలవారీగా చెల్లించడానికి కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టారు ఆనాటి ప్రభుత్వ పెద్దలు. 16 నెలల కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వం 1 లక్షా 18 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, అందులో దాదాపు 88 వేల కోట్లకు పైగా బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల వాటా, వడ్డీ చెల్లించడానికే సరిపోయింది. అదేవిధం గా 10 వేల కోట్లకు పైగా కార్పొరేషన్ల అప్పులకు, మిగతా వాటిలో 20వేల కోట్లు రుణమాఫీకి, 10 వేల కోట్లు రైతు భరోసాకు ఖర్చుపెట్టగా, రాష్ట్రానికి వస్తున్న రెవెన్యూను ప్రభుత్వ నిర్వహణకు, ఉద్యోగుల జీత భత్యాలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అతి కష్టంమీద సర్దుతూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల వాగ్దానాలను, 419 హామీల ను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇందులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటికే 6వేల కోట్ల రూపాయలు ఆర్టీసీ సంస్థకు చెల్లించడం జరిగింది. 50 లక్షల మంది గృహిణులకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతున్నది. అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వల్ల మరో 48 లక్షల కుటుంబాల వారు లబ్ధిపొందుతున్నారు. ఇటీవలే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని మొదలు పెడుతున్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పట్టాలెక్కుతున్నది. విద్యా సమస్యలపై దృష్టి సారించిన రేవంత్ సర్కార్ హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలను పెంచింది. పైలట్ ప్రాజెక్టుగా కొన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నది. నిరుద్యోగుల కొరకు స్కిల్ యూనివర్సిటీ తోపాటు, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు... ఇవన్నీ కూడా రేవంత్ మార్క్ నిర్ణయాలేనని చెప్పవచ్చు.

అభివృద్ధి ఫలాల పంపిణీలో జరిగే అవకతవకలన్నింటికీ నిర్దిష్టమైన గణాంకాలు లేకపోవడమే ప్రధాన కారణంగా భావించిన కాంగ్రెస్ జాతీయనేత రాహుల్ గాంధీ సామాజిక గణాంకాల ఆవశ్యకతను గుర్తించారు. రాహు ల్ గాంధీ గారు ఈ దేశ ప్రజలకిచ్చిన వాగ్దానాల్లో భాగంగా తెలంగాణలో కులగణన చేయించి, బిసి కులాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయించిన ఘనత కూడా రేవంత్ సర్కారుదే.

ఇదే సమయంలో బిసినని చెప్పుకొనే ప్రధానమంత్రి మోదీ సైతం బిసిల జనగణన జరపడానికి ముందుకు రాకపోవడాన్ని చూస్తే బిసి వర్గాలను బిజెపి చిన్నచూపు చూస్తున్నట్లుగానే భావించవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాలకు 42శాతం రిజర్వేషన్ అమ లు చేయాలని అసెంబ్లీ ద్వారా పంపించిన తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభల్లో ఒప్పించి, అమలు చేయించ క తప్పని పరిస్థితిని బిజెపి అగ్రనాయకత్వానికి కల్పించిన రేవంత్ రెడ్డి చతురత రాజకీయ పరిశీలకుల్ని సైతం ఆశ్చర్య పరుస్తున్నదనడంలో సందేహం లేదు.

# సింగరేణి మాజీ కార్మికుల మొర ఆలకించరూ..?

లేఖ

పెరిగిన కొత్త పెన్షన్ సెటిల్మెంట్ లిస్టు గోదావరిఖని సిఎం.పి.ఎఫ్ అధికారులు విడుదల చేసిన డబ్బులు మాత్రం మాజీ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వెయ్యలేదు. విషయాలు తెలుసుకోవడంకోసం వారు పని చేసిన గనులు, డిపార్టుమెంటుల దగ్గరకు వెళితే అధికారులు సరిగా సమాధానం చెప్పడం లేదని తమను పట్టించుకోవడం లేదని, మాజీ కార్మికులు ఆవేదనతో ఉన్నారు. 1 జులై 2021 నుంచి ఆగస్టు 2023 మధ్య 11వ వేతన ఒప్పందం పరిధిలో రిటైర్ అయిన కార్మికులు దాదాపు 4 వేలకు పైగా ఉన్నా రు. ఇందులో కొంతమంది వారి పెన్షన్ సంబంధించిన అన్ని కాగితాలను గోదావరిఖని సిఎం పిఎఫ్ కార్యాలయ నిబంధనల మేరకు అన్ని డాక్యుమెంట్లను, అలాగే మాజీ కార్మికుడు అతని భార్య కలిసి దిగిన ఫోటోలను వారు పనిచేసిన చోట అప్పగించారు. సంబంధిత అధికారులు వాటిని గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయానికి పంపించి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. గోదావరిఖని సిఎంపిఎఫ్ ఆఫీస్ వారే సెటిల్మెంట్ చేస్తారని చూస్తున్నారు. అసలు సెటిల్మెంట్ ఆలస్యానికి కారణం తెలియటంలేదు, సెటిల్మెంట్ చేయవలసిన బాధ్యత వారిదే అనే విషయాన్ని అధికారులు మర్చిపోతున్నారు, తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే గోదావరిఖని పరిధిలో 11వ వేతన ఒప్పందానికి సంబంధించి 1629 మంది రిటైర్మెంట్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్ సెటిల్మెంట్ చేశారు. పెరిగిన కొత్త పెన్షన్, వాటి బకాయిల డబ్బులు ఇంతవరకు రిటైర్మెంట్ కార్మికుల బ్యాంకు ఖాతాలో ఎందుకు జమ చేయలేదు? ఏప్రిల్ నెలలో వాటిని రిటైర్మెంట్ కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని మాజీ కార్మికులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. సెటిల్మెంట్ అయిన వారి లిస్టు లో ఉన్న పేర్లను గని, డిపార్టమెంట్ల నోటీస్ బోర్డ్ ల వద్ద అంటించాలి. ఆ విధంగానైనా రిటైర్మెంట్ కార్మికులు తెలుసుకునే అవకాశం ఉంటుంది.. ఆర్థిక బాధల నుంచి ఉపశమనం కల్పించి మాజీ కార్మికులు, వారి కుటుంబాలు సంతోషంగా ఉండటానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సార్ చొరవ తీసుకోవాలని కోరుతున్నారు పదవ వేజ్ బోర్డ్ కు ముందు రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన కొంతమందికి పాత పెన్షన్ పేమెంట్ ఆర్డర్ లలో భార్య పుట్టిన తేదీకి, ఆధార్ కార్డ్‌లలో ఉన్న పుట్టిన తేదీకి పొంతన కుదురుట లేదు. అలాగే పాత పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలో ఒక నంబర్, రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లో ఒక నంబర్ ఉండటం వలన విశ్రాంత కార్మికులు అయోమయ స్థితిలో ఉన్నారు. వచ్చే నవంబర్ మాసంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్‌లో ఏ నంబర్ పొందుపర్చాలో తెలియుట లేదని తల పట్టుకొని కూర్చున్నారు. తప్పులు తడకలతో కూడిన రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ వలన దురదృష్టవశాత్తు మాజీ కార్మికుడు మరణిస్తే అతని భార్యకు రావలసిన ఫ్యామిలి పెన్షన్ పొందుటకు నానా అవస్థలు పడే అవకాశం ఉంది. కావున మాజీ కార్మికులకు రావలసిన కొత్త పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లలో పొరబాట్లు సరిదిద్ది త్వరగా ఇవ్వాలని విన్నవించుకుంటున్నారు.

ఆళవందార్ వేణు మాధవ్



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## 7న బిహార్‌లో రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ :** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఏప్రిల్ 7న బిహార్‌లో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటన సందర్భంగా ఆయన పట్నాలో జరగనున్న 'సంవిధాన్ సురక్షా సమ్మేళన్'లో పాల్గొననున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ నాయకుడు కన్హయ్య కుమార్ చేపట్టిన 'నౌకరీ దో యాత్ర'లో పాల్గొననున్నట్టు తెలిసింది. కాగా రాహుల్‌గాంధీ గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో బిహార్‌కు చెందిన కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. గురువారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇతర ముఖ్య నాయకుల సమక్షంలో బిహార్‌కు చెందిన డిసిసి అధ్యక్షుల సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో పార్టీని జిల్లాల స్థాయిలో బలోపేతం చేయడంపై చర్చ జరిగిందని బిహార్ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఇటీవల జనవరి 18న, ఫిబ్రవరి 5న రాహుల్‌గాంధీ బిహార్‌లో పర్యటించి బిజెపిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.



## జాతీయ మహాసభలకు ప్రకాశ్‌రాజ్, విజయ్ సేతుపతిలకు ఆహ్వానం

**న్యూఢిల్లీ :** తమిళనాడు రాష్ట్రం మధురైలో ఏప్రిల్ 2 నుంచి 6వ తేదీల మధ్య జరగబోయే సిపిఐ(ఎం) జాతీయ మహాసభలకు సినీరంగానికి చెందిన పలువురుని ఆ పార్టీ ఆహ్వానించింది. మహాసభకు సమాంతరంగా జరిగే సెమినార్‌లు, కార్యక్రమాలలో ప్రముఖ నటులు ప్రకాశ్‌రాజ్, విజయ్‌సేతుపతి, దర్శకుడు సముద్రఖని, రాజమురుగన్, శశికుమార్, వెట్రిమారన్, టి.ఎస్.జ్ఞానవేల్, మరి సెల్వరాజ్‌లు హాజరుకానున్నారు.మహాసభల సందర్భంగా జరిగే సాంస్కృతిక ప్రదర్శనల్లో కేరళ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ కళాకారులు హాజరవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. ఏప్రిల్ 6న ఎర్ర జెండాల ప్రదర్శనతో మహాసభ ముగియనుంది.

## చైనాపై విశ్వాసం ఉంచండి

### ప్రపంచ వ్యాపార దిగ్గజాలతో జీ జిన్‌పింగ్



**బీజింగ్ :** చైనా వ్యాపార అవకాశాలపై విదేశీ పెట్టుబడిదారులను విశ్వాసం ఉంచాలని ప్రపంచ ప్రధాన వ్యాపారాల అధినేతలను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కోరారు. ''చైనా ఎల్లప్పుడూ విదేశీ పెట్టుబడిదారులకు ఆదర్శవంతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందే పెట్టుబడి గమ్యస్థానంగా ఉంది. ఉండబోతుంది''అని టయోటా ఛైర్మన్ అకియో టొయోడా, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్ లీ జేయోంగ్, పెట్టుబడి సంస్థ బ్లాక్‌స్టోన్ సిఇఒ స్టీఫెన్ అలెన్ ష్వార్ట్‌మాన్ వంటి ఎగ్జిక్యూటివ్‌లతో ఆయన అన్నారు. బీజింగ్‌లో అంతర్జాతీయ ప్రముఖ వ్యాపార దిగ్గజాలతో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ శుక్రవారం సమావేశమయ్యారు. ప్రపంచంలోని పలు దేశాలకు ఉత్పత్తులను పంపే ప్రధాన ఎగుమతిదేశం చైనా . అంతే కాకుండా 1.4 బిలియన్ల జనాభాతో దేశీయ మార్కెట్ కలిగిన దేశం. అయితే, స్థిరాస్తి రంగంలో భారీగా నిర్మాణాలు జరగడం వల్ల లక్షల కోట్ల డాలర్ల మూలధనం చిక్కుకుపోయింది. అదే సమయంలోఅమెరికా సుంకాల యుద్ధం ప్రారంభించింది. విదేశీ పెట్టుబడిదారులు 'తెరిచే తలుపు మరింత విస్తృతంగా తెరుచుకుంటుంది.విదేశీ పెట్టుబడులను ఉపయోగించే విధానం మారలేదు, మారబోదు'' అనే విశ్వాసం కలిగి ఉండాలని జీ జిన్‌పింగ్ అన్నారు. చైనాలో భారీ పెట్టుబడి, వినియోగ సామర్థ్యం ఉందని అన్నారు. చైనా గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సుమారు 5 శాతం ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.పాత కార్లు , ఉపకరణాలకు బదులు కొత్త వాటి కోసం మార్పిడి చేసుకునే వినియోగదారులకు 300 బిలియన్ యువాన్లు (41.3 బిలియన్ల డాలర్లు) రాయితీలు ఇచ్చి, 20 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు ఉద్దీపనం కల్పించేందుకు అప్పు ద్వారా అధిక డబ్బును సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపింది. అయితే, అప్పులలో ఎక్కువ భాగం గృహ మార్కెట్‌కు, రుణభారంతో కూరుకుపోయిన స్థానిక ప్రభుత్వాలకు సహకారం ఇచ్చేందుకు కేటాయిస్తుంది. ట్రంప్ జనవరిలో పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి చైనా నుండి దిగుమతులపై సుంకాలను రెండుసార్లు పెంచారు, వాటిని 20శాతం వరకు పెంచారు. అమెరికా వస్తువులపై సుంకాలను విధించడం ద్వారా చైనా ప్రతిస్పందించింది. జీ జిన్ పింగ్ తన ప్రసంగంలో సుంకాల గురించి నేరుగా ప్రస్తావించలేదు. అయితే స్థిరమైన వాణిజ్య నిబంధనల ప్రాముఖ్యతను వివరిస్తూ 'ఇతరుల దీపాలను ఆర్పడం ద్వారా మీ సొంత దీపాలు ప్రకాశవంతం కావు. ఇతరుల మార్గాలను అడ్డుకోవడం చివరికి మీ సొంత మార్గాలకు ఆటంకాలు ఎదురవుతాయి' అని అన్నారు. 'చైనాతో ప్రయాణించటమంటే అవకాశాలతో ప్రయాణం చేయడం. చైనాను విశ్వసించడం అంటే రేపటిని విశ్వసించడం. చైనాలో పెట్టుబడి పెట్టడం అంటే భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడం' అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో సౌదీ అరామ్‌కో అధ్యక్షుడు అమిన్ హెచ్. నాజర్, చైనా – బ్రిటన్ బిజినెస్ కౌన్సిల్ ఛైర్ షెరార్డ్ లూయిస్ కౌపర్‌కోల్స్, బిఎండబ్ల్యు సిఇఒ ఒలివర్ జిప్సే, హెడ్జ్ ఫండ్ బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ రే డాలియో ఉన్నారు.

## భావ ప్రకటనా హక్కును గౌరవించాల్సిందే

### వాక్ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం
### దానిని రక్షించడం
### కోర్టుల విధి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** ఓ వ్యక్తి అభిప్రాయాలను ఎక్కువ మంది వ్యతిరేకించినా సరే.. ఆ వ్యక్తి భావ ప్రకటనా హక్కును తప్పనిసరిగా గౌరవించాల్సిందే అని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి వివాదాస్పద వీడియో పోస్ట్‌కు సంబంధించిన కేసుపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. వాక్ స్వాతంత్ర్యం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగమని, దాన్ని రక్షించడం కోర్టుల విధి అని స్పష్టంచేసింది. గుజరాత్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి గతేడాది డిసెంబరులో తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. 46 సెకన్ల నిడివి ఉన్నా వీడియోలో ఇమ్రాన్ ఓ పెళ్లి వేడుక మధ్యలో నడిచివస్తుండగా ఆయనపై పూలవర్షం కురిసింది. బ్యాక్ గ్రౌండ్ ఓ పద్యం వినిపించింది. అయితే, ఆ పద్యంలోని పదాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, మత విశ్వాసాలు, సామరస్యాన్ని, జాతి ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలోనే ఆయనపై కేసు నమోదైంది.ఈ కేసును కొట్టివేయాలని కాంగ్రెస్ ఎంపి గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం.. గుజరాత్ పోలీసుల తీరుపై అసహనం వ్యక్తంచేసింది. ఎలాంటి నేరం లేకపోయినా.. అత్యుత్సాహం ప్రదర్శించారని వ్యాఖ్యానించింది. ఈసందర్భంగా వాక్ స్వాతంత్ర్యంపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కవిత్వం, నాటకం, సినిమాలు, వ్యంగ్యం, కళలు, సాహిత్యం వంటివి మనుషుల జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తాయి. ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ లేనప్పుడు.. ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో.. విభిన్న అభిప్రాయాలను.. ప్రతివాదనలతో ఎదుర్కోవాలే తప్ప అణచివేతతో కాదు. ఒకవేళ ఆ వ్యాఖ్యలపై ఆంక్షలు విధించాల్సివస్తే.. అవి సహేతుకంగా ఉండాలే గానీ.. ఊహాజనితంగా కాదు. ఓ వ్యక్తి అభిప్రాయాలను ఎక్కువమంది వ్యతిరేకించినా సరే.. ఆ వ్యక్తి భావ ప్రకటనా హక్కును తప్పనిసరిగా గౌరవించాల్సిందే. ప్రజల ప్రాథమిక హక్కును కాపాడటం న్యాయస్థానాల విధి అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కాం గ్రెస్ ఎంపిపై నమోదైన కేసును సుప్రీంకోర్టు కొట్టేసింది.

## వెయ్యి మందికి అరుదైన వ్యాధి

### అరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్



**న్యూఢిల్లీ :** అరుదైన వ్యాధులతో బాధపడుతున్న దాదాపు 1,000 మంది రోగులు ఎక్సలెన్స్ సెంటర్లలో నమోదు చేసుకున్నారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ శుక్రవారం లోక్‌సభకు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో అరుదైన వ్యాధుల చికిత్స కోసం రూ.118.82 కోట్లు, 202526 సంవత్సరానికి రూ.299.59 కోట్లు కేటాయించినట్లు ఆయన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఆరోగ్యం రాష్ట్రానికి సంబంధించిన అంశం కాబట్టి, ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని, అయితే, భారతదేశంలో అరుదైన వ్యాధుల వల్ల ఎదురయ్యే సవాళ్లను తగ్గించడానికి, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అరుదైన వ్యాధుల జాతీయ విధానం (ఎన్‌పిఆర్‌డి), 2021ను రూపొందించింది అని జాదవ్ అన్నారు.
ఈ విధానం ప్రకారం, గౌచర్స్, పాంపే, ఫ్యాబ్రీ వ్యాధులు వంటి లైసోసోమల్ నిల్వ రుగ్మతలతో సహా 63 రుగ్మతలను అరుదైన వ్యాధులుగా వర్గీకరించారని ఆయన పేర్కొన్నారు. ఎన్‌పిఆర్‌డి కింద గుర్తించబడిన 13 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా రోగికి రూ. 50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని జాదవ్ తెలిపారు. ఎన్‌పిఆర్‌డి కింద నిధుల కేటాయింపు జరుగుతుందని, అరుదైన వ్యాధులకు జాతీయ నిధి లేదని ఆయన స్పష్టం చేశారు. అరుదైన వ్యాధుల నిర్ధారణ, నివారణ, చికిత్స కోసం 13 ప్రముఖ ప్రభుత్వ తృతీయ ఆసుపత్రులను ఎక్సలెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తించామని మంత్రి చెప్పారు.

## రాజ్యసభ నుంచి ప్రతిపక్షాలు వాకౌట్



**న్యూఢిల్లీ :** రాజ్యసభ శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. సమాజ్‌వాది పార్టీ నాయకుడు రాంజీ లాల్ సుమన్‌ను సభలో మాట్లాడటానికి అనుమతించకపోవడంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. రాజ్‌పుత్ రాజు రాణా సంగపై సుమన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆగ్రాలోని కర్ణిసేన ఆయన నివాసంపై దాడి చేసిన విషయం తెలిసిందే. సుమన్ మాట్లాడటానికి లేచి నిలబడగానే సభలో గందరగోళం నెలకొంది. జీరో అవర్ సమయంలో సభ వాయిదా పడింది. ఈ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రశ్నోత్తరాల సమయం కోసం సభ తిరిగి సమావేశమైన కొద్దిసేపటికే, సుమన్ మళ్ళీ లేచి నిలబడి, తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, డిఎంకె తిరుచ్చి శివ, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుడు సంజయ్ సింగ్, అనేక మంది ఇతర ప్రతిపక్ష సభ్యులు నిలబడి, సభ్యుడికి సంఘీభావం తెలుపుతూ అతనికి మాట్లాడటానికి అనుమతించాలని చైర్మన్‌ను కోరారు. అయినా సుమన్‌కు మళ్ళీ మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోవడంతో, ప్రతిపక్ష పార్టీలు సభ నుండి వాకౌట్ చేశాయి. ఆ తర్వాత సభ ప్రశ్నోత్తరాల సమయాన్ని తిరిగి ప్రారంభించింది. ఇటీవల రాజ్యసభలో మాట్లాడుతూ సుమన్ సంగను 'దేశద్రోహి' అని అభివర్ణించారు. దీనికి నిరసనగా కర్ణి సేన కార్యకర్తలు బుధవారం ఆగ్రాలోని ఎంపి సుమన్ నివాసాన్ని ధ్వంసం చేశారు.



## అమరుల త్యాగాలవల్లే నేటి స్వేచ్ఛా స్వాతంత్ర్యం

### వయనాడ్ ఎంపి ప్రియాంకాగాంధీ

**వయనాడ్ :** నేడు మనమందరం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం అమరవీరుల త్యాగాల ఫలితమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంకాగాంధీ అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన సైనికుడు 'వీర్ జవాన్' తలచిర జనీష్ జ్ఞాపకార్థం కేరళలోని వయనాడ్ జిల్లా ఎడవాక పంచాయతీలో నిర్మించిన 'స్మృతి మంటపం' ప్రారంభోత్సవంలో ఆమె మాట్లాడారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ప్రియాంకాగాంధీ వయనాడ్‌కు విచ్చేశారు. శుక్రవారం పర్యటనలో భాగంగా స్మృతి కుటుంబ సభ్యుడు అమరవీరుడైతే, ఆ దుఃఖం కుటుంబ సభ్యుల్లో జీవితాంతం ఉంటుందని అన్నారు. అయితే సమాజంలో వారిని ఓదారుస్తుందని, వారి పట్ల ప్రజలు ప్రేమ చూపుతారని అన్నారు. 20 ఏళ్ల వయసులో సైన్యంలో చేరిన తలచిర జనీష్ 2003లో కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో జరిగిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో అమరుడయ్యాడు. 2004లో మరణానంతరం అతనికి సేనా పతకం లభించింది. 22 సంవత్సరాల తర్వాత కూడా, అతని తల్లి కళ్ళ నుంచి కన్నీళ్లు వస్తూనే ఉన్నాయి. ఎందుకంటే ఆమె కోల్పోయిన వాటిని మనం ఎప్పటికీ తిరిగి ఇవ్వలేమన్నారు. 'మహాత్మా గాంధీజీ స్వేచ్ఛ గురించి మాట్లాడేటప్పుడు, ప్రతి భారతీయుడి స్వేచ్ఛ గురించి మాట్లాడారు. బలమైన, శక్తివంతమైన, ప్రభావవంతమైన పంచాయతీ వ్యవస్థ ఆయన కల. అమరవీరుడైన నా తండ్రి రాజీవ్ గాంధీ తన పదవీకాలంలో పంచాయతీ రాజ్ చట్టాన్ని ఆమోదించినప్పుడు నెరవేర్చడానికి ప్రయత్నించిన కల అది' అని ఆమె అన్నారు. ఇక కేరళలో పంచాయతీలు మొత్తం భారతదేశానికి ఒక ఉదాహరణ అని ప్రియాంక పేర్కొన్నారు.వ్యర్థ రహిత పంచాయతీగా ప్రకటించిన ఎడవాక పంచాయతీని ఆమె ప్రశంసించారు. దీనిని 'నేటి యుగంలో అతిపెద్ద విజయం' అని అభివర్ణించారు. మన గొప్ప అమరవీరుల మాదిరిగానే, సమాజానికి వారు చేసిన సేవ ప్రజాస్వామ్యాన్ని, భారతదేశాన్ని బలోపేతం చేస్తుందన్నారు. హరిత కర్మ సేన సభ్యులను కూడా ఆమె అభినందించారు. కాగా, శుక్రవారం ఉదయం ప్రియాంక తలపుఝలోని తవింజల్ గ్రామ పంచాయతీలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. తవింజల్ పంచాయతీకి సహజ సౌందర్యం ఉన్నందున పర్యాటకానికి చాలా అవకాశం ఉందని, చాలా ఆస్తులను కలిగి ఉన్నదన్నారు. మున్సిపాలిటీలో వ్యర్థాల పునర్వినియోగ వ్యవస్థను కూడా ఆమె ప్రశంసించారు. ఎమ్మెల్యేలు ఐసి బాలకృష్ణన్, ఎమ్మెల్యే టి సిద్ధిక్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వడక్కనాడ్‌లో 50 ఎకరాల కట్టునాయిక్క ఉన్నతి కల్చరల్ సెంటర్ ప్రారంభోత్సవం, సుల్తాన్ బతేరిలోని సప్తాలో అట్టోయ్ (అసోసియేషన్ ఆఫ్ టూరిజం ట్రేడ్ ఆర్గనైజేషన్స్ ఇండియా) టూరిజం కన్వెన్షన్ ప్రారంభోత్సవం, ముక్కం, మామో కాలేజ్ మనస్సేరిలో కొత్తగా నిర్మించిన కళాశాల మైదానం ప్రారంభోత్సవాలకు ప్రియాంక హాజరయ్యారు.

## బిలియనీర్ల జాబితాలో 'అంబానీ టాప్'



**న్యూఢిల్లీ :** భారతదేశంలో అత్యంత సంపన్నుల జాబితాలో రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేశ్ అంబానీ నెంబర్‌వన్ స్థానంలో నిలిచారు. ఆయన సంపద నుంచి రూ.లక్ష కోట్ల సంపద కరిగిపోయినప్పటికీ, ప్రపంచ ధనికుల జాబితాలో టాప్ టెన్ స్థానం నుంచి జారిపోయినప్పటికీ, మన దేశంలో ఆయనే మొదటి స్థానంలో కొనసాగుతున్నారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ (హెచ్‌సిఎల్) అధినేత రోష్ని నాడార్ ప్రపంచ మహిళా ధనికులలో ఐదవ స్థానంలో నిలిచారు. ప్రపంచ టాప్ టెన్ సంపన్న మహిళల జాబితాలో చేరిన మొదటి భారతీయ మహిళ రోష్ని కావడం విశేషం. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ – 2025 ప్రకారం భారతదేశంలో కొత్తగా 45 మంది శతకోటీశ్వరులు(బిలియనీర్లు)గా మారారు. మన దేశంలో 2023లో 163 మంది బిలియనీర్లు ఉండగా, ఇప్పుడా సంఖ్య 284కు చేరింది. వారి మొత్తం సంపద విలువ 950 బిలియన్ డాలర్లు. అంటే భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో మూడవ వంతు. ఇందులో 173 మంది సంపద పెరుగుదలను, 109 మంది సంపద తరుగుదలను చవి చూశారు. అమెరికా 870 మందితో అత్యధిక బిలియనీర్లకు నివాసంగా ఉంది. ఇందులో ఈ ఏడాది కొత్తగా 96 మంది చేరారు. ఆ తరువాత రెండవ స్థానంలో చైనా 823 మంది బిలియనీర్లను కలిగి ఉంది. వరుసగా రెండవ ఏడాది 129 మంది బిలియనీర్లతో న్యూయార్క్ నగరం ప్రపంచ బిలియనీర్ల రాజధానిగా కొనసాగుతోంది. భారతదేశంలో 90 మందితో ముంబాయి బిలియనీర్ల రాజధానిగా ఉంది. అయితే గతంలో ఆసియాలో మొదటి స్థానంలో ఉన్న ఈ నగరం, ఇప్పుడు షాంఘైకు ఆ స్థానాన్ని కోల్పోయింది. ఆ నగరంలో 92 మంది బిలియనీర్లు ఉన్నారు. తరువాతి స్థానంలో 91 మందితో బీజింగ్ నిలిచింది. లండన్‌లో ఏడుగురు, బీజింగ్‌లో ఎనిమిది మంది కంటే ఎక్కువగా ముంబాయిలో కొత్తగా 11 మంది బిలియనీర్ల జాబితాలో చేరారు. సంపద పెరుగుదల విషయంలో 130 మంది భారతీయులు వృద్ధిని చూడగా, చైనాలో 285 మంది, అమెరికాలో 544 మంది సంపద పెరిగింది. భారతీయ బిలియనీర్ల సంపద ఏటా పది శాతం చొప్పున పెరుగుతుండగా, చైనాలో 9 శాతం, అమెరికాలో 27శాతం పెరుగుతోంది. అంబానీ 91.8 బిలియన్ డాలర్లతో దేశంలోనే అత్యంత ధనికుడిగా నిలిచారు. తరువాతి స్థానంలో గౌతమ్ అదానీ రూ.53.5 బిలియన్ డాలర్ల సంపద కలిగి ఉన్నారు. ప్రపంచ ధనికుల జాబితాలో ఆయన 27వ స్థానంలో ఉన్నారు. తన సంపదలో 100 బిలియన్ల డాలర్లు కరిగిపోయినప్పటికీ అమెరికాకు చెందిన ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే ధనికుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

**చైనా కంటే మనవాళ్ళ సగటు సంపదే ఎక్కువ**

భారతీయ ధనికుల సగటు సంపద రూ.34,514 కోట్లుగా ఉంది. ఇది చైనా కంటే ఎక్కువ. ఆ దేశంలో సగటు సంపద రూ.29,027 కోట్లు. చిన్న వయసులో బిలియనీర్లుగా మారిన వారిలో రేజర్ పేకు చెందిన శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్‌లు ఉన్నారు. వారిరువురికి 34 ఏళ్ళు. వారిద్దరికి రూ.8,643 కోట్లు చొప్పున ఆస్తులు ఉన్నాయి.

## ఎస్‌యువి బోల్తా పడి ముగ్గురు నేపాలీలు మృతి



**బల్రాంపూర్ (యుపి) :** వారణాసికి వెళ్తున్న ఎస్‌యువి సైక్లిస్ట్‌ను తప్పించుకునే ప్రయత్నంలో ఇక్కడ బోల్తా పడటంతో ముగ్గురు నేపాల్ పౌరులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు శుక్రవారం తెలిపారు. గాయపడిన నలుగురిని చికిత్స కోసం బహ్రైచ్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. నేపాల్‌లోని డాంగ్ జిల్లా నుండి డ్రైవర్‌తో సహా 10 మందితో కూడిన వాహనం వారణాసికి వెళుతుండగా గురువారం సాయంత్రం జార్వా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని తులసిపూర్ సర్కిల్ ఆఫీసర్ (సిఓ) బ్రిజ్ నందన్ రాయ్ తెలిపారు.'నాగై బస్తైదిహ్ గ్రామం సమీపంలో సైక్లిస్ట్‌ను తప్పించే ప్రయత్నంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. వాహనం బోల్తా పడింది, ఫలితంగా ప్రవీర్ ఖత్రి (70) అనే వ్యక్తి వెంటనే మరణించాడు' అని అధికారి తెలిపారు. మరో ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ యువరాజ్ (38), ధన్బలి (80) మరణించగా, మిగిలిన నలుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారి తెలిపారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపి దర్యాప్తు ప్రారంభించారు.

## జైలు నుంచి రైతు నాయకులు విడుదల



**చండీగఢ్ :** కేంద్ర ప్రతినిధి బృందంతో సమావేశం అనంతరం పోలీసులు అరెస్టు చేసిన రైతు నాయకులు సర్వాన్ సింగ్ పంధేర్, అభిమన్యు కోహార్, కాకా సింగ్ కోత్రా శుక్రవారం విడుదలయ్యారు. కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకుడు పాంధేర్ ముక్త్‌సర్ జైలు నుండి విడుదల కాగా, కోహార్, కోత్రా, మరికొందరు రైతు నాయకులు పాటియాలా కేంద్ర జైలు నుండి విడుదలయ్యారు. కాగా, శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల నుండి నిరసన తెలుపుతున్న రైతులపై పంజాబ్ పోలీసులు తీసుకున్న చర్యను పంధేర్ ఒక వీడియో సందేశంలో ఖండించారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)పై చట్టపరమైన హామీ సహా పలు డిమాండ్లు అమలు చేయాలని ఏడాది పాడి శంభు, ఖనౌరి సరిహద్దు వద్ద ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈనెల 19న చండీగఢ్‌లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సమావేశమై తిరిగి వస్తుండగా అనేక మంది రైతు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎంఎస్‌పి హామీ సహా పలు ముఖ్యమైన డిమాండ్లపై రైతులు కేంద్రమంత్రితో చర్చించి అనంతరం తిరిగి వస్తుండగా, మొహాలి వద్ద భారీగా బారికేడ్లను మోహరించి కొంత మంది రైతు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, శంభు, ఖానౌరి సరిహద్దు పాయింట్ల వద్ద పోలీసులు రైతులను ఖాళీ చేయించి, తాత్కాలిక నిర్మాణాలను కూల్చివేశారు. దీంతో శంభు–అంబాల, సంగ్రూర్–జింద్ హైవేలలో వాహనాల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉండగా, శుక్రవారం విడుదలైన తర్వాత పాటియాలాలో పంధేర్ విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలోని ఆప్ నాయకులను ఇడి చర్యల నుండి కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చేతులు కలిపిందని పంజాబ్ పోలీసుల రైతులపై చర్యను బట్టి ఇప్పుడు స్పష్టమైందని ఆరోపించారు. రైతుల ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని పంజాబ్ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాష్ట్ర పోలీసులే నిరసనకారులను, బారికేడ్లను తొలగించారని పంధేర్ విమర్శించారు. రహదారులను రైతులు దిగ్బంధించారా లేక హర్యానా పోలీసులు దిగ్బంధించారా అనేది సిఎం మాన్ చెప్పాలని డిమాండ్ చేశారు. బారిగేడ్లను ఎవరు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. తమ డిమాండ్లను సాధించుకునేందుకు శాంతియుతంగా ఢిల్లీకి వెళ్లాలని మాత్రమే అనుకున్నామని, రోడ్లు బ్లాక్ చేసే ఉద్దేశం తమకు ఎప్పుడూ లేదన్నారు. ఖనౌరి, శంభు వద్ద నిరసన స్థలాల నుండి బలవంతంగా తరలించిన తర్వాత రైతులు కోల్పోయిన అన్ని వస్తువులకు పంజాబ్ ప్రభుత్వం పరిహారం చెల్లించాలని పంధేర్ డిమాండ్ చేశారు. సంవత్సర కాలంగా నిరసనలకు నాయకత్వం వహించిన రెండు సంస్థలు – సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర)ష కిసాన్ మజ్దూర్ మోర్చా (కెంఎంఎం) భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను నిర్ణయిస్తాయని చెప్పారు.

## భార్యను ముక్కలుగా నరికేసి...

### సూట్ కేసులో శరీర భాగాలు కుక్కి పరారైన భర్త



**బెంగళూరు :** కర్ణాటకలో ఓ వ్యక్తి తన భార్యను చంపి ఆమె శరీరాన్ని ముక్కలుగా నరికి సూట్ కేసులో కుక్కేశాడు. ఆ తర్వాత భార్య తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఆమె ఆత్మహత్య చేసుకుందని చెప్పాడు. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రకు చెందిన రాకేశ్, గౌరీ సంబేకర్ (32)కు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఆ తర్వాత వారిద్దరూ బెంగళూరులోని దొడ్డ కమ్మనహళ్లిలో కొత్త ఇల్లును కొనుక్కొని అక్కడే నివాసం ఉంటున్నారు. ఇద్దరూ ఒకే ప్రైవేట్ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాకేశ్ తన భార్య గౌరీ సంబేకర్‌ను హత్య చేసి ఆమె డెడ్ బాడీని ముక్కలుగా చేసి సూట్ కేసులో కుక్కాడు. ఆపై ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేయడం వల్ల అసలు విషయం బయటపడింది. దీంతో గౌరీ తల్లిదండ్రులు వెంటనే మహారాష్ట్రలోని పోలీసులకు ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. వారి సమాచారం మేరకు బెంగళూరులోని హులిమావు పోలీసులు రాకేశ్ ఇంటికి వెళ్లి తనిఖీలు చేసి బాత్రూమ్‌లో పెట్టిన సూట్ కేస్‌లో గౌరీ మృతదేహాన్ని గుర్తించారు. అయితే, హత్య అనంతరం నిందితుడు రాకేశ్ పుణెకు పారిపోయాడని పోలీసులు తెలిపారు. అతడిని అక్కడే అదుపులోకి తీసుకున్నామని, బెంగళూరుకు తీసుకొస్తున్నామని వెల్లడించారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై హులిమావు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని స్పష్టం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఐఇడి స్వాధీనం

**బీజాపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సలైట్లు అమర్చిన శక్తివంతమైన ఐఇడిని భద్రతా దళాలు శుక్రవారం స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశాయని పోలీసులు తెలిపారు. 45 కిలోగ్రాముల బరువున్న ఈ పేలుడు పరికరం మినీ ట్రక్కును పేల్చివేయగల శక్తివంతమైనదని, 15 అడుగుల లోతున గుంతను చేయగలదని వారు తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఆధిపత్య ఆపరేషన్ తర్వాత తిరిగి వస్తుండగా చెర్పాల్‌పల్నార్ రోడ్డు కింద అమర్చిన ఐఇడిని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) 222వ బెటాలియన్ బృందం ఉదయం గుర్తించిందని ఒక అధికారి తెలిపారు. ఈ ఐఇడిలో కమాండ్ స్విచ్ మెకానిజం ఉంది, ఇది నక్సలైట్లు సాధారణంగా ఉపయోగించే టెక్నిక్. ఈ ప్రాంతంలో భద్రతా దళాల వాహనాలను లక్ష్యంగా చేసుకోవడానికి దీనిని అమర్చారని పోలీసు అధికారి తెలిపారు, రికవరీతో ఒక పెద్ద విషాదం తప్పిందని అన్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ ద్వారా పేలుడు పరికరాన్ని తటస్థీకరించారని ఆయన అన్నారు. బీజాపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన రాష్ట్ర బస్తర్ ప్రాంతంలోని అంతర్గత ప్రాంతాలలో పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు మావోయిస్టులు తరచుగా అడవిలోని రోడ్డు, మట్టి పట్టాల వెంట ఐఇడిలను అమర్చుతారు. గతంలో చాలా మంది పౌరులు ఇటువంటి ఉచ్చులకు బలయ్యారని పోలీసులు తెలిపారు.

## ఏప్రిల్ మాసం నుండి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. 2024/25 పంట సంవత్సరంలో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500 చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగా సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్ధిదారులు , 13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటిలో 38,224 లబ్ధిదారులు ఉన్నారు. మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్ధిదారులు ఉన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం 100 శాతం సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు చేయడం జరిగింది.

## ఫైనాన్స్ వేధింపులు తాళలేక ఉరేసుకుని యువకుడి మృతి

**ప్రజాపక్షం/ మునుగోడు:** ట్రాక్టర్ ఇఎంఐ విషయంలో ఫైనాన్స్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక వేప చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన అరూరి శి(25) తండ్రి సాయిలు వృత్తి రిత్య ట్రాక్టర్ నడుపుతున్నారు. ఓ ఫైనాన్స్ కంపెనీలో ట్రక్టర్ పై ఫైనాన్స్ తీసుకోగా అట్టి ఫైనాన్స్ కట్టే విషయంలో ఫైనాన్స్ నిర్వాహకులు బాగా వేధింపులకు గురి చెయ్యగా మునస్థాపానికి గుర్రై బుధవారం ఇంట్లో నుంచి వెళ్లి వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృత్యుని తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్సై ఇరుగు రవి తెలిపారు.



## ఎకరాకు రూ. 25 వేల ఇవ్వాలి : సిపిఐ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో రైతులు ఎంతో కష్టపడి పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే రైతులను గుర్తించి ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అంబటి అంజయ్య, నరిగె యాదయ్య, మారోజు నరసింహ చారి, కన్నమైన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, మెట్టు లక్ష్మీ నారాయణ, బలగొని రాజు, ఎర్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేదు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భద్రతా పరంగా రాబోయే రంజాన్ పర్వదినానికి గాని, లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో భువనగిరి డివిజన్‌లో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపీ భువనగిరి కంకణాల రాహుల్ రెడ్డి(ఐపిఎస్) తెలిపారు. భువనగిరి ఏసిపి కంకణాల రాహుల్ రెడ్డి(ఐపిఎస్) ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్ల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కంకణాల రాహుల్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కార్యకలపాలను మానుకుని సమాజంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలని హెచ్చరించారు. రౌడీ షీటర్ల గత రికార్డులను సమీక్షించి, వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు పై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి రూరల్ సిఐ, ఎన్.చంద్రబాబు, భువనగిరి టౌన్ సిఐ కె.సురేష్ కుమార్, భువనగిరి రూరల్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓ వి.సంతోష్ కుమార్, బీబీనగర్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓ ఎం.ప్రభాకర్ రెడ్డి, బొమ్మలరామారం ఎస్‌హెచ్‌ఓ బి.శ్రీశైలం ఎస్ఐపి, భువనగిరి టౌన్ ఎస్సైలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం భువనగిరి డివిజన్‌లో 78 మంది యాక్టీవ్ రౌడీ షీటర్స్‌కి 53 మంది రౌడీ షీటర్లు హాజరయ్యారు.

## క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ఫలితం

కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ పేదల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వాసుప్రతిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డిఎంహెచ్‌వో కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో కోదాడలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలందించడం సంతోషకరమన్నారు. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డిఎంహెచ్‌వో కోటాచలం తెలిపారు. పిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, హస్పటల్ సూపర్‌వైజర్ దశరథ, డిప్యూటి డిఎంహెచ్‌వో జయమనోరి, బసవతార క్యాన్సర్ హస్పటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం భవన నిర్మాణానికి సహకరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా చేనేత సహకార సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార స ంఘం అధ్యక్షులు కడారి భిక్షం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి చేనేత అభయహస్తం, పొదుపు నిధి, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి ఈ పథకాలను అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో సంఘం భవన నిర్మాణానికి సహకరించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలకు వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి, బాలేన మల్లయ్య, నరసింహారావు, అప్పం శ్రీనివాస్, రాపోలు గిరీష్ కుమార్, గండూరి రమేష్, నాగుల శ్రీనివాస్, హరి, యలగందుల సాయినేత, మధు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసాన్ని యువత సద్వినియోగం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి/ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 2025ఏప్రిల్ 5 లోపు ఓబిఎమ్ఎమ్ఎస్ పోర్టల్ ద్వారా తమకు వర్తించే సంబంధిత కార్పొరేషన్ లో ఆన్‌లైన్ దరఖాస్తుత చేసే అర్హత ఉంటుందని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆదాయ ధృవీకరణ ప్రతం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ పూజు ఫోటో వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తును ఓబిఎమ్ఎమ్ఎస్ పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన ధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి లేదా మున్సిపల్ కమిషనర్ కు సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఏవైనా సందేహాలు నివృత్తి కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ను సంప్రదించాలని సూచించారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు

### ఆర్‌డిఓ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చి ఏండ్ల తరబడిగా నివాసం ఉంటున్న పేదలకు 80 గజాల చొప్పున ప్రభుత్వము ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు.పట్టణంలో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ ఆర్‌డిఓ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనులు దొరకక, ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి మాట్లాడుతూ గత మూడేళ్లుగా అన్నేశ్వరమ్మ గుట్ట కబ్జాకు గురవుతున్నప్పటికీ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గుట్టను ఆక్రమిస్తూ కబ్జా చేస్తున్న వారిపైన అధికారులు చర్యలు తిసుకొవాలన్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న పేదలందరికీ అన్నేశ్వరమ్మ గుట్ట ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నివాసం ఉంటున్న పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు ,సన్న బియ్యం, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు విశ్వనాధుల లెనిన్, కెవిఎస్ రెడ్డి వీరయ్య, కోటేష్, సుజాత చింత ధనలక్ష్మి, లక్ష్మి కౌశల్య, సైదమ్మ, అండాలు పద్మ, హైమావతి మాధవి ,విజయకుమారి పాల్గొన్నారు.



## పొట్టకూటి కోసం వలస వచ్చిన మైనర్ బాలికపై అత్యాచారయత్నం

**ప్రజాపక్షం/సూర్యాపేట(ఆత్మకూర్(ఎస్):** పొట్టకూటి కోసం ఒరిస్సా నుండి తన తల్లిదండ్రులతో పాటు ఇటుక బట్టీలో పని చేసేందుకు వచ్చిన మైనర్ బాలికపై బట్టి నిర్వహకుడు అత్యాచారయత్నంకు పాల్పడిన సంఘటన సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్(ఎస్) మండలం పాతసూర్యాపేట గ్రామ సమీపంలో జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తొటి వలస కూలీలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటుకల బట్టీ నిర్వహకుడు వెంకట రమణ గత 14నెలల క్రితం బట్టిలో పని చేసేందుకు ఒరిస్సా నుండి 100 కూలీలను తన ఇటుక బట్టీల తయారి కేంద్రానికి తీసుకవచ్చారు. గత కొంత కాలంగా బట్టీలో పని చేస్తున్న కూలీల ఆడ పిల్లలపై కన్నెసిన ఆయన పలు మార్లు లోబర్చుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపించారు. కార్మికుల నివాసం కోసం బట్టీ సమీపంలో ఏర్పాటు చేసిన రేకుల గదులకు సమీపంలో తాను కూడా ప్రత్యేక గదిని ఏర్పాటు చేసుకోని ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఓ మైనర్ బాలికను ఆ గదిలో తీసుకెళ్లి ఆమెపై ఉన్న దుస్తులను తొలగిస్తూ అత్యాచారయత్నానికి ప్రయత్నించగా ఆమె భయంతో కేకలు వేసింది. దీంతో అతను అక్కడి నుండి పరారయ్యాడు. మరుసటి రోజు గురువారం ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా కూలీలతో బట్టి యజమాని వెంకటరమణ బేరసారాలకు దిగాడు. కానీ తమ బాలికకు జరిగిన అన్యాయంపై ఆమె తల్లిదండ్రులు పోలీసులకు సాయంత్రం ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఫోక్స్, జువైనల్ జస్టిస్, లేబర్ యాక్టు ప్రకారం పలు సెక్షన్ల కింద అతని కేసు నమోదు చేశారు. శుక్రవారం ఆత్మకూర్(ఎస్) ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకోని బాలిక తల్లిదండ్రులు, బాలికలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికను భరోసా సెంటర్‌కు హాజరు పరిచి అక్కడి నుండి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు.

# గర్భిణుల చేతుల్లోనే భావితరాల భవిష్యత్తు

అవగాహన సదస్సులో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** భావితరాల భవిష్యత్తు గర్భిణీస్త్రీల చేతుల్లోనే ఉందని, వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణీస్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహాల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు.మగ, ఆడ వివక్షతను విడనాడాలని,ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్ఘాటించారు.దేవరకొండ ఏఎస్‌పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించేందుకు ప్రయత్నించాలని ,అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుందని,ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలన్నారు.ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి,గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ,స్థానిక పిహెచ్ సి డాక్టర్ రాజేష్, ఎంపిడిఓ పద్మ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రాజునాయక్ తండా సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన పేరెల్లి అంజయ్య మల్లమ్మల కుమారుడు సతీష్ (26) సూర్యాపేట నుండి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న డిసిఎం వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు అవివాహితులు కాగా ఆయనకు ముగ్గురు అక్కలు, సోదదు ఉన్నారు. ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## గ్రామాలలో మౌలిక సదుపాయాలకు కృషి



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం సిమెంట్ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. మండలంలోని నేరడ మధిర గ్రామమైన గొల్లోనిబావి, వట్టిమర్తి గ్రామాలలో రూ. 21లక్షల అంచనాతో నిర్మించతలపెట్టిన రోడ్లకు డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి లక్ష్మి నారాయణ, జడల చినమల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా...



**ప్రజాపక్షం/గుండాల:** ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య, జై బాపు జై భీం జై సంవిధాన్ జిల్లా ఇంచార్జీ బొజ్జ సంధ్య రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను పార్లమెంట సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి వహించగా ఈకార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, ఉపేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బిక్షం, మాజీ ఎంపిపిలు కృష్ణారెడ్డి, వేణుగోపాల్, హరితాదేవి, కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు యాదయ్య పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో సంక్షేమం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి ప్రజా పాలనలో ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఈద్గా, మక్కా మసీద్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల రంజాన్ తోఫా పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన బాలునాయక్ ముస్లీం, మైనార్టీలకు నిత్యావసర సరుకులను పంపిణి చేసి ముస్లీం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లీం సోదర సోదరీమణులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని, రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రతృత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న ఉద్యమక్షాంక్ష నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఆరు వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అందిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ రహాత్‌అలి, వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్‌గౌడ్, హరికృష్ణ, ఈద్గా కమిటి అధ్యక్షులు అజిమొద్దిన్, కార్యదర్శి ఇలియాజ్‌పటేల్, ఉపాధ్యక్షులు ఖదీర్, సబీర్, బాబా, బురానోద్దిన్, ఖాజా, దస్తగిరి, ఇస్మాయిల్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైంది

**ప్రజాపక్షం/సూర్యాపేట:** రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ వింధును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు ఉపవాసం ఉండి ఎంతో దాతృత్వం, దయను ముస్లిం సోదరులు కలిగి ఉంటారని చెప్పారు. పవిత్ర ఖురాన్ మానవాళికి మార్గదర్శకంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, బైరు శైలేందర్, గునగంటి వంశీ, అయూబ్ ఖాన్, ముఫ్తి అస్రార్ నోమిని, రహీం, రహమత్, జహంగీర్, సోహెల్, ఫజ్జు తదితరులు పాల్గొన్నారు.



# దోపిడీ దొంగల బీభత్సం.. పెట్రోల్ బంకుల్లో చోరీ

నగదు అపహరణ, హార్డ్ డిస్క్ మాయం



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లాలో దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. మల్దకల్ మండలం అమరవాయిలో గల ఇండియన్ పెట్రోల్ బంక్, అయిజ మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంకుల్లో చోరీ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మల్దకల్ మండలం అమరవాయి పెట్రోల్ బంకులో మేనేజర్ రూమ్ అద్దాలు పగులగొట్టి సిబ్బందిని బెదిరించి అందులో ఉన్న సుమారు రూ.1.20 లక్షల నగదుతో పాటు హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లారు. అనంతరం అయిజ మండల కేంద్రంలో గల హెచ్‌పి పెట్రోల్ బంకు స్టాఫ్ రూమ్ పై కత్తులు, రాళ్లతో దాడి చేసి కౌంటర్‌లో ఉన్న లక్ష రూపాయాల నగదు, సిసి కెమెరాల హార్డ్ డిస్కును ఎత్తుకెళ్లారు. మరోవైపు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హార్డ్ డిస్క్‌లను ఎత్తుకెళ్లారు. ఈ హటాత్పరిణామంతో తేరుకున్న సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలాలకు చేరుకున్న ఆయా పరిధిలోని పోలీసులు సీసీ ఫుటేజు హార్డ్ డిస్క్ కూడా ఎత్తుకెళ్లి పోవడంతో క్లూస్ టీం ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోని సీసీ ఫుటేజ్ ద్వారా సమాచారాన్ని సేకరించారు. దోపిడి దొంగలు మహీంద్రబొలేరో వాహనంలో వచ్చినట్లు సుమారు ఆరుమంది పైగా ఉన్నట్లు పెట్రోల్ బంక్ సిబ్బంది పేర్కొన్నారు. సిబ్బంది వద్ద ఉన్న క్యాష్ లాక్కొని వారిని రూమ్‌లో బందించి వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా అయిజ పోలీసు స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న పెట్రోల్ బంకు పై దోపిడి రాళ్లతో దాడి చేయడం గమనార్హం. ఈ దోపిడి జిల్లాలో సంచలనంగా మారింది.

## మైనారిటీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**ప్రజా పక్షం/ హాలియా:** మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వారి అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు రెడ్డి అన్నారు. ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని శుక్రవారం హాలియాలో నిర్వహించారు. హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్స్ లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావత్ ఎ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి హాజరై ఈద్‌ఉల్‌ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కులమతాలకతీతంగా సోదర భావంతో కలిగి ఉండాలన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,ఎడవల్లి నరేందర్ రెడ్డి,గౌని రాజా రమేష్, భాస్కర్ నాయక్,వెంపటి శ్రీనివాస్,పిడి రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ దుర్గా రెడ్డి, అనుముల మండల తహసిల్దార్ రఘు మైనార్టీ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్,మహమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో 40డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు



**ప్రజాపక్షం/ఎడపలి:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జనాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వరుసగా మరో మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆందోళన మరింత తీవ్రం అవుతుంది. శుక్రవారం ఎడపల్లి మండలంలో ఉదయం 11గంటల నుంచే ఎండలు ఠారెత్తించాయి. మధ్యాహ్నం 12:30గంటలకు 38డిగ్రీల దాకా నమోదు కావడం జనాల్లో ఆందోళన కల్గిస్తుంది. అంతేగాకుండా మధ్యాహ్నం రెండు గంటల తరువాత ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు చేరుకోవడంతో జనాలు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. ఎండలు దంచి కొట్టడంతో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## పకడ్బందీగా వరి కొనుగోలు ప్రక్రియ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రవి సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై,ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కిరణ్‌కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణ బకాయిల వసూలులో ఉత్తమంగా నిలిచిన వారికి అవార్డు

### సిబ్బందిని అభినందించిన కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్రస్థాయిలో శ్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రస్థాయిలోనే రెండవ స్థానంలో నిలిచి,ఇటీవలి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు,ప్రశంసా పత్రాలు అందుకున్న లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి,అధికారులకు కలెక్టర్ శాలువాతో సన్మానించి ప్రశంసించారు.రాష్ట్రస్థాయిలో జిల్లా తమ స్థానం సంపాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఇటువంటి అవార్డులను మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్,మెప్మాపిడి సుభాష్,మండల సమాఖ్య సభ్యులు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగవంతం

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో సిఎస్ఆర్ నిధుల వినియోగ పనుల పురోగతిపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదికారులనుద్దేశించి మాట్లాడారు . జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రిలో అంగన్వాడి కేంద్రాలలో మౌళిక వసతుల మెరుగు కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం ,మరుగుదొడ్ల నిర్మాణం ప్రహరీ గోడల నిర్మాణం ,మంచినీటి సరఫరా ,సదుపాయాల కల్పన ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన ఆధునాతన పరికరాల కొనుగోలు ఆసుపత్రుల భవనాల మరమ్మత్తులు ,ఫేషంట్ల అదనపు బెడ్ల ఏర్పాటు ,అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి చిన్నారుల కోసం బొమ్మల ఏర్పాటు భవనాలకు పెయింటింగ్ పరిశుభ్రత ,వాతవరణం కల్పించడం తదితర అవసరాల కోసం సిఎస్ఆర్ నిధులు జిల్లాలో కేటాయించినట్లు తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 25 కోట్ల సిఎస్ఆర్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లాలోని పరిశ్రమ యజమానులు సహకరించాలని కోరారు. పరిశ్రమల యాజమాన్యాల సహకారంతో జిల్లాలో 202526సంవత్సరానికి సంబంధించి సిఎస్ ఆర్ నిధుల వినియోగాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు వసతి గృహాలు ,ఆసుపత్రుల అవసరాలను గుర్తించి ముందస్తుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు జిల్లాలోని పరిశ్రమల యజమానులు ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన పోలీసు కమిషనర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఆహ్లాద వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. గురువారం అర్ధరాత్రి నిజామాబాద్ నగరంలోని టౌన్ 1, టౌన్ 2 పరిధిర ప్రాంతాల్లో ముస్లింలు నిర్వహిస్తున్న షామ్ ఈ ఖాదర్ కార్యక్రమాలలో భాగంగా నిజామాబాద్ పోలీసు కమిషనర్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా జమా మసీద్, బర్కత్‌పుర, మాలపల్లి, ఆటోనగర్, శంభునిగుడి, గురుద్వారా తదితర ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఎక్కడ ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు సంబంధించిన పోలీసు సిబ్బంది, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని అరెస్ట్ చేయొద్దని 'సుప్రీం' ఆదేశాలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మోకీల పిఎసిలో ముగిసిన జీవన్‌రెడ్డి విచారణ, మోకిలా పిఎస్‌లో 114 ఎకరాల భూమి కబ్జా చేశాదని కేసు నమోదైన విషయం తెలిసిందే. సుప్రీం కోర్టులో జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు ముఖుల్ రోహిత్గి నిరంజన్ రెడ్డిలు వాదించారు. సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పొందిన జీవన్‌రెడ్డి. జీవన్ రెడ్డిని అరెస్టు చేయవద్దని మోకిలా పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిచినా వెళ్లాలని జీవన్ రెడ్డికి సూచించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత



**ప్రజాపక్షం/ జన్నారం:** కవ్వాల్ టైగర్ రిజర్వ్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారని ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు. రాత్రి 12:30 గంటల సమయంలో ఇందనపల్లి రేంజ్ పరిధిలో ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా వాటిని అటవీ శాఖ అధికారులు గుర్తించి, రేంజ్ కార్యాలయానికి తరలించారని చెప్పారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ మాట్లాడుతూ, అక్రమంగా ఇసుక తరలించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ అవసరాల కోసం ఇసుక అవసరమైతే, ముందుగా రేంజ్ కార్యాలయాన్ని సంప్రదించి చలాన్ కట్టి, నిబంధనల ప్రకారం తీసుకురావాలి అని సూచించారు.

# రూ.5లక్షలతోనే ఇందిరమ్మ ఇండ్లు

### ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ఇండ్లు నిర్మించాలి

### రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** ఇక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రూ.ఐదు లక్షలతోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణాలు చేస్తే ఇబ్బందులు వస్తాయని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించిన ఎండి గౌతమ్ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం నిరుపేదల ఇండ్ల నిర్మాణాలకు ఐదు లక్షల అందజేస్తుందని ఈ డబ్బులలో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు పడకగదుల ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. పిల్లర్లు నిర్మిస్తే అధిక ఖర్చు అవుతుందని గోడలపై స్లాబు వేసుకోవాలని ఈ ఇంటికి ఐదు లక్షలు సరిపోతాయన్నారు. అలాగే మేస్త్రీలు ఇతర పనివారికి పనికి తగిన కూలి మాత్రమే ఇవ్వాలని అధికంగా ఇవ్వరాదని అన్నారు. ఇసుక ఇతర సామాగ్రి అందరు కలిసి కొనుగోలు చేయాలని నిర్మాణ కూలీలను కూడా అందరు కలిసి మాట్లాడుకోవాలని దీని వలన ఖర్చులు తగ్గుతాయని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా పిడి మాణిక్యం తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీఓ విగ్నేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, మల్లేశం, సత్యం గౌడ్ లతోపాటు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

**ప్రజాప్రక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేయబడుతుందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బిఎస్) వర్తిస్తుందన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించినట్లయితే అతని వయస్సు 1860 లోగా ఉండాలన్నారు. అర్హులైన వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

## నకిలీ పత్తి విత్తనాలతో రైతులు మోసపోవద్దు: ఎస్ఐ కిరణ్ కుమార్



**ప్రజాపక్షం/ తాండూర్:** నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని తాండూర్ ఎస్ఐ డి. కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాల్ నగరం గ్రామంలో పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా ప్లకార్డులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు మొలకెత్తక, పంట దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, నిషేధిత విత్తనాలు వాడితే ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్టపరిహారం కూడా రాదని, దీంతో రైతులు భూమి సారాన్ని కూడా కోల్పోతున్నారు అని తెలిపారు. రైతులు విత్తనాలను ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల దుకాణాల నుంచి మాత్రమే కొనుగోలు చేసి, వాటికి సంబంధించిన రసీదులను తీసుకోవాలి అని సూచించారు. పంటల విషయంలో సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవడం వల్ల అధిక దిగుబడి సాధించుకోవచ్చు అని పేర్కొన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలు చట్టవిరుద్ధమని, ఎవరైనా నిషేధిత విత్తనాలను అమ్ముతున్నట్లు లేదా దాచినట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయ అధికారి సుష్మ, మాదారం ఎస్ఐ సౌజన్య, భీమిని ఎస్ఐ విజయకుమార్, ఎఇఒ శంకర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ నెట్‌వర్క్ టవర్ల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజనల్ అటవీ అధికారి సుశాంత్ బొగాడే, బిఎస్ఎన్ఎల్ నిజామాబాద్ సర్కిల్ జనరల్ మేనేజర్ వి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్. జి. జగ్రామ్ లతో కలిసి నెట్‌వర్క్ టవర్ల నిర్మాణాలపై శాఖ అధికారులు, తహసిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాల మంజూరైన 9 టవర్లలో 8 టవర్ల నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేనందున వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది టవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కెరమేరి మండలంలోని పదందోలిలో ఏర్పాటు చేసే టవర్ కు రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని, జిల్లాకు అదనంగా 16 టవర్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ టవర్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు కిరణ్, దత్తు ప్రసాద్, అటవీ రేంజ్ అధికారులు, బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు...



**ప్రజాపక్షం / బాన్సువాడ :** రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని మైలారం, తిమ్మాపూర్, బీర్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న సన్నరకం ధాన్యానికి రైతులకు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, కామన్ గ్రేడ్ 2300 రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, శ్యామల, వైస్ ఛైర్మన్ యామ రాములు, బోయిని శంకర్, శశికాంత్, శ్రీనివాస్, ఆరిఫ్, నాయకులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంటకు చీరలే రక్ష



**ప్రజాపక్షం/ఎడపలి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఏఆర్పీ క్యాంప్, ఒడ్డాపల్లి గ్రామ శివారులోని పచ్చని వరి పంట పొలాలు రంగు రంగుల చీరలతో దర్శనమిస్తున్నాయి. మూడు నెలల క్రితం వేసి ఉన్న వరి పంటలను అడవి జంతువుల నుంచి రక్షణ కల్పించేందుకు చీరలను చుట్టూ కడుతున్నారు. దీంతో దూరం నుంచి చూస్తే ఎవరో కాపలా ఉన్నట్లు అన్పిస్తుంది.జంతువులు ఇది చూసి పారిపోతున్నాయి.

**పంట చేతికందితే చాలు...**

వేసుకున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు పడుతున్న అవస్థలు అంతాఇంతా కాదు. వేసుకున్న పంట చేతికొస్తే చాలా అదే పది వేలు అన్న పరిస్థితి. పంట ఏపుగా పెరిగిన నాటి నుంచి పంటను తీసే వరకు చీరలు చినిగిపోకుండా, కట్టెలు పక్కకు తొలగకుండా రోజు వాటిని గమనిస్తున్నారు. ఏది ఏమైనా పంటలు కాపాడుకోవడానికి వేసిన చీరలు ప్రకృతికి కొత్త అందాన్ని తెచ్చి పెడుతున్నాయి.

**అడవి పందులతో ఇబ్బందులు..**

పంటలను నాశనం చేస్తున్న వాటిలో అడవి పందులు, పశువుల బారి నుంచి కాపాడుకోవడానికి ఇలా చీరలు కడుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. గతంలో బెదురు పెట్టే వారమని తెలిపారు. ఇది కూడా లాభం లేకపోవడంతో పంట చుట్టూ చీరలను వేస్తున్నామన్నారు. వాటిని పంట చేతికొచ్చే వరకు అలాగే ఉంచుతున్నామని అన్నారు. అనంతరం వాటిని జాగ్రత్తగా ఉంచడంతో మరో పంటకు కూడా ఎంతో ఉపయోకరంగా ఉంటున్నాయన్నారు. ఏది ఏమైనా పంటలు కాపాడుకోవడానికి కొన్ని విధానాలలో ఈ విధానం ఎంతగానో లాభం చేకూరుస్తుందని రైతులు తెలిపారు. ఒక్కో చీర రూ. 10 నుంచి రూ. 20 వరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఒకరిని చూసి మరోకరూ రైతులు తమ తమ పంటల చుట్టు వాటిని కడుతూ... చేతికొచ్చిన పంటకు చీరే రక్షలా మారిందంటున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ సేవలు

### హాజరైన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాష్ట్ర చైర్మన్ అజయ్‌మిశ్రా

**ప్రజాపక్షం/రామాయంపేట:** శివ్వంపేట, గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ దాతల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మెన్, రిటైర్డ్ ఐఎఎస్ అజయ్‌మిశ్రా వెల్లడించారు. శుక్రవారం శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామంలో తూప్రాన్ విఎస్‌టి ఇండస్ట్రీస్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా రాష్ట్ర చైర్మెన్ ముఖ్యఅథితిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. జిల్లాలోని వివిద ప్రాంతాల్లో రక్తదాన, వైద్య శిబిరాలాకు మంచి స్థంబన వస్తుందని జిల్లా కార్యవర్గం తెలిపింది. శివ్వంపేట ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో పాటు మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, వైద్య సేవలు అందించారు. ఉచితంగా పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి సుబాష్ చంద్రబోస్, కోశాదికారి డిజి శ్రీనివాసశర్మ, మేనేజ్మెంట్ సభ్యులు దేమె యాదగిరి, మద్దెల సత్యనారాయణ, దామోదర్ రావు, శ్రీనివాస్, రమేష్, సతీష్, లక్ష్మీ కాంతారావు, గ్రామ కార్యదర్శి రమేష్‌తో పాటు శ్రీనివాస్, బాస్కర్‌రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దు చెక్‌పోస్టులో నార్కోటిక్ తనిఖీలు



**ప్రజాపక్షం/జైపూర్:** అంతరాష్ట్ర సరిహద్దుల్లో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు నార్కోటిక్‌డాగ్ సహాయంతో తనిఖీలు ముమ్మరం చేశామని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. రామగుండం పోలీస్‌కమిషనర్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఉత్తర్వుల ప్రకారం, మంచిర్యాల జోన్ అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు రాపనిపల్లిలో గురువారం అర్థరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహారాష్ట్ర వైపు వెళ్లే వాహనాలు, అక్కడి నుంచి చెన్నూరు వైపు ప్రవేశించే వాహనాలను నార్కోటిక్ ఎనాలిసిస్ డాగ్ ద్వారా పరిశీలించారు. గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడానికి నార్కోటిక్ తనిఖీలు, పెట్రోలింగ్, అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఈ తనిఖీలో సిఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్,ఎక్సైజ్ శాఖ అధికారులు, టిఎస్ఎస్‌పి సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేర్లు డిలీట్ అయిన వారికి ఇంకా అందని కార్డులు...

### ప్రజాపాలన రేషన్ జాబితాలో పేర్లు వచ్చినా అందని సరుకులు..

### ఉగాది నుంచి పంపిణీకి అధికారులు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న సన్నబియ్యం పంపిణీకి రంగం సిద్ధమైంది.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.నిర్మల్ జిల్లాల్లోని 412 రేషన్ షాప్ ల ద్వారా 2,08,606 లక్షల రేషన్ కార్డ్ దారులు కాగా జిల్లాల మొత్తం రెండు లక్షల 8866 కార్డు లబ్ధిదారులు ఉన్నారు.ఏఎఫ్ఎస్సీ 12827 మంది,ఎఫ్ ఎస్సీ కాడుదారులు, 1,95,747 మంది ఏఏపి కాటుదారులు 32 మంది ఉన్నారు.జిల్లాలో 39,95,745 కిలోల సన్న బియ్యం అవసరం కానున్నాయి.ఇప్పటికే రేషన్ షాపు లకు సన్నబియ్యం వచ్చేశాయి.వీటిని ఉగాది రోజు నుంచే పంపిణీ చేయనున్నారు.కార్డులో ఉన్న ప్రతీవ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణి జరగనుంది.నిర్మల్ జిల్లా లో గతంలోనూ ఇవే కార్డుల మీద ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేసింది.కానీ...వాటిని జిల్లాలో వీరంతా అర్హులైనా..ఇంతవరకు రేషన్కార్డులు అందలేదు.అయితే దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఏప్రిల్ లో అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.అలాగే,జనవరి 26 సందర్భంగా నిర్వహించిన ఆరుగ్యారెంటీల అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద కొందరు లబ్ధిదారులను అధికారులు రేషన్ జాబితాలో ఎంపిక చేశారు.వీరికి నెలనెలా సరుకులు.వస్తాయనుకున్నా..నేటికి ఎలాంటి సరుకులు అందడం లేదు.ఉగాది నుంచైనా కార్డులు పనిచేస్తాయా?లేదా?అన్న సందిగ్ధంలో లబ్ధిదారులు ఉన్నారు.లబ్బిదారులు పూర్తిస్థాయిలో వినియోగించు కోలేదు.బియ్యం దొడ్డుగా ఉన్న కారణంతో వాటిని హోటళ్లు,వ్యాపారులకు విక్రయించే వారు.ఇవే బియ్యాన్ని సదరు వ్యాపారులు పాలిష్ చేసి సన్న బియ్యంగా లబ్ధిదారులే వినియోగించుకునేలా..పకడ్బందీగా సన్నబియ్యం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది.రేషన్ కార్డులందని,డిలీట్ అయిన వారి కష్టాలు...కొందరు లబ్ధిదారులకు ఇంకా రేషన్ కార్డులు అందలేదు.వీరంతా గతేడాది ప్రజాపాలన,మీసేవా,ప్రజావాణి,ఇటీవల మరోసారి.ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారు.ఇంతకాలం రేషన్ బియ్యాన్ని కొని మహారాష్ట్రకు సారంగాపూర్ మండల స్వర్ణ మీదుగా బైంసా బ్రోకర్ దోడ్డు బియ్యం తరలించే వారు.జిల్లాలోని ప్రతీ గ్రామం,పట్టణాలలో ఇంటింటికి మోపడ్ బండ్లపై తిరుగుతూ రేషన్ బియ్యం సేకరించే వారికి ఇకపై మునపటి స్థాయిలో దందాలు జరగకపోవచ్చు,వీరు అక్కడ వాటిని ప్రాసెస్,పాలిష్ చేసి కేజీ రూ.చొప్పున విక్రయిస్తారు.సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామం మీదుగా మహారాష్ట్రలోని అప్పారావుపేట మీదుగా ఎగుమతి చేస్తున్నారంటే వీరి దందా ఏస్థాయిలో నడిచేది అర్థంచేసుకోవచ్చు.సన్నబియ్యం సరఫరా నేపథ్యంలో వీరి దందా బంద్ అయ్యేనా.?లేక రూట్ మారుస్తారా..?అన్నది ఆసక్తికరంగా మారింది..

**కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారికి నిరాశే..**

కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని,కొత్తగా పెళ్లి చేసుకున్ని,కొత్త రేషన్ కోసం అప్లై చేసుకుని డిలీట్ చేసుకున్న వారికి నిరాశే మిగిలింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన మళ్లీ విచారణ పేరుతో నిలిపివేయడం కొత్త వాటికి సన్న బియ్యం ఇవ్వకపోవడం నిరాశగానే మిగిలింది.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌పి



ప్రజాపక్షం / చందుర్తి : నూతన ఎస్‌పి మహేష్ బి గీతె శుక్రవారం చందుర్తి పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని, పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసులు, సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు తరచు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న నేరాలను వివరిస్తూ ,ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లింగంపేట గ్రామ శివారులోని అమరవీరుల స్థూపాన్ని సందర్శించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ అంజయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను విస్మరించిన సర్కార్

మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : బిఆర్ఎస్ సర్కార్ హయాంలో మాజీ సిఎం కెసిఆర్ ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో 26 కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ కుమార్ తన సొంత ఖర్చుతో పేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ముస్లింలను పూర్తిగా విస్మరించిందని, స్థానిక కాంగ్రెస్ నాయకులు రంజాన్ మాసంలో రంజాన్ తోఫాను సైతం రాజకీయం చేసి, పేద ముస్లింలకు అందకుండ చేస్తున్నారున్నారు. రాష్ట్రంలో ప్రజలంత కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నా రన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, నా యకులువజీర్, లక్ష్మి నారాయణ, మల్లారెడ్డి, మల్లేశం. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యం : జగిత్యాల జిల్లా ఎస్‌పి



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జగిత్యాల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్‌పి జగిత్యాల జిల్లాలోని జిల్లా కేంద్రంలో, కోరుట్ల, మెట్లపల్లి ప్రాంతాల్లో పెట్రో లింగ్ వ్యవస్థను స్వయంగా ఎస్‌పి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలలో భద్రత భావనను పెంపొందించడం జిల్లా పోలీ సుల లక్ష్యమని, రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయా నుకూల చర్యలతో చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చన్నారు. పెట్రో లింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని, దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్ అన్నారు.

## ఆర్మీ నియామక టెస్టుకు ఉచిత శిక్షణ

కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి : ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేం దుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్య ర్థు లకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల ఎంపిక కార్యక్ర మాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీలోకి రిక్రూట్మెంట్ కొరకై 2025—26 సంవత్సరానికి సంబంధిం చిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, శరీర దారుఢ్యంకు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. పలు టెస్ట్‌లలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష, శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతితో కూడా కలిపి ఎన్‌టిపిసి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా యువజన అండ్ క్రీడాధికారి సురేష్, రామగుండం ఎసిపి రమేష్, మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జమాఅత్ ఎఇ స్లామీ హింద్ సభ్యులు, పౌరులు పెద్దపల్లి ఫారాన్ మసీద్ వద్ద వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజపు హక్కులను హననం చేస్తుందని నిరసనకారులు ఆరోపిం చారు. జాంగాన్ జిల్లా అధ్యక్షుడు ఖాలీద్ సయాద్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ చట్ట సవరణ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సవరణలు వక్ఫ్ సంపత్తుల నిర్వహణలో అనవసరమైన ప్రభుత్వ జోక్యానికి దారితీస్తాయ న్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ప్రాథమికంగా ఉన్న మతపరమైన, రాజ్యాంగ బద్ధ మైన హక్కులపై దాడి చేయడమేనని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు శాంతియుత నిరసనలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించబడాలని, ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా అవగాహన పెంచుకుని, నిరసనను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి యూనిట్ అధ్యక్షుడు ఎంఎహెచ్ జావీద్ నేతృత్వం లో జెఐహెచ్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సొసైటీ బ్యాంక్ ఉమ్మడి జిల్లాకే ఆదర్శం

సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపుకృష్ణారెడ్డి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: రైతుల దీర్ఘకాలిక, స్వల్ప రుణాలు అందించడంలో ప్రాథమిక సహకార సంఘం కరీంరగర్ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని ఎల్లారెడ్డిపేట సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సహకారం వారి అండదండలు ఎల్లారెడ్డిపేట ప్రాంత వాసులకు మెండుగా ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు సహకార సంఘం ద్వారానే చేయాలని అందరి తీర్మానం ఉందని గుర్తు చేశారు. నాబార్డ్, డిసిసిబి సహకారంతో ధాన్యం సేకరణ రెండు గోడౌన్‌లు,పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా నిధులు లాభాలతో స్వంతగా సహకార సంఘ భవనం నిర్మించుకున్నామని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగిటి సత్తయ్య డైరక్టర్లు దొమ్మాట నర్సయ్య, ల్యాగల సతీష్ కోనేటి ఎల్లయ్య, వెంకట నర్సింహరెడ్డి, ప్రభాకర్ రావు, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, ఎఎంసి వైస్ గుండాడిరాంరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిశీలన

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా మండలంలోని దరియాపూర్, కేషనపల్లి, హరిపురం గ్రామాల్లో ఎడి శ్రీనివాస్, డిఐ గణపతి శుక్రవారం ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎంత మేర ప్రభుత్వ భూమి ఉందని తెలుసుకున్నారు. ఏమైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైందని తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరంగా చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అటవీ భూములను పరిశీలించారు. పరిశ్రమలకు అనుకూలంగా ఈభూములు ఉంటాయా అనే విషయంపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజబాబు, శ్రీధర్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్లపై చర్యలు

ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో అక్రమ దందా నడుస్తోందని, కొంత మంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు వైద్యులు కలిసి స్కానింగ్‌లో ఆడపిల్ల అని తెలుసుకుని గుట్టు చప్పుడు కాకుండా గర్భంలోనే బిడ్డను మాయం చేస్తున్నారని ఎఐవైఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అరిక ట్టడంలో వైద్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌ను కలిసి ఎఐవైఎఫ్ బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుగేంధర్ మాట్లాడుతూ కరీంనగర్ నగర ంలో రోగుల సంఖ్య తక్కువ ఉండి ఆదాయం లేని కొన్ని నర్సింగ్ హోంలలో , ఫెర్టిలిటీ కేంద్రాల్లో గుట్టు చప్పుడు కాకుండా ఈ అక్రమ దందా కొన్నేళ్లుగా సా గుతుందన్నారు.జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీలు వైద్యశాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు తనిఖీలు చేసి సీజ్ చేయాలన్నారు.డబ్బుల కోసం మధ్య వర్తు లుగా వ్యవహరిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలు లింగ నిర్ధారణ పరీక్షలకు సహ కరిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లా లో అవినీతి స్కానింగ్ సెంటర్ల మోసాలను అరికట్టి వాటిపై చర్యలు తీసు కోవాలని లేని పక్షంలో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర అధ్యక్షుడు చెంచల మురళి, కార్యవర్గ సభ్యులు శ్రావణ్, అఖిల్, రాజు తదితరులున్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు

మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



ప్రజాపక్షం/చిగురుమామిడిః సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పనిచేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధవార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబీ సీజన్‌లో ధాన్యం తూకంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇబ్బందులుంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారం తోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు. రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్, చాడ శ్రీధర్ రెడ్డి, డిసివో ఆఫీస్ సీనియర్ ఇన్స్‌పెక్టర్ డి.వనజ, రైతులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలిస్తున్న ‘శుక్రవారం సభ’

తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలనిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్ప తి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిం దని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గు ముఖం పడుతోం దన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని సాధారణ స్థితికి తెస్తామని పేర్కొన్నారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందన్నారు. రానున్న విద్యా సం వత్సరంలో కొక్కెరకుంట అంగన్‌వాడీ నమోదును పెంచాలని, మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్ధాలను తెలుసుకుని వాటికి దూరంగా ఉండాలని సూచిం చారు. ప్రతి మహిళ కాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకో వా లని, అన్ని ప్రభు త్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కెరకుంట అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్బిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారికే సబితా కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపివో నర్సింగారాణి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఏడు పోలీసు స్టేషన్లు అప్‌గ్రేడ్?

జిల్లాలో కొత్తగా 7గురు సిఐలు

జగిత్యాల పట్టణానికి మరో సిఐ...!



ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి : జగిత్యాల జిల్లాలో 7 పోలీస్ స్టేషన్లను ప్రభు త్వం అప్ గ్రేడ్ చేయనుంది. దీనికోసం పోలీస్ శాఖ గతంలో ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం వాటికీ ఆమోదం తెలిపినట్లు ఏప్రిల్ నెలలో ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేం దుకు గాను పోలీస్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసీ క్రైమ్ రేట్ నియంత్రనకు పోలీస్ శాఖ కసరత్తు ముమ్మరం చేసింది. జనాభా ఆధారంగా ఈ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయనున్నారు. జగిత్యాల జిల్లాలో 7అప్ గ్రేడ్ కు ఆమోదం తెలిపినట్లు సమాచారం. జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, మల్యాల పోలీస్ స్టేషన్లు అప్ గ్రేడ్ కానున్నాయి.దాంతో పాటు కొత్తగా మండలాలుగా ఏర్పటైనా ఎండపల్లి, భీమా రంలో నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాకు కొత్తగా 7గురు సిఐలు, భీమారం, ఎండపల్లిలో ఇద్దరు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కొత్తగా నియామకం కానున్నట్లు సమాచారం. జగిత్యాల టౌన్‌లో ఎస్హెచ్ఓగా సిఐ వ్యవరి స్తుండగా, మరో సిఐని నియామించే అవకాశాలున్నాయి. జగిత్యాల రూరల్ స్టేషన్ అప్ గ్రేడ్ చేసి ఎస్‌హెచ్‌ఓగా సిఐని అదనపు సిబ్బందిని నియమించి రూరల్ సిఐ పరిధిలో సారంగాపూర్, బీర్పూర్ స్టేషన్ల ఉండనున్నాయి. జగిత్యాల జిల్లాలో ఎక్కువ గ్రామాలు కలిగిన అతిపెద్ద పోలీస్ స్టేషన్ రాయికల్ కాగారాయికల్ పోలీస్ స్టేషన్ సైతం అప్ గ్రేడ్ కానుండగా ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా కొత్తగా సిఐ నియామకం, అదనపు సిబ్బంది చేపడుతారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్ల అప్ గ్రేడ్ ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తోంది. అప్ గ్రేడ్ అయ్యే పోలీస్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని నియమించనున్నారు. ఏప్రిల్‌లో అప్ గ్రేడ్ అయ్యే స్టేషన్లను ప్రారంభించి ఎస్‌హెచ్‌ఓలు గా సిఐలు, సిబ్బంది నియామకం చేయను న్నట్లు తెలిసింది. పోలీస్ స్టేషన్లఅప్ గ్రేడ్ ప్రక్రియ బడ్జెట్ తో ముడిపడి ఉన్నందున ప్రభుత్వం తొందరగా నిర్ణయం తీసుకుంటుందా లేదా తెలియాల్సి ఉన్నది.

## పకడ్బందీగా యుడిఐడి కార్డుల ప్రక్రియ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దివ్యాంగులకు జారీ చేయనున్న యుడిఐడి కార్డుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యుడిఐడి కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి మాట్లాడారు. యుడిఐడి కార్డుల జారీలో భాగంగా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలన్నారు.ఇది వరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వాళ్లు యుడిఐడి కార్డుకు దరఖాస్తు చేయాల్సిన అవ సరం లేదన్నారు. వైద్య పరీక్షలకు హాజరు కావాల్సిన అవసరం లేదని తెలి పా రు. సదరం లేకుండా ఉండి కొత్తగా దరఖాస్తు చేసుకునేవ ఆరు మాత్రమే ఆన్ లైన్‌లో, మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వారికి నిర్ధి ష్ట సమయం, తేదీ రోజున వైద్యపరీక్షలు ఉంటాయని తెలిపారు. సర్టిఫికెట్ జారీ కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ నవీన, డిఆర్‌డిఒ శ్రీధర్ పాల్గొన్నారు.

## పార్కులు, ప్రకృతి వనాల పునరుద్ధరణకు చర్యలు

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగర పరిధిలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాల్లో పచ్చదనం పునరుద్ధరణకై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం నగరంలోని ఇందిరమ్మకాలనీ, దుర్గానగర్, గౌతమినగర్‌ల్లోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాలు, మియావాకి ఉద్యనవనాన్ని ఆమె పరిశీలించారు. గ్రీన్ బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకొని నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు, పార్కుల నిర్వహణ పనులు అప్పగించేందుకు త్వరగా అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. నగరంలో నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు ప్రతి రోజు సరఫరా చేసే ప్రయత్నాల్లో భాగంగా భీముని పట్నం, ఎన్‌టిపిసి ప్రాంతంలో జరుగుతున్న ట్రయల్ రన్‌ను పరిశీలించారు. భీమునిపట్నంతోపాటు హెలిపాడ్ ట్యాంక్, న్యూమారెడు పాక, ఎల్కలపల్లి గేట్ ట్యాంక్‌ల పరిధిలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కమిషనర్ వెంట నగరపాలక ఈఈ రామన్, డీఈ షాభాజ్, ఎఈ తేజస్వినిలు ఉన్నారు.

## ఎన్నికల ముందు కోతలు..తర్వాత ఎగవేతలా?

కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, రైతు రుణమాఫీ, ఫసల్ బీమా యోజన అమలు, రైతు భరోసా, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వా గ్దానాలు చేసిందని, ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత ఎగవేతలను నమ్ముకుని కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీ ల్లో కోతలు పెడుతూ రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ దొందూ దొందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, యాదగిరి, కర్ర సంజీవరెడ్డి, బిజెపి కిసా న్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగెశోభ, తదితరులున్నారు.

## వరిధాన్యం కొనుగోలుకు అధికారులు సన్నద్ధం కావాలి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-జిల్లా కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రి యకు సన్నద్ధం కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశిం చారు. శుక్రవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి, ధాన్యం ప్రక్రియకు సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలసి సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 419 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటి సౌకర్యం ఇతర సౌకర్యాలను సమకూర్చుకొని అయా ప్రాంతాల్లో వరికోత జరుగుతున్న క్రమంగా ఏప్రిల్ మొదటి వారం నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నటు, దొడ్డురకం కాకుండ సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తేమశాతం రాగానే వెంటనే గన్ని బ్యాగుల్లో లోడ్ చేసి వివిధ గోదాంలో తరలించేందుకు సరిపడినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాని ట్రాన్స్‌ఫోర్టు కాంట్రాక్టర్లకు తెలిపారు. కేంద్రా ల్లో ఏలాంటి ఇల్లిగల్ యాక్టివిటీస్ జరుగకుండ చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాల్లో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ అధికారులకు తెలిపారు. అకాల వర్షాలకు, రాళ్ల వానాల బారిన పడకుండ కేంద్రాల్లో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం దిగుమతికి సహకరించాలని, ఏలాంటి జాప్యం చేయకుండ చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ జయదేవ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి తనుజ, డిఎం సివిల్ సప్లయ్ ప్రవీణ్, ఆర్‌డిఒ సదానంధం, రాంమూర్తి, చంద్రకళ, ఎసిపిలు మధు, పురషోత్తం. ఎల్‌డిఎం హరిబాబు, మార్కెటింగ్ నాగరాజు, డిఎ రాధిక, వివిధ శాఖ అధికారులు, రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాపక్షం/ రాజన్నసిరిసిల్ల ప్రతినిధి : ఎఐటియుసి జాతీయ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిల్డింగ్స్ వర్కర్స్ యూనియన్ శాఖ శుక్రవారం తలపెట్టిన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, కెవి అనసూర్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో బ్రహ్మోత్సవాలు

* ప్రభుత్వ విప్ లక్ష్మ ణ్ కుమార్



ప్రజాపక్షం/ధర్మపురి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సమష్టి కృషితో విజయవంతం అయ్యిందని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుండి 22 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన బ్రహ్మోత్సవాల విజయా నికి కృషి చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు స్వచ్ఛంద సేవా సంస్థలు మీడియా ప్రతినిధులకు శుక్రవారం టిటిడి కళ్యాణ మం డపంలో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన వారిని అడ్లూరి శా లువాతో సత్కరించి మెమోంటో స్వామివారి ప్రసాదం అందించారు. అనం తరం విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టి, ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. జాతరలో అన్ని శాఖల అధికారులు ఎంతో సమన్వయంతో పని చేశారని కొనియాడారు.ధర్మపురి పుణ్యక్షేత్రాన్ని యాదగిరిగుట్ట తరహాలో నిర్మించేటట్లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కురవీందర్, జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆలయ కమిటీసభ్యులు,ఎఎంసి చైర్‌పర్సన్ పాల్గొన్నారు.

ఫోకస్

# సైన్స్

# త్వరలో సెల్ఫ్ చార్జింగ్ బ్యాటరీలు!









బ్యాటరీల రంగంలో త్వరలో విప్లవాత్మక మార్పులు రానున్నాయా? సరికొత్త అధ్యయనాల ప్రకారం, మార్పు తప్పదని స్పష్టమవుతున్నది. ఫొటో అసిస్టెన్స్, సెల్ఫ్ చార్జింగ్ బ్యాటరీలు త్వరలో రాబోతున్నాయన్న వార్తే ఇందుకు నిదర్శనం. కాంతి, వాతావరణ ఆక్సిజన్‌ను ఉపయోగించి, ఛార్జ్ నిల్వను పెంచే ఫొటోసహాయక, స్వీయఛార్జ్ చేయగల శక్తి ఉన్న ఓ పరికరాన్ని పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఇవి అధునాతన ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌గల బ్యాటరీలుకావడంతో, ఎక్కువ శక్తిని నిల్వ ఉంచుకోగలుగుతాయి. సౌరశక్తి, ఆక్సిజన్ సాయంతో సెల్ఫ్ రీచార్జింగ్ సామర్థ్యాలను అనుసంధానించడమే ఈ పరిశోధన కీలకాంశం. సాధారణ బ్యాటరీలతో పోలిస్తే, ఫొటో అసిస్టెడ్ బ్యాటరీలు భిన్నంగా ఉంటాయి. ఇవి సౌరశక్తి సంగ్రహణను నిల్వచేస్తాయి. ప్రత్యక్ష శక్తిని బ్యాటరీకి అనుకూలంగా మార్పిడి చేసి, దానిని నిల్వ ఉంచగల సాంకేతికతను పరిశోధకులు సాధించారు. అయితే, అసంతపూర్ణ శక్తి నిల్వ, తక్కువ కాంతిపై ఆధారపడడం, పరిమితంగా శక్తి నిలుపుదల వంటి కారణాలతో, వీటికి ప్రస్తుతం బాహ్య చార్జింగ్ కూడా అవసరమవుతుంది. అయితే, భవిష్యత్తులో ఈ సమస్యలు పరిష్కారమవుతాయని వీటిని అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు అంటున్నారు. డ్యుయెల్ చార్జింగ్ మెకానిజంతో ఈ బ్యాటరీలు పని చేస్తాయి. ఫొటో అసిస్టెడ్ చార్జింగ్‌ను సౌరశక్తి ద్వారా జరిగే చార్జింగ్‌గా పేర్కోవచ్చు. రెండవది ఎయిర్ అసిస్టెడ్ చార్జింగ్. అంటే, వాతావరణం నుంచి సంగ్రహించిన ఆక్సిజన్‌ను ఈ బ్యాటరీ ఉపయోగించుకుంటుంది. కేవలం సౌరశక్తిపై ఆధారపడి, చార్జింగ్ చేయగల బ్యాటరీలు ఇప్పటికే మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే, ఆక్సిజన్‌ను కూడా గ్రహించడం ద్వారా డ్యుయెల్ చార్జింగ్ మెకానిజంతో బ్యాటరీ తయారీ మాత్రం ఇదే ప్రథమం. ఎయిర్ కాథోడ్ ఆక్సిజన్ సాయంతో సెల్ఫ్‌చార్జింగ్ సులభతరమవుతుంది. కాంతి శోషణ, శక్తి నిల్వను చార్జి వేరుచేసే పొర పెంచుతుంది. సమర్థమైన చార్జింగ్, మెరుగైన శక్తి నిల్వలను అనుమతిస్తుంది. ఈ పరికరం 0.02 mA/cm డిగ్రీవ వద్ద కాంతి బహిర్గతం వద్ద శక్తి నిల్వను 170 శాతం పెంచుతుంది , 140 సెకన్లలో 0.9V ఓపెన్ సర్క్యూట్ పొటెన్షియల్ (ఒసిపి)కి చేరుకుంటుంది. విద్యుత్ వాహనాలు, ఆఫ్‌గ్రిడ్ విద్యుత్ పరిష్కారాలలో ఈ పునరుత్పాదక ఇంధన నిల్వ విప్లవాత్మక మార్పులు తెస్తుందని అంటున్నారు.

# మన పూర్వీకులవి.. భిన్నజాతులు!



ఆధునిక మానవులు లేదా హోమో సేపియన్లు ఒకే పూర్వీకుల సంతతిగా ఇప్పటి వరకూ భావిస్తూ వస్తున్నారు. వీరంతా ఒకే జాతి నుంచి ఉద్భవించారన్న సిద్ధాంతాన్ని ఇటీవల అధ్యయనం సవాలు చేస్తున్నది. హోమో సేపియన్లు ఒకే జాతికి బదులుగా రెండు విభిన్న జనాభాల మిశ్రమం ద్వారా ఉద్భవించారని ఈ కొత్త సిద్ధాంతం పేర్కొంటున్నది. పురాతన శిలాజాల కంటే 1000 జీనోమ్స్ ప్రాజెక్ట్ నుండి వచ్చిన




డేటాపై ఆధారపడి, జనాభా విభజనలు, పునఃకలయికలను గుర్తించడానికి ఈ పరిశోధన ఆధునిక మానవ డిఎన్‌ఎను విశ్లేషించింది. 1000 జీనోమ్స్ ప్రాజెక్ట్ అనేది ఆఫ్రికా, ఆసియా, యూరప్, అమెరికాలలోని జనాభా నుండి డిఎన్‌ఎను పరిశీలించి, పరీక్షించే ప్రపంచ వ్యాప్త విధానం. ఈ పద్ధతిని అనుసరించి నిర్వహించిన అధ్యయనంలో ఆధునిక మానవులు రెండు వేర్వేరు పూర్వీకుల సమూహాల నుంచి ఉద్భవించి ఉండవచ్చు.



ఇందులో ఒకటి 'మెజారిటీ' సమూహంకాగా, మరొకటి మైనారిటీ సమూహంగా అంచనా వేస్తున్నారు. అంటే, మెజారిటీ సమూహానికి చెందిన వారు 80 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే, మెజారిటీ సమూహం 20 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండవచ్చని ఈ అధ్యయనాన్ని నిర్వహించిన శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఒక సమూహం గణనీయమైన క్షీణతను ఎదుర్కొంటుండగా, మరొకటి లేదా మైనారిటీ సమూహం మెదడు పనితీరు, జ్ఞానానికి సంబంధించిన జన్యువులను అందించి ఉంటుందని అంచనా వేస్తున్నా. మైనారిటీ సమూహం నుండి కొన్ని జన్యువుల ప్రక్షాళన జరగడంతో, మానవాళి అభివృద్ధి పరిచే పరిణామాలు వేగాన్ని పుంజుకున్నాయి. సుమారు 50,000 సంవత్సరాలకు పూర్వం, ఈ జన్యుమార్పిడి జరిగిన నియాండర్తల్–డెనిసోవన్ అంతర్ జనన తీరు సుమారు పది రెట్లు ఎక్కువ పదార్థాన్ని అందించింది. ఆఫ్రికాకు చెందిన మానవుల డిఎన్‌ఎలో ఇది 2 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండడం గమనార్హం. ఈ జనాభా సుమారు 1.5 మిలియన్ సంవత్సరాల క్రితం విడిపోయింది. సుమారు 3,00,000 సంవత్సరాల క్రితం పునరేకీకరణ జరిగింది. తద్వారా ఆధునిక మానవుల జన్యు పునాది ఏర్పడింది.

# విశ్వాంతరాలను అన్వేషిస్తున్న యుక్లిడ్

విశ్వ మూలాలు తెలుసుకునే ప్రయత్నంలో, అన్వేషణను కొనసాగిస్తున్న అంతరిక్ష టెలిస్కోప్ యుక్లిడ్. జ్యామితి (జామెంట్రీ) అభివృద్ధికి కృషి చేసిన పురాతన గ్రీకు గణిత శాస్త్రజ్ఞుడు యుక్లిడ్ పేరును ఈ టెలిస్కోప్‌కు ఖాయం చేశారు. స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 ర్యాకెట్ ద్వారా, 2023 జులై 1న ప్రయోగించిన యుక్లిడ్ టెలిస్కోప్ ఇప్పుడు భూమి వాతావరణానికి సుమారు 1.5 మిలియన్ కిలోమీటర్ల ఎత్తులో, లాగ్రేంజ్ పాయింట్ 2 (ఎల్ 2) వద్ద ఉంది. ఎల్ 2 అనేది అంతరిక్షంలో స్థిరమైన గుత్వాకర్షణ బిందువు. జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కూడా దాదాపు అదే దూరంలో విశ్వాన్ని జల్లెడపడుతున్నది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇఎస్ఎ) చేపట్టిన కాస్మిక్ విజన్ ప్రోగ్రామ్ ద్వారా ప్రయోగించిన యుక్లిడ్ విశ్వాన్ని నియంత్రించే అంశాలతోపాటు, విశ్వానికి మూలాలను, ప్రాథమిక సిద్ధాంతాలను అన్వేషించడమే లక్ష్యంగా పని చేస్తున్నది. ఈ కెలిస్కోప్ పొడవు 4.7 మీటర్లు, వ్యాసం 3.7 మీటర్లు. భూమిపైన ఉన్న అత్యంత శక్తివంతమైన టెలిస్కోప్‌ల కంటే ఇది నాలుగు రెట్లు ఎక్కువ సమర్థవంతమైనది. విశ్వం ఎందుకు వేగవంతమైన రేటుతో విస్తరిస్తున్నదో తెలుసుకోవడానికి యుక్లిడ్ అన్వేషణ ఉపయోగపడుతుంది. కొన్ని బిలియన్ సంవత్సరాలుగా గెలాక్సీలు, విశ్వ నిర్మాణాలు ఎలా అభివృద్ధి చెందాయో గమనించడం, కృష్ణ పదార్థం (బ్లాక్ మేటర్) ఉనికి, వ్యాప్తిని అధ్యయనం చేయడం యుక్లిడ్ లక్ష్యాల్లో ప్రధానమైనవి. ఇది గెలాక్సీల అధిక రిజల్యూషన్ చిత్రాలను సంగ్రహిస్తుంది. గురుత్వాకర్షణ లెన్సింగ్ వల్ల గెలాక్సీ ఆకారాలలో ఏర్పడే చిన్న వక్రీకరణలను గుర్తించడంలో సహాయపడుతుంది. ఇందులోని నియర్ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోమీటర్, ఫొటోమీటర్ (ఎన్ఐఎస్పి) గెలాక్సీలు ఎంత వేగంగా విడిపోతున్నాయో కొలుస్తుంది. కాలక్రమేణ డార్క్ ఎనర్జీ ప్రభావంపై దృష్టి పెడుతుంది. యుక్లిడ్ ఇటీవల విడుదల చేసిన డాటాను అనుసరించి డీప్ ఫీల్డ్ సౌత్ ప్రాంతంలో 26 మిలియన్ గెలాక్సీలు ఉన్నాయి. కొన్ని గెలాక్సీలు 10.5 బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. ఆరు సంవత్సరాలు పని చేసే యుక్లిడ్ తన మిషన్‌లో 1.5 బిలియన్ గెలాక్సీలను, అంటే ఆకాశంలో మూడో వంతును సర్వే చేసే అవకాశం ఉంది. విశ్వ ఉద్భవానికి సంబంధించిన మొదటి డేటాను 2026 అక్టోబర్‌లో విడుదల చేసే అవకాశం ఉంది.



## పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పంజాబ్ రాష్ట్రంలో రైతు సంఘాల పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయరంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సంయుక్త కిసాన్ మోర్చా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంజాబ్‌లో రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికైనా రైతులకు దాకలుపడ్డ హామీలను అమలు చేయాలన్నారు. ఎంఎస్‌పికి చట్టభద్దత కల్పించాలని, వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఎఐయుకెఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, రైతు సామస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్. బీమన్నా, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మెర్గు చంద్రయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కొల్లూరి మల్లేష్, మాస్ లైన్ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రన్న, టి. రామన్న, బరపాటి మల్లన్న, కె. రాయమల్లు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి రిక్రూట్‌మెంట్ అవినీతిపై చర్యలేవి? : బోగే ఉపేందర్



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఆర్‌టిసి రిక్రూట్‌మెంట్ లోఅవినీతి, అక్రమాలకు పాల్పడిన ఆదిలాబాద్ ఆర్ ఎం సోలేమాన్‌పై చర్యలు తీసుకుని, ప్రైవేట్ హైర్ బస్ (పిహెచ్‌బి) డ్రైవర్లను షరతులు లేకుండా ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. ఆర్‌టిసి యాజమాన్యం అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా, ఆసిఫాబాద్ డిపోలో సుమారు 250 మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు కూడా ఉన్నారని తెలిపారు. వీరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆదిలాబాద్ ఆర్ఎం సోలేమాన్, పిఒ అక్రమాలకు పాల్పడి, కొందరిని మాత్రమే నియమించుకున్నారని ఆరోపించారు. నియామకాన్ని రద్దు చేసి, అప్లై చేసిన ప్రతిఒక్కరికీ సమాన అవకాశమివ్వాలని కోరారు. ఆర్‌టిసి ఎండి సజ్జనర్ స్పందించి, ఆర్ఎం సోలేమాన్, పిఒపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆసిఫాబాద్ డిపో ముందు ధర్నా చేసి ఆర్‌టిసి డిఎం రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ 4లోపు సమస్య పరిష్కరించకుంటే 5 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. పిహెచ్‌బి డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి షెఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు భాస్కర్, డ్రైవర్లు తిరుపతి, శోభన్, విజయ్, కుమార్, సాయి, నగేష్, ఇమామ్, హైమద్, నవీన్, గోపాల్, భీం రావు, అంజి పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల పేరిట అల్లర్లు సృష్టిస్తున్నారు..

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య

**ప్రజాపక్షం/మణుగూరు:** గిరిజన గ్రామాల్లో ఇసుక ర్యాంపుల పేరుతో అల్లరి సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గోదావరికి రెండు వైపులా ఉన్న పినపాక నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గం లో సుమారు 20 కి పైగా ఇసుక ర్యాంపుల ద్వారా గిరిజన సొసైటీలు ఏర్పరిచి, వారి సంఘాల ద్వారా ప్రభుత్వం ఇసుక తరలింపు జరుగుతోందని, 2009 సంవత్సరం నుండి పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం రామంజవరం పంచాయతీలో ప్రారంభమైందని, ప్రకృతిలో కూడిన ఇసుక సంపద ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చిపెడుతుందని,సుమారు 4000 మంది గిరిజన సొసైటీల ద్వారా ఆదాయం పొంది గిరిజనులు, ఇసుకను తరలించే పదివేల లారీ యజమానులు మరియు వారి డ్రైవర్స్ క్లీనర్స్ 20,000 మంది, లారీలకు ఇసుక దొరలకుండా పట్టాలు



కట్టే కూలీలు సుమారు 6000 మంది పైగా కూలీలు పనిచేస్తున్నారని, వీరే కాకుండా వాటి మీద ఆధారపడే చిన్న సన్నకారు వ్యాపారస్తులు కొన్ని వందల మంది ఇసుక తరలింపు సంపదలో అనేకమంది ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి సంపద ఆదాయం వచ్చే గోదావరి తల్లి పండించే పంటలో ప్రభుత్వం మరియు పైన పేర్కొన్న వారందరికీ వేల కోట్ల రూపాయల జీవనభృత్తి అందిస్తుందన్నారు.2009 సంవత్సరంలో ప్రారంభమైన ఇసుక ర్యాంపుల ద్వారా కాంట్రాక్టర్లు అనేకమంది ఈ వ్యాపారం నడిపించి కొంత మంది ఇసుక వ్యాపారం ద్వారా బాగుపడ్డారు కొందరు నష్టపోయారన్నారు.సుమారు 16 సంవత్సరాల వరకు ఇసుక వ్యాపారం వలన ఎలాంటి గొడవలు లేకుండా నియోజకవర్గంలో ఇసుక తరలింపు కొనసాగాయి. గతంలో ఎమ్మెల్యే అనుచరులు ఎమ్మెల్యే పేరు చెప్పి అమాయక గిరిజనులనుఅడ్డుపెట్టుకొని గిరిజనేతరులు రిటైర్ అయిన కార్మికులు ఇండ్ల మీద దౌర్జన్యంగా ఫి ర్యాదులు ఇప్పించి పేద ప్రజల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేశారని, ఈ విషయమై గతంలో గత ఎమ్మెల్యే దృష్టికి అనేక సార్లు సిపిఐ పార్టీ తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీటిపై దృష్టి సారించి అందరికీ గిరిజనులు గిరిజన ఇతరులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, సహాయ కార్యదర్శి చింతల దశరథం, ఎస్ వి నాయుడు కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, దొండేటి ఏడుకొండలు, కొత్తపల్లి సీతారాములు, జక్కుల రాజబాబు, తోట రమేష్ పాల్గొనగా రావుల రాములు అధ్యక్షత వహించారు.

## 'ట్రైకార్' రుణాల రద్దు అన్యాయం

### రౌండ్‌టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు




**ప్రజాపక్షం/ఖమ్మం:** గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఏర్పడిన ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని, అనాలోచిత చర్య అని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన నిరుద్యోగుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టేవిధంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. తెలంగాణ గిరిజన సమాఖ్య, గిరిజన సంఘం, సేవాలాల్ సేన సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన భవన్‌లో రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో మంజూరైన ట్రైకార్ రుణాలు లబ్దిదారులకు ఇవ్వకుండా రూ. 219 కోట్లను రద్దు చేసిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్షను కొనసాగిస్తుందని వారు తెలిపారు. రాజీవ్ వికాస్ పథకం హడావుడిగా ప్రవేశపెట్టి గతంలో మంజూరైన నిరుద్యోగులకు రుణాలు రద్దు చేయడం ప్రభుత్వానికి సరైంది కాదన్నారు. 16 మాసాల కాలంలో గిరిజనులకు ఇచ్చిన ఏ హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. దీనిని నిరసిస్తూ ఏప్రిల్ మూడున అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేయాలని ఏప్రిల్ ఏడున హైదరాబాద్ గిరిజన కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించారు. బానోత్ భరత్, బాదవత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించినసమావేశంలోగిరిజనసమాఖ్యరాష్ట్రఅధ్యక్షులు అజ్మీర రామ్మూ ర్తి, గిరిజన సంఘం నాయకులు భూక్యా వీరభద్రం, సేవాలాల్ సమితి నాయకులు బానోత్ కిషన్‌నాయక్ ప్రసంగించారు.గిరిజనసమాఖ్యజిల్లా కార్యదర్శి బోడా వీరన్న, వివిధ సంఘాల నాయకులు భూక్యా నాగేశ్వరరావు, అజ్మీర శోభన్, బానోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు, శంకర్ నాయక్, బానోత్ జగన్నాథం, పొల్తియా శ్రీనివాస్, బోడా రమేష్, కృష్ణానాయక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తీరుతో కార్మికవర్గానికి తీవ్ర నష్టం

### ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మే 20 న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో కూడా ఒక రోజు టోకెన్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కార్మిక వర్గాన్ని కోరారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం తమ హక్కులను సాధించేందుకు అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే నేడు కేంద్రం లో ఉన్న బిజెపి ఎన్.డి.ఎ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు గా మార్చి ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణిలో కూడా దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. దేశానికి ఆదాయం ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, దీని వల్ల దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని.. సింగరేణిలో నాలుగు కార్మిక కోడ్‌ల రద్దుకు వ్యతిరేకంగా మరియు సింగరేణి సమస్యల పరిష్కారం కోసం, ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు తీసే పనిని కాంట్రాక్టు కు ఇవ్వొద్దని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లందు కోయగూడెం ఓసిపి, సత్తుపల్లి ఓసిపి లను ప్రైవేటు కు ఇచ్చిన వాటిని రద్దు చేసి సింగరేణి కి ఇవ్వాలని, తాడిచెర్ల 2, భూపాలపల్లి లోని వెంకటాపూర్ 2 గనులను వేలం లో వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని, మణుగూరు ఓసిపి 2 ను ఎక్స్టెన్షన్ చేయాలని, గోలేటి వన్, మాదారం వన్ గనులను ప్రారంభించాలని, సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని తదితర హక్కుల కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి తో పాటు అన్ని కార్మిక సంఘాలు కలిసి యాజమాన్యంకు సమ్మె నోటీసు త్వరలో అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, సయ్యద్ సోహెల్, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, పొన్నాల వెంకటయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మ ణాచారిభవనంలో ఎఐటియూసి జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 9న నాగర్‌కర్నూల్ పట్టణంలో భవన నిర్మాణకార్మికుల జిల్లా మహాసభల కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ భారతదేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైందన్నారు. ఆరంగంలో దేశవ్యాప్తంగా పదికోట్లకుపైగా కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని ఎఐటియూసి నాయకత్వాన నిర్వహించిన పోరాటాలఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవననిర్మాణ కార్మిక సంక్షేమచట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. కావున జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణకార్మికులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియూసి భవననిర్మాణ జిల్లా కన్వీనర్ చిన్నపాగశ్రీనివాసులు, భవననిర్మాణ జిల్లానాయకులు వెంకటస్వామి, సెంట్రింగ్‌జిల్లానాయకులు బాలపీరు, సిద్దేశ్‌విజయ్, సత్యం, గాలన్న, శివకృష్ణ, రవి, కొండమోనిబంగారయ్య,మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## నేడు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ
### హాజరుకానున్న తుమ్మల, మట్టా రాగమయి

**ప్రజాపక్షం/ తల్లాడ:** జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జరగనున్నట్లు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం జక్కంపూడి కిషోర్ ఆధ్వర్య ంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీనాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. వైరా మండలం స్టేజి పినపాక నుండి తుమ్మల నాగేశ్వరరావుకు స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీతో బిల్లుపాడు గ్రామానికి తీసుకువచ్చి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన అనంతరం వారి చేతుల మీదుగాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పరామర్శ
### రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతలు శుక్రవారం పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలో మిర్చికి గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్న బోనగిరి ఉప్పలయ్య కుటుంబాన్ని రైతు సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నేతలు మిడికంటి వెంకటరెడ్డి, యడ్లపల్లి శంకరయ్య, ఏలూరి భాస్కర్‌రావు, కృష్ణయ్య తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన తర్వాత గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మిర్చికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఖమ్మంలో మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని లేనిపక్షంలో రైతు సంఘం తరుపున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సకాలంలో జాతీయ ఆరోగ్య మిషన్ దరఖాస్తులు
### డిఎంఅండ్‌హెచ్‌ఒ కళావతిబాయి

**ప్రజాపక్షం/ఖమ్మం :** జాతీయ ఆరోగ్య మిషన విభాగంలో తాత్కాలిక అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తులకు వచ్చే నెల నాల్గవ తేదీ చివరి అవకాశమని డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి తెలిపారు. 18 ఏళ్ల నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె సూచించారు. సపోర్ట్ ఇంజనీరింగ్ పోస్టుకు బిటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాల అనుభవం కలిగిన బిసిఎ, ఎస్సి, ఎస్టి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. సైక్రియాట్రిస్టు పోస్టుకు సంబంధించి ఎండి సైక్రియాట్రీ పూర్తి చేసి రెండేళ్లు అనుభవం కలిగిన మల్టీజోన్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలని కళావతిబాయి సూచించారు.

## కార్పొరేషన్ ఏర్పాటుతో సుజాతనగర్ అభివృద్ధి
### ఫలించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని కృషి



**ప్రజాపక్షం/సుజాతనగర్:** కొత్తగూడెం, పాల్వంచ మండలాలతో పాటు సు జా తనగర్‌లోని ఏడు గ్రామ పంచాయతీలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పా టు చేయడం పట్ల ప్రజలు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కోసం బిల్లు ఆమోదం జరిగింది. కార్పొరేషన్ ఏర్పడటం వలన ఈ ప్రాంతాలకు పరిశ్రమలు ఏర్పడతాయి. విద్య, ఉ ద్యోగ అవకాశాలు యువతకు లభిస్తా యి. సుజాతనగర్, నాయకులగూ డెం, కొమటపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీ దేవి పల్లి, మంగపేట, నరసింహ సాగర్ గ్రామప ంచాయతీలను కార్పొరేషన్ లో విలీనం కానున్నాయి. దీనివలన రోడ్లు వ్య వస్థ మెరుగుపడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రావడంతో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుంది. పరిశ్రమలు ఏర్పడడంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి తిరుగుతుంది. భూముల ధ రలు పెరుగుతాయి. కార్పొరేషన్‌కావడంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నా రు.

## మిషన్ భగీరథ ఎస్ఇగా శేఖర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** మిషన్ భగీరథ ఎస్ఇగా శేఖర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను శేఖర్ అందించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

## రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు : కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఎస్సి నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించబడిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువకులు ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ ఐదు లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన పత్రాలను జతపర్చి మండల ప్రజాపాలన సేవా కేంద్రంలోనూ, పట్టణ ప్రాంతాల్లోని అభ్యర్థులు మున్సిపల్ కమిషనర్ లేదా జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ఎస్సి కార్పోరేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మైనార్టీ నిరుద్యోగ యువకులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్ తెలిపారు. ఏప్రిల్ ఐదు లోగా దరఖాస్తులను అందజేయాలన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసహంరించుకోవాలి



**ప్రజాపక్షం/మధిర:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను ఉపసహంరించుకోవాలని ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్‌ముజాహిద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జామియా మసీద్ నందు ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఆలిండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆదేశాల మేరకు ముస్లింసోదరులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి మస్జీద్‌కు హాజరై తమ నిరసనను తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దీనిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, దీనిని ప్రభుత్వం ఉపసంహరించే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్‌మహమ్మద్‌గౌసుద్దీన్, ముస్లిం పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికే సమ్మె
### ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆర్టిసి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సమె కు సిద్ధమవుతున్నట్లు ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆర్టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభు త్వం ఆలోచన చేయడం లేదని సమస్యల పరిష్కారంలోనూ, హామీల అమలులోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ఆర్టిసి జాయింట్ యాక్షన్ క మిటీ ఖమ్మం రీజియన్ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జెఎసి ఛైర్మన్ వెంకన్న మాట్లాడుతూ ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశ గా ఈ ప్రభుత్వం లేదన్నారు. ఆధునీక సౌకర్యాలతో ఆర్టిసి అభివృద్ధి చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెంకన్న తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి ఆర్టిసిని ప్రైవేటు పరం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఆర్టిసి కార్మికుల సమస్యలకు సంబంధించి కార్మిక శాఖను ఆశ్రయిస్తే రకరకాల కారణాలు చూపుతూ చర్చలు వాయిదా వేస్తున్నారని వెం కన్న తెలిపారు. ఏప్రిల్ ఒకటిన డిమాండ్లను ప్రభుత్వం దృ ష్టికి తీసుకు రావడంతో పాటు కార్మికుల సమక్షంలోనే సమ్మె తేదీని ప్రకటిస్తామని వెంకన్న స్పష్టం చేశారు. కొందరు ఆర్టిసి కార్మిక నాయకులు కార్మికులను పక్కదారి ప ట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సిసిఎస్ బకాయిలు రూ. 900 కోట్లు ఉన్నాయని, పిఎఫ్ బకాయి లు రూ. 1250 కోట్లు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని వెంకన్న కోరారు. వేతన సవరణపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. యజమా న్య వై ఖరి సరిగ్గా లేదని అధికారులు ఇష్టానుసారంగా వ్య వహరిస్తూ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వెం కన్న తెలిపారు.

**41వేల మంది భవితవ్యం ప్రశ్నార్థకం : థామస్ రెడ్డి**

ప్రభుత్వ తీరుతో 41వేల మంది ఆర్టిసి కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని జేఏసి కో ఛైర్మన్ థామస్ రెడ్డి ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే స్పందించే నాధుడే లేడని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో థామస్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణ బస్సులకు తాము వ్యతిరేకం కాదని ఆ బస్సుల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ ప్రైవేటు సంస్థకు ఇవ్వడం నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోటి రూపాయల సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆర్టిసిలోకి కొత్త సర్వీసులు వచ్చినప్పుడు ఆర్టిసి సిబ్బందికి శిక్షణనిచ్చి నడిపించే వారని కానీ ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు ఏకంగా డిపోలనే దారాదత్తం చేస్తున్నారన్నారు. ఇదే జరిగితే భవిష్యత్తులో ఆర్టిసి మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. మహాలక్ష్మి తో ఆర్టిసి ఆదాయం పెరిగిందని ప్రయాణికుల సంఖ్యకు తగిన రీతిలో సిబ్బంది నియామకం, సర్వీసులను పెంచక పోవడంతో కార్మికులపై అధిక భారం పడుతుందన్నారు. ఇదే సమయంలో అధికారులు కార్మికులను వివిధ రకాలుగా వేధిస్తున్నారని 600 మంది కార్మికులపై వివిధ కేసులు ఉన్నాయని థామస్‌రెడ్డి తెలిపారు. స్మార్ట్‌కార్డు కోసం చేసిన ప్రయత్నాలు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.ఆర్టిసి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ప్రజాసేవే లక్ష్యంగా జరుగుతున్న సమ్మెకు యావత్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసి నాయకులు కె ఎస్‌పాల్ (ఎన్ఎంయు), యాదయ్య (బికెయు ), సుద్దాల సురేష్ (కార్మిక పరిషత్)తో పాటు వివిధ సంఘాల నాయకులు పాటి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ రైతులపై దాడులు అమానుషం: గుమ్మడి నరసయ్య




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** శుక్రవారం కొ త్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్ర మం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్‌కెఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, ఆప్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు కార్పొరేట్ అనుకూ ల కేంద్ర ప్రభుత్వం ముందు లొంగిపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఎస్‌కెఎం సమస్యల పరిష్కారానికి ఆందోళనకు పిలుపునిస్తుంది. అణచివేతకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉండాలని, నిరసన తెలిపే హక్కును కా పాడాలని కోరుతుంది అని అన్నారు. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా ల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు కార్యకర్తల ను అరెస్టు చేసి జై లులో పెట్టారు. ఖనౌరి శంబు సరిహద్దుల్లో ఆందోళన చే స్తున్న రైతుల గుడారాలు వేదికలను పోలీసులు కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు ఇతర ఉ పకరణాలను బలవంతంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఖానౌరి, షెంబు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చే స్తున్న రైతులు, కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు పరిపాలన మూసివేశా రు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభు త్వం వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరను నిర్ధారించడం ద్వారా భారతదేశం లో ప్రతిరోజూ సగటున 31 మంది రైతులు ఆ త్మహత్య చేసుకుంటున్నందున వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బా ధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది. కానీ ఒక్క రూపాయి రైతు రుణాన్ని కూడా మాఫీ చెయ్యలేదని అన్నారు. పంజాబ్ రైతుల నిరసనకు కేంద్రంగా ఉంది. భగవంత్ మాన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విధి అని ఎస్‌కెఎం దృఢంగా నమ్ముతుందని అన్నారు. పంజాబ్ నరేంద్ర మోదీ, అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల నిరసనను కూడా అణచివేయడానికి తీవ్రంగా కృషి చేస్తోందని ఈచర్యలను యావత్ కార్మిక వర్గం రైతు వర్గం ప్రజలు ఖండించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం కార్మిక వర్గం నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం
### కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువల ను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప విత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూన ంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృ షికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించా రు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్‌పి, మత గురువులు , మత పెద్దలు సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల వల్ల నష్టపోతున్న కాంట్రాక్ట్ కార్మికులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్‌లో కొంతమంది సివిల్ అధికారుల అవినీతి,స్వార్థం, నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు విచారించి వెంటనే చర్యలు తీసుకొని, కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రగాని కృష్ణయ్య డిమాండు చేశారు. శు క్రవారం కార్పొరేట్ లో సివిల్ డిపార్ట్మెంట్, వాటర్ సప్లై,హాస్పటల్ ఏరియా సివిక్ తదితర పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, గత కొంత కాలంగా కార్పొరేట్ లో కొంతమంది సింగరేణి సివిల్ అ ధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రిటైర్మె ంట్‌కి దగ్గర్లో ఉన్నాము కాబట్టి అందిన కాడికి దోచుకోవాలన్న పద్ధతిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కొంత మంది బయటి బినామీ వ్యక్తులకు ఖాతాలలో వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు సిఎంపిఎఫ్ లేని కాంట్రాక్ట్ కార్మికులకు వారి పూర్తి వేతనాలను బ్యాంకు ఖాతాలలో వేయవలసి ఉండగా హ్యాండ్ పేమెంట్ పే రుతో అరకొర వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించిన మెటర్నటి బెనిఫిట్ లో కొంతమంది దళారులు, సివిల్ అధికారులు కలిసి 30 కమిషన్ తీసుకున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు సిఎంపిఎఫ్ చేయవలసి ఉండగా ఒక్కొక్కరికి 5000/ నుండి 10000/ వరకు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు చెల్లి ంచని వారి సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చే స్తున్నారని విమర్శించారు. సింగరేణిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరిస్తున్న కొంత మంది అవినీతి సివిల్ అధికారులపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిలో కోరుకుపోయిన అధికారులు సకాలంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లింపులు,సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్ డేట్ చేసి ఇవ్వడంలోను , పేస్లిప్పులను ఇప్పించడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నారని, సక్రమంగా రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను పరిష్కరించని యెడల ఏఐటియుసి ఆధ్వర్య ంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేసే విధంగా చర్యలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పనిచేయడం లేదన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలన్నారు. ప్యాక్స్‌లో ఉన్న సభ్యులు యాక్టివ్‌గా ఉండేలా చూడాలన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలన్నారు. ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్ ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై స్టడీ చేయాలన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కలిగించాలనే అంశంపై కూడా ప్యాక్స్ పనిచేయాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పనిచేయాలన్నారు. పశు సంవర్ధక, మత్స్యశాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలన్నారు. రెగ్యులర్‌గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మూడు ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పనిచేయాలన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకుని ఎఫ్‌పివో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈవో దీక్షారైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్‌కుమార్, జిల్లా కోఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖాధికారి ద్, జిల్లా పశు సంవర్ధక శాఖ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి గోపయ్యకు ఘన నివాళి



**ప్రజాపక్షం/ఇల్లందు:** మండల పరిధిలోని ఇందిరానగర్ శాఖ మాజీ సీపీఐ కార్యదర్శి కాకాటి గోపయ్య 17వ వర్ధంతి పురస్కరించుకుని పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు ఎస్.కే.వలీ పతాకాన్ని ఆవిష్కరించి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్ మాట్లాడుతూ..మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు భద్రమ్మ, కుమారులు ఎల్లెందర్ రమేశ్, రమిత మాజీ సర్పంచి లలిత, చింతల సరోజ, అబ్జల్ తదితరులు న్నారు.

అంతా ప్లాన్ ప్రకారమే చోరీ..
రెండు వాహనాలలో పట్టుబడ్డ కొందరు..
పరారీలో మరికొందరు...
కేసును ఛేదించిన ఎస్ఐ హరిత,
సిబ్బందికి రివార్డులు

## రేషన్ బియ్యం దొంగలు దొరికారు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామంలో గల రేషన్ షాప్ నుండి 189 బస్తాల రేషన్ బియ్యాన్ని దొంగిలించిన దొంగలు ఎట్టకేలకు పట్టుబడ్డారు. అర్ధరాత్రి రెండు వాహనాల్లో వచ్చిన దొంగలు చెడి చప్పుడు చేయకుండానే 189 బస్తాల బియ్యాన్ని దర్జాగా లోడ్ చేసుకొని పారిపోయారు. దొంగతనం కేసును చాలెంజ్ గా తీసుకున్న కల్లూరు ఎస్సై హరిత చేదించి ఉన్నతాధికారుల చేత ప్రశంసలు పొందడంతో పాటు, రివార్డ్‌ను సైతం దక్కించుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏసీబీ రఘు చోరీ వివరాలను తెలియజేశారు. వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతురావు అలియాస్ హనుమంతు, అతని అన్న ఓర్సు కృష్ణ అలియాస్ దొర అనువారు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి, అమ్మి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతుండేవారని, అత్యాశకి పొయి పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం దొంగతనం చేసి అమ్మి, ఎక్కువ డబ్బులు సులభంగా సంపాదించాలనే కృతనిశ్చయంతో, గతంలో వారికి అక్రమ వ్యాపారానికి సహకరించే కొండకోడిమ గ్రామానికి చెందిన నల్లబోతుల ఉదయ్, వెలిశాల చందు, ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన అశోక్ లేలాండ్ వ్యాన్ డ్రైవర్ గరిడేపల్లి జగదీష్ అలియాస్ సాయి లకు బియ్యం దొంగతనం చేసి డబ్బులు సంపాదించే ఐడియా చెప్పగా, వారు కూడా దానికి ఒప్పుకోవటంతో ఓర్సు హనుమంతు, ఓర్సు కృష్ణ అలియాస్ దొర లు చిన్న కోరుకొండి గ్రామంలోని కిష్టారం రోడ్ లో గల రేషన్ షాపులో దొంగతనం చేయడానికి పథకం రచించి, ఈ నెల 16న రేషన్ షాప్‌కు బియ్యం వచ్చిన విషయం తెలుసుకుని, విషయాన్ని ఉదయ్, చందు, గరిడేపల్లి జగదీష్ లకు చెప్పి, వైరా మండలం దాచారం గ్రామానికి చెందిన నలుగురు కూలీలను దొంగ బియ్యం లోడింగ్ అని చెప్పకుండా కూలీకి మాట్లాడుకుని, జగదీష్ వ్యాను తో పాటు మరో అశోక్ లేలాండ్ వ్యాన్ ని కిరాయికి మాట్లాడుకుని, అందరూ కలిసి 16న అర్ధరాత్రి సమయంలో చిన్నకోరుకొండి రేషన్ షాపు వద్దకి వచ్చి, షాప్ తాళం పగలగొట్టి అందులో గల 180 బస్తాల రేషన్ బియ్యం (90 క్వింటాళ్లు) ను రెండు వ్యాన్లలో నింపుకుని, గతంలో బియ్యం నిల్వ చేసే ఎన్.టి.ఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్దకు తీసుకెళ్లి, అందులోని 110 బస్తాలను తెల్ల సంచుల్లోకి మార్చి, కేజీ 20 రూపాయలు చొప్పున 25 క్వింటాలను గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారు కోళ్ల ఫారం యజమాని కాంతారెడ్డికి రూ.50 వేలకు, మరో 30 క్వింటాళ్ళను వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నరసింహారావు అనే వ్యాపారికి రూ.60 వేలకు అమ్ముకుని సొమ్ముచేసుకున్నారన్నారు. మిగిలిన 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కూరాకుల మురళి ఇంటి వద్ద నిలువ చేసి, అమ్మే ప్రయత్నం చేస్తుండగా కల్లూరు పోలీస్‌వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్దకు వెళ్ళి అక్కడ ఉన్న ఓర్సు హనుమంతు, గరిడేపల్లి జగదీష్ అలియాస్ సాయి, నల్లబోతుల ఉదయ్, కూరాకుల మురళిలను అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న నగదును రూ.30వేలు, 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఒక అశోక్ లేలాండ్ వాహనం, 110 ఖాళీ గోనె సంచులు స్వాధీనం చేసుకుని జప్తు చేయడమైనదన్నారు. పరారీలో ఉన్న ఓర్సు దొర, చందు, దొంగ సొత్తు కొనుగోలు చేసిన కాంతారెడ్డి, నరసింహారావు ల గురించి ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపట్టడమైనదన్నారు. అరెస్ట్ చేసిన వారిని సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరిచినట్లు ఏసిపి రఘు తెలిపారు. రేషన్ బియ్యం దొంగలను పట్టుకొనుటలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగయ్య, ఎస్ఐ హరిత, పోలీస్ సిబ్బంది ని అభినందించి రివార్డులు అందజేశారు.



# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## గుడుంబా తయారు చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్‌చార్జ్ ప్రవీణ్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పెద్దవంగర మండలం ఎల్‌బి తండాకు చెందిన జాటోతు రాజు తండ్రి హరిసింగ్ గతంలో గుడుంబా తయారీ విక్రయాలు జరుపుతూ పట్టుబడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి అదే తరహాలో సారా విక్రయాలు జరుపుతుండటంతో ఎక్సైజ్ అధికారులు బ్రీచ్ కేసులు నమోదు చేశారు. స్థానిక కోర్టులో హాజరు పర్చగా వారికి జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. నిందితులను ఎక్సైజ్ ఎస్ఐ రవళిరెడ్డి, ఎం. శంకర్ ఆధ్వర్యంలో ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా నేరమని, నల్ల బెల్లం రవాణా చేసినా, అమ్మినా, కొనుగోలు చేసినా చట్ట విరుద్ధమన్నారు. నాటు సారా తయారు చేసినా వారిపై చర్యలు తప్పవన్నారు.

## చలివేంద్రంలో నీళ్ల ఏర్పాటు




**ప్రజాపక్షం/ఆత్మకూరు :** గురువారం రోజున పేరుకే చలివేంద్రం.. తెరిస్తే ఖాళీ కుండలు అనే వార్తకు స్పందించిన అధికారులు వెనువెంటనే చలి వేంద్రంలోని నీళ్లను పెట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రజలు ప్రజాపక్షం పత్రికకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

## రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోండి




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రాయితీ రుణాల కోసం అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని భీమదేవరపల్లి ఎంపిడిఒ వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు రేషన్ కార్డులు, ఆదాయ ధృవీకరణ పత్రం లేకపోయిన ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ప్రింట్ చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేసి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయితీ రుణాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## కుమారస్వామికి సన్మానం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కుమారస్వామి ఉత్తమ డ్రైవర్‌గా ఎంపికయ్యారు. ప్రగతి రథం పుష్కరాలు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ డ్రైవర్‌గా ఎంపికైన కుమారస్వామిని శుక్రవారం భూపాలపల్లిలో ఆర్టీసీ అధికారులు శాలువాతో సన్మానించి, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ, ప్రయాణికులకు రవాణా సౌకర్యాలను కల్పించడంలో కుమార్ సేవలను గుర్తించి ఉత్తమ డ్రైవర్గా ఎంపిక చేసి సన్మానించడం జరిగింది అన్నారు. భవిష్యత్తు లో తన సేవలను ఇదే విధంగా కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు అందుకోవాలని సూచించారు. అనంతరం కు మారస్వామి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు కి ఎం పిక చేసి సన్మానించిన ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో తన సేవలను కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ హిందూ, అసిస్టెంట్ మేనేజర్ జి.ఆర్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు వెంకటేశ్వర్లు ఎస్ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న మీ సేవా కేంద్రాలు

ఇబ్బంది పడుతున్న ప్రజలు, అధికారులు..

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని మీసేవ కేంద్రాలు ఇంటర్నెట్ సరిగా పనిచేయక మండల కేంద్రానికి సర్టిఫికెట్ల కోసం వచ్చినటువంటి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. లోన్ దరఖాస్తు , స్కాలర్షిప్ అప్లికేషన్ , గ్యాప్ సర్టిఫికెట్స్, ఇన్కమ్ సర్టిఫికెట్స్ సరైన టైంలో ఇవ్వలేక సర్టిఫికెట్ దారులకు సమాధానం చెప్పలేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు మండల అధికారులు, రెవిన్యూసిబ్బంది ఆవేదన వెలిబుచ్చారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామ్‌చరణ్ అన్నారు. శుక్రవారం మండలంలో స్వర్ణభారత్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణ కార్యక్రమంలో వీవోఏలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ ఆధ్వర్యంలో వివిధ రకాల సైబర్ నేరగాళ్లు రకరకాలుగా ప్రజలను మోసం చేస్తారో యాప్‌ల గురించి విఒఎలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం నిర్మల, ఎటిఎం రవీందర్, సిసిలు శ్రీనివాస్, సోమయ్య, ప్రవీణ్, రాధిక, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళ్తాం

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు అంశంలో తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళతామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు పేర్కొన్నారు. తూర్పు జర్నలిస్టు నేతలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులతో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సమావేశమయ్యారు. వరంగల్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడినందున తమకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం తప్పని సరైందని.. వరంగల్ తూర్పు జర్నలిస్టులు తమ అభిప్రాయాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులకు తెలియజేశారు. వరంగల్‌లో క్లబ్ ఏర్పాటుకు సహకరించాలని, ఫర్నిచర్‌తో సహా కొంత ఆర్థిక సహాయం కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలతో చర్చించి ముందుకెళతామని ఈ సందర్భంగా వారికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, వరంగల్ తూర్పు జర్నలిస్టు నేతలు బుదారపు శ్రీనివాస్, సంగోజు రవి, కోరుకొప్పుల నరేందర్, దుర్గాప్రసాద్, తౌటి కామేశ్వర్, విజయ్ కుమార్, విజయ్ రాజ్, శ్రీధర్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంభించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్‌డిఒ వెంకటేష్, డిఎస్‌పి రవీందర్‌లతో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు, భవనాలు, ఎక్సైజ్, ఆర్‌టిఒ, ఆర్‌టిసి తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డిఎస్‌పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20న హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఎస్సార్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 20న నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పోలాడి రంగారావు, ప్రధాన కార్యదర్శి వేముల అనంత రెడ్డి, ఉపాధ్యక్షుడు డి.సంజీవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యుల సంక్షేమం కోసం రిజిష్ట్రేషన్ నెంబర్ 141, తేది 26 09–2019న సొసైటీని ఏర్పాటు చేసినప్పటికీ అప్పటి పాలక వర్గం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడడంతో పాటు కనీసం సర్వ సభ్యసమావేశాలు కూడా ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. సొసైటీ పేరున ఇప్పటికీ బ్యాంక్ అకౌంట్ తీయకపోవడం, ఫోర్జరీ సంతకాలతో మెంబర్షిప్ చేయడం, భూమి అమ్మిన డబ్బులను బ్యాంకులో జమ చేయకపోవడాన్ని దుయ్యబట్టారు. దీంతో సొసైటీ పాలకవర్గంపై అనుమానాలు వచ్చి పోలీసులను ఆశ్రయించగా వారిపై అక్టోబర్ 6, 2023న కేసు నెంబర్ 567/2023 నమోదు చేశారన్నారు. దీంతో సొసైటీ సభ్యులందరికీ జవాబుదారీగా ఉండాలన్న సంకల్పంతో ముగ్గిరితో ఒక తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఏప్రిల్ 20న ఉదయం 10.30 గంటలకు పోతూరి ప్రతాప్ రెడ్డి, ఇంటి నెంబర్ 17492, రెవెన్యూ కాలనీ, సుబేదారిలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎస్సార్ సొసైటీ సభ్యులందరూ పాల్గొని తమ అభిప్రాయాలను కమిటీతో పంచుకోవాలని సూచించారు. అదే విధంగా గత కమిటీ చేసిన అనేక అవినీతి అక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గోపాలగిరి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిలు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నిధులు కెటాయించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, చెర్లపాలెం, గోపాలగిరి గ్రామ పార్టీల అధ్యక్షులు నాగిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీలో మౌలిక వసతులు

సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో ఉంటున్న గుడిసె వాసులకు ఇంటి నంబర్లు, రోడ్లు, మంచినీటి సౌకర్యం మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సర్వే నెంబర్ 280లో సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటంలో భాగంగా పేదలు గుడిసెలు వేసుకొని మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లను మంజూరు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా గుడిసె వాసులకు మంచి నీటి వసతులు కల్పించాలని, రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని, కొత్త రేషన్ కార్డులను వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని గడువు పెంచి యాదవిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఇప్పటివరకు వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళ పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, గడ్డం సింహాద్రి, ఎండి.యాకుబ్ పాషా, పీక రవి, గోనెల తిరుపతి, దొంతరబోయిన అజయ్,బౌతు కమలాకర్ కొమ్మెర రమేష్ చారి, మేడి శేఖర్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, పెద్దమామల సంధ్య, చిట్యాల తిరుపతమ్మ, మట్టి నాగమణి, ఇటుకల శ్రీలత, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, పోతుగంటి స్వప్న, కట్టగోల భారతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో బిజెపి రాజకీయం

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** భారతీయ జనతా పార్టీ మతం పేరుతో రాజకీయం చేస్తుందే తప్ప దేశానికి చేసింది ఏమి లేదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల బిజెపి పార్టీ అవలంభిస్తున్న వైఖరిని నిరసిస్తూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని, వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా ఏప్రిల్ 2వ తేది నుండి గ్రామ గ్రామాన రాజ్యాంగాన్ని అవహేళన, అవమానపరిచిన బిజెపి విధానాలను ప్రజలకు తెలియజేసేలా రాష్ట్రీయ రాజ్యాంగ పాదయాత్ర పేరుతో ఏఐసిసి చేపట్టిన కార్యక్రమం గ్రామ గ్రామాన వాడ, వాడలా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మతంతో పేరుతో రాజకీయం చేయడం తప్ప దేశం కోసం బిజెపి ఏం చేయలేదని, భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా దేశాన్ని ఐక్యాన్ని చేసే విధంగా రాహుల్ గాంధీ పాదయాత్ర కృషి చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్, విష్ణుదాస్ వంశీధర్ రావు, కేత్త రవి, నారాయణ రెడ్డి, మౌటం కుమారస్వామి, మాట్ల రవీందర్, దారుముళ్ళ సదానందం, మాట్ల రమేష్, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, పాక రాజు, రత్నం, యుగేందర్, రాజు, సురేందర్ రావు, కృష్ణ, వాసాల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఇనుగాల బిక్షపతి, కొండ తిరుపతి, కొండ రమేష్, మారపల్లి మహేష్, డాన్ తిరుపతి రెడ్డి, తిరుపతి గౌడ్, కుక్కల ఓదెలు, రాములు, నాంపల్లి ప్రభాకర్, ఉపాసి కృష్ణ, బిక్షపతి, అనిల్, సముద్రాల రమేష్, తిరుపతి, దేశిని ప్రవీణ్, తాజ్, రజన్, గుండారపు మధు, రవి చంద్ర, కొల్లూరి రమేష్, తాళ్ళపల్లి గణేష్, రవి, ఆకినపల్లి బిక్షపతి, మొండెద్దుల నాగరాజు, గణేష్, రవీందర్, శ్రీనివాస్, సత్యపాల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, రోహిత్, మొగిలిచర్ల శ్రీనివాస్, తేజ, గాలిబ్ నవీన్, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్, దినేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండ పాక మనీష్, పాక అనిల్, ఆడెపు శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు హనుమాన్ ప్రసాద్, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్ళు ఆడెపు విజయ, రజిత, ఎల్లమ్మ, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/గణపురం:** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6:15 గంటలకు భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పోలీసు ఆఫీసు లో జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎస్పీ తో కలిసి గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే సత్తన్న అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గట్టుమల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని గట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో మ హా శివరాత్రి వేడుకలు 21.02.2025,నుండి 28. 03 .2025 వరకు అనగా 35 రోజులలో ఆలయానికి భక్తులు దర్శించుకొని హుండీలలో వేసిన కానుకలు, వివిధ రకాల అర్జిత సేవల నుండి వచ్చిన ఆదాయాన్ని శుక్రవారం శ్రీయుత సహాయకమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ గారి ఆదేశానుసారం వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవాసమితి సభ్యులు, ఒగ్గు పూజారులు, నాయీబ్రాహ్మణులు లెక్కించగా రూ. 14,89,883 వచ్చాయి.ఈసందర్భంగా ఆలయ ఇఒ అద్దంకి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా 35 రోజులలో వివిధ రకాల అర్జిత సేవల ద్వారా రూ,12,01,145,రాగా హుండీలలో భక్తులు వేసిన కానుకలు ద్వారా రూ,2,88,738 వచ్చాయని తెలిపారు గతంలో కంటే దేవాలయం దినదినం అభివృద్ధి చెందుతూ భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తోందని తెలిపారు కార్యక్రమంలో ఆలయ ఇఒ అద్దంకి నాగేశ్వర్‌రావు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్,ఆలయ అర్చకులు, ఒగ్గు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం

ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సద్గునాలను పెంపొందించడమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు ఎస్‌పి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని, సర్వమతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరా భావం, మానవత్వం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్‌పిలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతర.. నాసిరకం పనుల జాతర!





**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరం క్షేత్రంలో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పుష్కర అభివృద్ధి పనులకు రూ.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. పుష్కర పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు గత కొద్ది రోజులుగా అక్రమంగా గోదావరి ఇసుక దోపిడీకి పాల్పడగా తాజాగా నాసిరకం నిర్మాణ పనులకు తెరలేపారు. పుష్కర పనులపై నిభందనలు పాతర పెట్టి నాసిరకం జాతర కొనసాగిస్తున్న కాంట్రాక్టర్లు పుష్కర నిధులను భారీ ఎత్తున కొల్లగొట్టేందుకు ముందుకు సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రంలో రూ.25 కోట్ల నిధులతో వివిధ శాఖలకు చెందిన 65 అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు కాగా ఆయా పనుల టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుష్కర పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో కాంట్రాక్టర్లు నిభందనలకు విరుద్ధంగా నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసి తమ ఇష్టానుసారంగా నాసిరకం పనులు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంజనీరింగ్ అంచానా రికార్డుల ప్రకారం నిర్మాణ పనులపై నాణ్యతప్రమాణాలు పాటించాల్సిన కాంట్రాక్టర్లు ఇదేమి పట్టించుకోకుండా నాసిరకం పనులకు పరిమితం చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. సరస్వతి పుష్కరాలకు వ్యవధి కొద్ది రోజులే మిగిలి ఉండటంతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారుల ఆదేశాల కారణంగా ఇదే అదనుగా భావించిన కాంట్రాక్టర్లు నాణ్యత లోపించిన నాసిరకం పనులు చేపట్టి పుష్కర నిధులకు ఎసరు పెట్టినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంజనీరింగ్ అధికారుల సూచనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి పనుల నిర్వహణ కొనసాగించాల్సి ఉండగా కాంట్రాక్టర్లు ఇంజనీరిం గ్ అధికారుల ప్రమేయం లేకుండా నాసిరకం ప నులకు తెగబడుతున్నారు. కాంట్రాక్టర్ల కమీషన్ల కు కక్కుర్తి పడి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టకుండాచోద్యంచూస్తున్నారనేవిమర్శలు ఉన్నాయి.

క్రీడ

# పడిక్కల్ ఔట్..



## ధాటిగా ఆడుతున్న కోహ్లీ, పాటిదార్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ఆసక్తికర పోరుకు కాసేపట్లో తెరలేవనుంది. చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతున్నాయి. టాస్ గెలిచిన రుతురాజ్ గైక్వాడ బౌలింగ్ తీసుకున్నాడు. ఈ మైదానంలో 17 ఏళ్లుగా చెన్నై చేతిలో ఓడిపోతున్న ఆర్సీబీ.. ఈసారి విజయం సాధించాలనే కసితో ఉంది. టర్నింగ్ పిచ్ మీద అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్‌లతో కూడిన సూపర్ కింగ్స్ స్పిన్ త్రయాన్ని ఎదుర్కోవడం బెంగళూరు బ్యాటర్లకు సవాలే. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రెండో వికెట్ కోల్పోయింది. ధాటిగా ఆడే క్రమంలో దేవ్‌దత్ పడిక్కల్(27) క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అశ్విన్ బౌలింగ్‌లో పడిక్కల్ ఆడిన బంతిని రుతురాజ్ ముందుకు డైవ్ చేస్తూ అందుకున్నాడు. దాంతో, 76 వద్ద రెండో వికెట్ పడింది. ఆ తర్వాత పథిరన, నూర్ అహ్మద్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆర్సీబీ స్కోర్ నెమ్మదించింది.



అయితే.. 10వ ఓవర్ ఆఖరి బంతిని కెప్టెన్ రజత్ పాటిదార్(11) స్టాండ్స్‌లోకి పంపాడు. విరాట్ కోహ్లీ(16) క్రీజులో ఉన్నాడు. 10 ఓవర్లకు బెంగళూరు స్కోర్.. 932. టాస్ ఓడిన బెంగళూరుకు ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(32), విరాట్ కోహ్లీ(16)లు శుభారంభం ఇచ్చారు. ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలుపెట్టింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(32)ను మెరుపులతో 8.9 రన్‌రేటుతో పరుగులు రావడంతో స్పిన్నర్లను రంగంలోకి దింపిన రుతురాజ్ గైక్వాడ ఫలితం రాబట్టాడు. నూర్ అహ్మద్ బౌలింగ్‌లో సాల్ట్‌ను ధోనీ మెరుపు స్టంపింగ్ చేశాడు. దాంతో, 45 వద్ద ఆర్సీబీ మొదటి వికెట్ పడింది. కోహ్లీ జతగా వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్(27) జడేజా బౌలింగ్‌లో 4, 4, 6 బాదడంతో పవర్ ప్లేలో ఆర్సీబీ వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది.

## ముదురుతోన్న కేకేఆర్
# పిచ్ వివాదం!

ఐపిఎల్ 2025 ఓపెనింగ్ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగగా.. అందులో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడీ మ్యాచ్ కు సంబంధించిన 'పిచ్' వివాదం ముదురుతోంది. తాను అడిగినట్లు క్యూరేటర్ పిచ్‌ను తయారుచేయలేదని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానె చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే రహానె వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించి విమర్శల పాలైన ఈడెన్ గార్డెన్స్ పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ.. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కితీసుకున్నారు. తానెప్పుడూ కేకేఆర్ విజ్ఞప్తులను తిరస్కరించలేదని పేర్కొన్నారు.

### రహానే అలా.. క్యూరేటర్ ఇలా..

బెంగళూరుతో మ్యాచ్ అనంతరం రహానె మాట్లాడుతూ.. 'పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందని అనుకుంటే అలా జరగలేదు. మా జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. ఎలాంటి వికెట్‌పైనైనా అత్యుత్తమంగా బౌలింగ్ చేయగలరు' అని రహానె పేర్కొన్నాడు. అనంతరం ఈ వ్యాఖ్యలను ఈడెన్ గార్డెన్స్ క్యూరేటర్ కొట్టిపారేశారు. సుజన్ ముఖర్జీ మాట్లాడుతూ.. 'ఐపీఎల్ నియమ నిబంధనల ప్రకారం ఫ్రాంచైజీలకు పిచ్‌ను ఎలా తయారు చేయాలో చెప్పకూడదు. నేను బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇదే కొనసాగుతోంది. అయినా ఆర్సీబీ స్పిన్నర్లు 4 వికెట్లు తీశారు. మరి కేకేఆర్ స్పిన్నర్లు ఎందుకు తీయలేకపోయారు.' అని అన్నారు.

### నేను పట్టించుకోనూ...

దీంతో ముఖర్జీపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అందుకే తాజాగా వెనక్కి తగ్గి.. తాను చేసిన వ్యాఖ్యలపై యూటర్న్ తీసుకున్నారు. 'తొలి మ్యాచ్ అప్పుడు ఏ అధికారి లేదా ప్లేయర్ నన్ను సంప్రదించలేదు. ప్రాక్టీస్ సమయంలో కోచ్ మాత్రమే నన్ను అడిగారు. పిచ్ టర్న్ అవుతుంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని చెప్పాపా. కేకేఆర్ విజ్ఞప్తులను నేనెప్పుడు తిరస్కరించలేదు. సుదీర్ఘకాలంగా ఆ జట్టుతో నాకు మంచి అనుబంధం ఉంది. బీసీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారమే పిచ్‌ను తయారుచేశాను. నాపై ఆరోపణలు చేసే వారి గురించి పట్టించుకోను' అని ముఖర్జీ చెప్పారు.



## చెన్నైతో మ్యాచ్ అంటే
# కోహ్లీకి పూనకాలే



వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరింత రెచ్చిపోతాడు. తొలి సీజన్ నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న విరాట్.. ఈసారి కూడా పరుగుల వరద పారిస్తున్నాడు. తొలి పోరు ముంబై ఇండియన్స్‌పై దంచేసిన కోహ్లీ.. తన ప్రియమైన ప్రత్యర్థి చెన్నై సూపర్ కింగ్స్‌పై చెలరేగిపోయేందుకు సిద్ధమయ్యాడు. చెన్నైతో మ్యాచ్ అంటే చాలు పూనకాలు వచ్చినట్టు ఆడే అతడు.. చెపాక్‌లో ఆర్సీబీని గెలిపించేందుకు సర్వ శక్తులు ఒడ్డనున్నాడు. ఇక సూపర్ కింగ్స్‌పై అతడి గణాంకాలు చూస్తే.. ఐపీఎల్ మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటివరకూ చెన్నైతో 33 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. ఆ జట్టుపై అత్యధిక పరుగులు సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు.

# విజయాలు సాధించడమే సక్సెస్ కాదు

-సమంత



గత కొన్ని రోజులుగా సిడ్నీలో పర్యటిస్తున్నారు నటి సమంత. ఇటీవల అక్కడ జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ సిడ్నీలో ఆమె పాల్గొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ కెరీర్‌లో రాణించడంపై మాట్లాడారు. సక్సెస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అంటే విజయాలు సాధించడం మాత్రమే కాదని.. సామాజిక పట్టింపులు, కట్టుబాట్ల నుంచి విముక్తి పొందడమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా జీవించడం, మూస ధోరణి భావనలను సవాలు చేయడం గురించి ఆమె హైలైట్ చేస్తూ మాట్లాడారు. ''నా దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛ, స్వతంత్రం. నేను విజయవంతమయ్యానని ఇతరులు చెప్పేవరకు వేచి ఉండను. సక్సెస్ అంటే.. మనకు నచ్చినవిధంగా జీవించడం అలాగే, మన అభిరుచికి తగ్గట్టుగా పనులు చేయడం. అంతేకానీ, మహిళలను ఒకచోట బంధించి ఇది చేయాలి? ఇది చేయకూడదు అని చెప్పడం కాదు. నిజ జీవితంలో ఎన్నోరకాల పాత్రలను పోషిస్తూ అన్నింటిలో సమర్థంగా రాణించగలగడమే సక్సెస్'' అని సమంత తెలిపారు. కెరీర్ పరంగా తాను నిర్మాతగా మారడంపైనా ఆమె మాట్లాడారు. నూతన టాలెంట్, అద్భుతమైన కథలను ప్రేక్షకులను అందించేందుకే తాను నిర్మాణరంగంలోకి అడుగుపెట్టానని అన్నారు. సిడ్నీ పర్యటనలో భాగంగా ఆమె ఇటీవల అక్కడి యువతతో మాట్లాడారు. తాను కన్న కలల్లో ఒకటి నెరవేరలేదన్నారు. చదువుకునే రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లాలని.. సిడ్నీ యూనివర్సిటీలో చదువుకోవాలని తాను అనుకున్నానని కాకపోతే అది నెరవేరలేదని ఆమె చెప్పారు. అనుకోకుండా తాను సినిమాల్లోకి అడుగుపెట్టానని తెలిపారు. నటిగా ఇంతమంది అభిమానం పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ తమ కలల సాకారం దిశగా అడుగులు వేయాలని సూచించారు.

రీల్

# మెగా ఫోన్ పట్టనున్న హృతిక్ రోషన్



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగా ఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్ఠాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకోచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

# రామ్ చరణ్ బర్త్‌డే సెలబ్రేషన్స్

టాలీవుడ్ హీరోలపై జపాన్ అభిమానులు తెగ ప్రేమని కురిపిస్తున్నారు. మొన్నటి వరకు ప్రభాస్, ఎన్టీఆర్‌లపై ప్రేమ కురిపించిన జపనీస్ ఇప్పుడు రామ్ చరణ్‌ని ఆకాశానికి ఎత్తుతున్నారు. గ్లోబల్ స్టార్ రాంచరణ్ 40వ బర్త్ డేను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు. జపాన్‌లో అయితే చరణ్ బర్త్ డేని ఓ రేంజ్‌లో సెలబ్రేట్ చేశారు. ఓ జపాన్ మహిళ అయితే రామ్ చరణ్‌పై ప్రత్యేక అభిమానాన్ని కనబరుస్తూ తన చీరపై తెలుగులో 'రామ్ చరణ్' అని రాయడమే కాకుండా, చెర్రీ ఫోటోను కూడా ముద్రించుకుంది. అలానే ఒక ప్రత్యేక టేపేత్యేక ఏర్పాటు చేసి, రాంచరణ్ ఫోటోలను దానిపై ఉంచి బర్త్ డే వేడుక జరిపించారు. తన టీషర్టులపై, సంచులపై, ఇతర వస్త్రాలపై



కూడా చెర్రీ ఫోటోలను ముద్రించి చరణ్‌పై తమకున్న ప్రేమని చూపించారు. ఇప్పుడు ఆ ఫోటోలు సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతున్నాయి. ఇక రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమాని జపాన్‌లో కూడా రిలీజ్ చేయాలంటూ అక్కడి ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైన జపాన్ మహిళలు చరణ్‌పై ఇంత ప్రేమని కురిపించండం మెగా ఫ్యాన్స్ ఆనందం కట్టలు తెంచుకునేలా చేస్తుంది. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన తాజా చిత్రం ఆర్‌సీ 16 ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ వదిలారు. పోస్టర్‌లో రామ్ చరణ్ గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో ఊరమాస్ లుక్‌లో అదరగొట్టారు.

# 2% డిఎ

(మొదటి పేజీ తరువాయి)

పెంపుతో ఉద్యోగుల వేతనంలో మార్పులు రానున్నాయి. రూ.50 వేల జీతం ఉన్నవారికి 53 శాతం డిఏతో రూ.26,500 కరువు భత్యం లభిస్తుంది. 55 శాతం డిఏతో రూ.27,500కి చేరుతుంది. అంటే రూ.1,000 పెరుగుతుంది. రూ.70వేల వేతనం ఉన్నవారికి 53 శాతం డిఏతో రూ.37,100 కరువు భత్యం లభించగా, 55 శాతం డిఏతో రూ.38,500 రానుంది. ఈ మార్పుతో రూ.1,400 పెరుగుతుంది. ఆరున్నరేళ్ల నుంచి డిఎ ప్రతి సంవత్సరం 3 శాతం లేదా 4 శాతం పెరుగుతుండేది. ఈసారి 2 శాతం మాత్రమే పెరిగింది. 2018 ప్రారంభంలో 2 శాతం పెరిగిన తరువాత... 3 శాతం లేదా 4 శాతం పెరుగుదల సాధారణంగా కొనసాగింది. ఇది ఉద్యోగుల జీతాలలో కొంత మాత్రమే పెరుగుదలను చూపిస్తుంది. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపు ప్రకటించింది. దీంతో రెండు నెలల బకాయిలు కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. జనవరి, ఫిబ్రవరి నెలలతో పాటు మార్చి నెలకు సంబంధించిన కరువు భత్యాన్ని కూడా జీతంలో చేర్చి ఉద్యోగుల ఖాతాకు పంపిస్తారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మూల వేతనం రూ.19 వేలు ఉంటే... వారికి రూ.10,070 డిఏ లభిస్తుంది. ఇప్పుడు 2 శాతం పెరుగుదల తర్వాత ఈ భత్యం రూ.10,450గా మారింది. డిఏ అనేది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు పెరిగిన జీవన వ్యయం కారణంగా ఎదురయ్యే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి అందించే ముఖ్యమైన భత్యం. ద్రవ్యోల్బణం పెరిగే కొద్దీ జీతాలు వారి విలువను కోల్పోకుండా ఉంచడానికి డిఏ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పెంపు ప్రాథమిక జీతాలకు సంబంధించి పదేళ్లకోసారి వేతన సంఘం నిర్ణయిస్తుంది. డిఏ కాలానుగుణంగా సర్దుబాటు చేస్తారు. దాంతో ఉద్యోగుల ఆర్థిక పరిస్థితి ఎప్పటికప్పుడు మెరుగుపడుతుంది. డిఏ పెంపుదల ద్వారా ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కటుంబ పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు. ఇక నాన్‌సెమీ కండక్టర్ ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీని కేంద్రం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం కిందకు తీసుకొచ్చింది. ఇందుకోసం ఆరేళ్లకుగాను రూ.22,919 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. దీనివల్ల సుమారు రూ.59,350 కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. దీంతో పాటు ప్రత్యక్షంగా 91వేల మందికి, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. కాగా, రైతులపై భారం తగ్గించేందుకు పోషక ఆధారిత ఎరువులపై కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. అయితే, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పి అండ్ కె ఎరువులకు సబ్సిడీ (రూ.37,216 కోట్లు) మంజూరు చేసింది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు, దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతిచ్చింది. కోవిడ్ సంవత్సరాల నుండి, అంతర్జాతీయ మార్కెట్‌లో అధిక స్థాయికి డిఏపి ధరలు పెరిగాయి. తాజాగా, కేబినెట్‌లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, ధరల అస్థిరత ప్రభావాన్ని తగ్గించేందుకు డిఏపి గరిష్ట చిల్లర ధర 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350కు పరిమితం చేసింది.

## పంజాబ్ అన్నదాతలపై పెట్టిన కేసులను
# ఉపసంహరించుకోవాలి




### రైతు, విద్యార్థి సంఘాలు డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఖనోరి, శంభు సరిహద్దులలోశాంతియుతంగా ఆందోళన చేస్తున్న 350 మంది అన్నదాతలపై కేసులు పెట్టి అరెస్టులు చేసి జైలు పాలు చేయడం సిగ్గు చేటని వారిని భేషరతుగా విడుదల చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కెఎం) నాయకులు డిమాండ్ చేశారు. శాంతియూత పోరాటాలు చేస్తున్న రైతాంగంపై దాడులకు పాల్పడుతూ వారిని దౌర్జన్యంగా నిర్బంధించడం ఎంత వరకు సమంజసమన్నారు. పంజాబ్‌లో రైతు ఉద్యమంపై పోలీసుల అణిచివేతకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఎస్‌కెఎం, విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కార్పొరేట్లపై ఉన్న ప్రేమ అన్నం పెట్టే అన్నదాతపై లేదన్నారు. రైతులు నిర్మించుకున్న టెంట్లు, వేదికలను పోలీసులతో బుల్డోజర్లు పెట్టి కూల్చి వేయడం, ట్రాక్టర్ ట్రైలర్లను, ట్రాలీలను బలవంతంగా తొలగించి, పంజాబ్ చండీగఢ్, ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్రమైన అణచివేతకు కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు వొడిగట్టాడడం దారుణమన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నవందల మందిని అరెస్టులు చేసి జైల్లో పెట్టి తీవ్ర నిర్భందానికి గురి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ పోరాటంలో మరింత తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లెలు బాలకృష్ణ,ఎఐయుకెయస్ ఉపాధ్యక్షులు బి.రాము, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు జక్కుల వెంకటయ్య, మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, నాగిరెడ్డి,ప్రసాదన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బి.పద్మ, జి.ఝాన్సీ (పీవోడబ్ల్యూ), సూర్యం, అరుణ, అనురాధ (ఐ.ఎఫ్.టి.యు), మహేష్, నాగరాజు, ఆసిఫ్(పిడిఎస్‌యు) శివ బాబు, నాగరాజు (ఐఎఫ్‌టియు) జి. వెంకటేశ్వరరావు(రైతు కూలీ సంఘం)తదితరుల పాల్గొన్నారు.



## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి
# తల్లి ఆత్మహత్యాయత్నం

### చిన్నారులు మృతి.. మహిళ పరిస్థితి విషమం

ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద స్థితిలో ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. అమీన్‌పూర్‌లోని స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసముంటున్న ఓ మహిళ తన ముగ్గురు బిడ్డలకు గురువారం రాత్రి పెరుగన్నంలో విషం కలిపి తినిపించి అనంతరం తాను విషంతో కూడిన పెరగన్నం తీసుకుంది. దీంతో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తల్లిని ఆసుపత్రికి తరలించగా ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. గురువారం రాత్రి రజిత అనే మహిళ తన ముగ్గురి పిల్లలు సాయి కృష్ణ, (12) మధుప్రియ(10) గౌతమ్ (08)లకు విషహారం కలిపి పెట్టింది. భర్త చెన్నయ్యకు మాత్రం వేరే ఆహారం పెట్టింది. పెరగన్నం తిన్న ముగ్గురు పిల్లలు ఇంట్లోనే ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు పిల్లల మృత దేహాలను పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రజిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. కాగా కుటుంబ గొడవల కారణంగానే రజిత ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు కాలనీ వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మాస్ కాపీయింగ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ప్రధానంగా మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా ఉండటం, వారికి జంబ్లింగ్ విధానంలో ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలలో నిర్వహిస్తున్నట్లు సెంటర్లలో పరీక్షా కేంద్రాలు పడటంతో వారికి కూడా కలిసొచ్చినట్లయింది. ఐటిడిఏ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అంతా పాస్ అవ్వాలనే ఉద్దేశ్యంతో పరీక్షా కేంద్రాల్లో జోరుగా మాస్ కాపీయింగ్‌ను పోత్సహిస్తున్నట్లు విశ్వసనీయ మాచారం. లెక్కలు, ఇంగ్లీష్, సైన్స్ పేపర్ 1 పరీక్షల్లో ఏకంగా గైడ్లు పెట్టి మరీ పరీక్షలు రాయించినట్లు తెలుస్తోంది. ఐటిడిఏ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం రాకుంటే పిఒ తో చివాట్లు ఉంటాయనే భయంతో కూడా మండలంలోని ఉపాధ్యాయులంతా కుమ్మక్కై మాస్ కాపీయింగ్‌కు పూర్తి స్థాయిలో సహకరించుకుంటున్నట్లు తెలుస్తోంది. మాస్ కాపీయింగ్ వ్యవహారంలో పై అధికారులకు పెద్ద ఎత్తున సెంటర్‌కు ఇంత అని ముడుపులు ముట్టచెప్పినట్లు తెలుస్తోంది. ఎంఇఒ నుండి మొదలుకుని ఫ్లైయింగ్, సిట్టింగ్ స్కాడ్, సెంటర్ పర్యవేక్షకుని వరకు ఈ ముడుపులు చేరినట్లు అత్యంత విశ్వసనీయం సమాచారం. ఫ్లైయింగ్ స్కాడ్‌లు సెంటర్ల తనిఖీకి వచ్చినప్పుడు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి రిజిష్టర్లలో సంతకాలు చేసి ఆ తర్వాత రాచమర్యాదలతో ప్రత్యేక గదుల్లో ఆతిధ్యాన్ని అందుకుంటున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులను పరీక్షలు సిద్ధం చేయాల్సిన ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకుండా పట్టణాల నుండి రాకపోకలు సాగిస్తూ పిల్లల చదువులపై దృష్టిపెట్టడం లేదనే వాతన మొదట్నుంచీ ఉంది. వారివారి సబ్జెక్టుల్లో ఉత్తీర్ణతాశాతం పెరగాలంటే మాస్ కాపీయింగ్ తప్ప వేరే మార్గం లేకపోవడంతో చూచిరాత పరీక్షలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఏడాదంతా కష్టపడి చదిని పరీక్షలు రాసే విద్యార్థులు, చూసి రాసే విద్యార్థులు ఒక్కటే గాటికి చెందిన వారు కావడం విశేషం. విద్యార్థులు మాస్‌కాపీయింగ్ పై ఆధారపడి పరీక్షలు రాస్తే ఇప్పటి వరకు గట్టెక్కినా భవిష్యత్ విద్యాభ్యాసంలో విద్యా ప్రమాణాలు లేక, ఇతర వారితో పోటీ పడలేక, పై చదువులను మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు వారి సుఖాలను చూసుకోకుండా ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించే ఆశ్రమ పాఠశాలల్లో స్థానికంగా ఉండి విద్యార్థులకు మెరుగైన చదువులు చెప్పాలని, వారికి క్రింది నుండి పునాది సరిగా వేయడం ద్వారా భవిష్యత్‌ను తీర్చి దిద్దిన వారు అవుతారని విద్యా విశ్లేషకులు అంటున్నారు.

# 'నిజమైన రైతు నేత'

(మొదటి పేజీ తరువాయి)

వద్ద నిరసన దీక్షలు చేపడుతున్న రైతులు అందరినీ చెదరగొట్టి జాతీయ రహదారులను క్లియర్‌చేశామని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనానికి పంజాబ్ అడ్వకేట్ జనరల్ (ఎజి) గుర్మీందర్ సింగ్ తెలియజేశారు. డల్లేవాల్ నిజమైన రైతు నాయకుడని, రైతుల వాస్తవిక సమస్యలను లేవనెత్తిన ఎలాంటి రాజకీయ అజెండాలేని నిజమైన రైతు నాయకుడు అని సందర్భంగా అపెక్స్ కోర్టు ప్రస్తుతించింది. 'కొందరు రైతు నాయకులు రైతుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుకోలేదు అని మాకు తెలుసు. మేం ఏమీ దంతాలతో నిర్మితమైన ఎత్తైన టవర్‌పై కూర్చోలేదు. మాకు అంతా తెలుసు'అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి యథాతధస్థితిపైఒక నివేదికను అందజేయాలని జస్టిస్ సూర్యకాంత్, ఎన్.కోటేశ్వర్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలను కోరింది. జాతీయ రహదారులపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు హర్యానా ప్రభుత్వం అన్ని బారికేడ్లను తొలగించివేసిందని గుర్మీందర్ సింగ్ బెంచ్‌కు తెలియజేశారు. వాహనదారులకు, ప్రయాణికులకు అది ఒక పెద్దతలనొప్పిగా తయారైందనే విషయం మన మనసులో ఉంది అని ఆయన చెప్పారు. బారికేడ్లను తొలగించడం వల్ల లక్షలాది ప్రయాణికులు, వాహనదారులకు చుట్టూతిరిగి గమ్యస్థానాలకు చేరకునే బాధ తప్పిందని అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ తెలియజేశారు. రోడ్లపై నిరసనల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకూడదని, జమ్ము,కశ్మీర్, లడఖ్‌లవైపు ట్రాఫిక్ స్వేచ్ఛగా కదులుతోందని చెప్పారు. నిరసనలు తెలియజేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అత్యున్న త న్యాయస్థానం సెప్టెంబరు 24న ఒక ఉన్నతస్థాయి అధికారాలు కలిగి ఉన్నటువంటి కమిటీని నియమించిందని వివరించారు. మాజీ హైకోర్టు న్యాయమూర్తి సారథ్యంలో నియమించబడిన ఈ హైపర్‌కమిటీ తన తదుపరి సప్లిమెంటరీ స్టాటస్ రిపోర్టును దాఖలు చేయాలని బెంచ్ కోరింది. డల్లేవాల్‌కు వైద్యసహాయం అందించాలన్న అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయనందుకు పంజాబ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)లపై జారీ చేసిన కోర్టుధిక్కారణ ఉత్తర్వులను ఎత్తివేసింది. కేంద్ర ప్రతినిధి బృందంతో సమావేశానికి హాజరై వెళుతున్న సమయంలో అరెస్ట్ కాబడిన రైతు నాయకులు శర్వాణ్ సింగ్ పాంధర్ , అభిమన్యు కోహార్, కాకా సింగ్ కోత్రా శుక్రవారం విడుదల అయ్యారు. కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకుడు పాంధర్ ముక్త్‌సార్ జైలు నుంచి, కోహార్, కోత్రా, ఇతర రైతు నాయకులు పాటియాల సెంట్రల్ జైలు నుంచి విడుదల అయ్యారు. ఛండీగఢ్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్ నేతృత్వంలో కేంద్ర ప్రతినిధి బృందంతో చర్చించి తిరిగి వెళుతోన్న పలువురు రైతునాయకులను మార్చి 19న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమావేశం రైతుల డిమాండ్లను ప్రత్యేకించి కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన హామీ గురించి చర్చించేందుకు ఏర్పాటు చేసినది. చర్చల్లో పాల్గొని తిరిగివెళుతున్న రైతు నాయకులను మొహాలీ వద్ద ఏర్పాటుచేసిన భారీ బారికేడ్లతో నిలువరించి వారిని అదుపులోకి తీసుకున్నారు. కేంద్రం తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్)కు చెందిన సీనియర్ రైతు నేత డల్లేవాల్, కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) సంయుక్త ఆధ్వర్యంలో 2024నవంబర్ 26న పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య ఖనౌరి సరిహద్దు కేంద్రం వద్ద నిరధిక నిరాహారదీక్షను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కల్పిస్తామన్న వైద్యసహాయాన్ని జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ తిరస్కరించడంతో ఆయన ఆరోగ్యం విషమించింది. అతడికి వైద్య సహాయం అందించాలని నిర్ణయిస్తూ డిసెంబరు 20న సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వఅధికారులు, డాక్టర్లపై ఆ బాధ్యతను మోపింది. విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి నవాబ్‌సింగ్‌తో పాటు రిటైర్డు ఐపిఎస్ అధికారి బిఎస్. సంధు, వ్యవసాయ నిపుణుడు దేవేంద్ర శర్మ, ప్రొఫెసర్ రంజిత్‌సింగ్ ఘుమాన్, పంజాబ్ యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ ఆర్థికశాస్త్రవేత్త డాక్టర్ సుఖ్‌పాల్ సింగ్‌లతో నియమించిన కమిటీకి డల్లేవాల్‌కు వైద్యవసతి కల్పించే బాధ్యతలను అప్పగించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com